RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

13 డిసెంబర్ 2024 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:166

# 'జమిలి' ఎన్నికల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం



ఢిల్లీ, డిసెంబర్ 12 ఒకే దేశం- ఒకే ఎన్నికలు' బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాల సమాచారం. దీంతో కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో 13, 14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరు కావాలని తమ ఎంపీలకు బీజేపీ, కాంగ్రెస్ విప్ జారీ చేశాయి.

**ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నాలు!**

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం జమిలి ఎన్నికల బిల్లుకు ఆమోదముద్ర వేసింది. జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ దీనిపై ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి ఈ బిల్లును సిఫార్సు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కమిటీ ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభల స్పీకర్లను సంప్రదించేందుకు కూడా ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నాయి.

**ఈ సమావేశాల్లోనే బిల్లు తెచ్చేందుకు ప్లాన్**

పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో జమిలి ఎన్నికలకు సంబంధించిన నివేదికకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. దీనికి కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబరులోనే పచ్చజెండా ఊపింది. తాజాగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లును పార్లమెంట్?లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర కేబినెట్ జమిలి బిల్లుకు ఆమోదం తెలిపింది.

**రాజ్యాంగ సవరణలు**

జమిలి ఎన్నికల నిర్వహించాలంటే పలు రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. ఆర్టికల్ 82ఏ, 83(2), ఆర్టికల్ 327 వంటి పలు ఆర్టికల్స్ సవరించాల్సి ఉంటుంది. అలాగే జమిలి బిల్లు ఆమోదం పొందాలంటే పార్లమెంట్తో పాటు దేశంలోని సగం రాష్ట్రాల అసెంబ్లీలు అందుకు అంగీకరించాలి.

**'ఇదొక ముఖ్యమైన అడుగు'**

మరోవైపు జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై ప్రధాని మోదీ సహా పలువురు విపక్ష నేతలు స్పందించారు. కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇది భారతదేశ ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే దిశకు ఒక ముఖ్యమైన అడుగని పేర్కొన్నారు.జమిలి ఎన్నికలపై ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సులను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. జమిలి ఎన్నికల కమిటీకి నాయకత్వం వహించినందుకు, పలు రాజకీయ పార్టీలను సంప్రదించినందుకు మాజీ రాష్ట్రపతి రామ్?నాథ్ కోవింద్?ను అభినంది స్తున్నాను. ఇది మన ప్రజాస్వామ్యాన్ని రూపొం దించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు" అని ప్రధాని మోదీ ఎక్స్ లో పోస్టు చేశారు.అలా

**చేయడం వల్ల ప్రజాధనం వృథా కాదు'**

అలాగే జమిలి ఎన్నికలకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మద్దతు తెలిపారు. దేశంలో తరచూ ఎన్నికలు నిర్వహించడం వల్ల సమయం, ప్రజాధనం వృథా అవుతుందని అన్నారు. తరచుగా జరిగే ఎన్నికలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు విఘాతం కలిగిస్తాయని అభిప్రాయపడ్డారు.

**'అభివృద్ధి ఆగిపోతుంది'**

ఒడిశాలో జరిగినట్లే దేశం మొత్తం ఒకేసారి శాసనసభ, లోక్?సభ ఎన్నికలు జరగాలని అసోం సీఎం హిమంతబిశ్వ శర్మ అభిప్రాయపడ్డారు. లేదంటే అభివృద్ధి పనులు ఆగిపోతాయని తెలిపారు. జమిలి ఎన్నికలకు సంపూర్ణ మద్దతును ఆయన ప్రకటించారు.

**దృష్టి మరల్చడానికే!**

అయితే జమిలి ఎన్నికల ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంటోంది. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతివ్వడం లేదని, ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని వాదిస్తోంది. ప్రజల ప్రశ్నల నుంచి దృష్టి మరల్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించింది.

**32 రాజకీయ పార్టీలు మద్దతు**

జమిలి ఎన్నికల నిర్వహణకు 32 రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని మాజీ రాష్ట్రపతి నేతృత్వంలోని రాంనాథ్ కోవింద్ కమిటీ తెలిపింది. జమిలి సాధ్యాసాధ్యాలపై గతంలో వివిధ పార్టీలతో చర్చలు జరిపిన సమయంలో మొత్తం 47 ప్రాంతీయ, జాతీయ పార్టీలు అభిప్రాయాలను కమిటీతో తెలిపినట్లు వివరించింది. అందులో 32 పార్టీలు మద్దతిస్తే, 15 పార్టీలు ఆ ఆలోచనతో వ్యతిరేకించాయని పేర్కొంది. జాతీయ పార్టీల్లో కాంగ్రెస్, ఆప్, బీఎస్పీ, సీపీఎంలు.. ఏకకాల ఎన్నికలను వ్యతిరేకించగా బీజేపీ, ఎన్ పి పి మద్దతిచ్చినట్లు మార్చిలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు కోవింద్ కమిటీ సమర్పించిన రిపోర్టులో ఉంది. ఈ ఎన్నికల వల్ల వనరులు ఆదా అవడమే కాక సామాజిక సామరస్యం నెలకొనడం, ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహం లభించడం జరుగుతుందని ఆ 32 పార్టీలు అభిప్రాయపడ్డాయని నివేదించింది.

# H- CITI ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం

## రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్





**కార్వాన్ ప్రజాబలం ప్రతినిధి: మాసబ్ ట్యాంక్12, డిసెంబర్ 2024:**

హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన H- CITI ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలనీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ అధికారులకు సూచించారు.

గురువారం %చీ×ఖవీ% లో H- CITI లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ. 3,500 కోట్లతో చేపట్టనున్న 38 రోడ్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టు లు, రూ.150 కోట్లతో చేపట్టనున్న జంక్షన్ అభివృద్ధి సుందరీకరణ పనుల వేగంగా పనులు ప్రారంభించి, పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు ముఖ్య కార్యదర్శి దిశా నిర్దేశం చేశారు.

H- CITI ఫేజ్ -1 లో భాగంగా రూ.1230 కోట్లతో చేపట్టే కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు జంక్షన్లలో ఫ్లై ఓవర్లు అండర్ పాసుల నిర్మాణానికి టెండర్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ముఖ్య కార్యదర్శి అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు క్రింద చేయాల్సిన భూ సేకరణ , పరిహారం పై నివేదిక అందజేయాలని సూచించారు.

125 ట్రాఫిక్ జంక్షన్ ల లో అడ్డుగా ఉన్న 4,100 విద్యుత్ పోల్ లను 3 నెలల్లోగా తరలించి జంక్షన్ ల అభివృద్ధి , సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.

పనులను వేగంగా చేపట్టేందుకు ఇంజనీరింగ్, ట్రాఫిక్ పోలీస్, విద్యుత్, వాటర్ బోర్డు, టెలికాం, టౌన్ ప్లానింగ్,
సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల అధికట్
" H- CITI ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ ఇంటర్ డిపార్ట్మెంటల్ కో-ఆర్డినేషన్ కమిటీ " నీ ఏర్పాటు చేయాలనీ ముఖ్య కార్యదర్శి GHMC కమిషనర్ ఇలంబరితికి సూచించారు.

ప్రతి ప్రాజెక్టు కు సంబంధించి రోడ్డు అభివృద్ధి ప్రణాళిక ను రూపొందించాలని ఇంజనీర్ లను ఆదేశించారు.

ప్రాజెక్టు పనులు చేపట్టాల్సిన ప్రదేశంలో ఏమేం యుటిలిటీస్ ఉన్నాయో పరిశీలించి టెండర్ పూర్తి అయి ఏజెన్సీ పనులు చేపట్టే లోగా వాటిని పనులు చేపట్టే లోగా షిఫ్ట్ చేయాలన్నారు. ప్రతి ప్రాజెక్టు కు సంబంధించి
చేపట్టాల్సిన భూ సేకరణ, చెల్లించాల్సిన పరిహారంను అంచనా వేసి నివేదిక అందజేయాలని ముఖ్య కార్యదర్శి GHMC అదనపు కమిషనర్ కిల్లు శివ కుమార్ నాయుడు కు సూచించారు.

వచ్చే గురువారం
లో ఇదే అంశం పై సమావేశం నిర్వహిస్తామని ... సంబంధిత %జుజు% ప్రతి వర్క్ ప్రాజెక్టు కు సంబంధించి పనులు వేగంగా చేపట్టేందుకు దశల వారీగా
తీసుకునే చర్యల పై సమగ్ర కార్యాచరణ సిద్ధం చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ఆదేశించారు.

సమావేశంలో addl cp ట్రాఫిక్ విశ్వ ప్రసాద్ %MD, TGSPDCL% - శ్రీ. ముషారఫ్ అలీ ఫరూకీ, వాటర్ బోర్డు %ఎం% అశోక్ రెడ్డి, జోనల్ కమిషనర్ ఖైరతాబాద్, అనురాగ్ జయంతి, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, వాటర్ బోర్డ్ %ED% మయాంక్ మిట్టల్,పబ్లిక్ హెల్త్ %ENC% ఎం. దేవానంద్ GHMCచీఫ్ సిటీ ప్లానర్ - కె. శ్రీనివాస్ చీఫ్ ఇంజనీర్ (మెయింటెనెన్స్ - భాస్కర్ రెడ్డి GHMC 6 జోన్ల %ూజు% లు పాల్గొన్నారు.

ప్రజాబలం

13 డిసెంబర్ 2024 శుక్రవారం

# వృద్ధుల సంరక్షణ ఒక సవాలేనా?

భారతదేశంలో వృద్ధుల జనాభా అనూహ్యంగా పెరుగుతోంది. అరవై ఏళ్లు దాటిన వృద్ధుల జనాభా 2021 నాటికి మొత్తం జనాభాలో 10.1 శాతం ఉండగా, 2036 నాటికి 15 శాతానికి, 2050 నాటికి 20.8 శాతానికి పెరుగుతుందని 'ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023' అంచనాగా వెల్లడించింది. అయితే వృద్ధులకు తగినట్టు నగరాలు, గ్రామాల్లో వాతావరణం ఉండడం లేదు. నీరు, గాలి అంతా కలుషితమై చాలా సమస్యలను తెచ్చిపెడుతోంది. స్వల్ప, మధ్య ఆదాయ దేశాల్లోని ప్రజలు 89 శాతం కాలుష్యాన్ని భరిస్తున్నారు. కాలుష్య పీడిత ప్రాంతాల్లో వృద్ధుల బతుకు నరకయాతన అవుతోంది. నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో వాయు కాలుష్యంతో ఏటా 4.2 మిలియన్ల అకాల మరణాలు సంభవిస్తున్నాయని 2019లో చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది. హృదయ, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్‌లకు కారణమయ్యే కాలుష్య సూక్ష్మకణాల బారిన పడడం వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయని అధ్యయనాల్లో నిర్ధారణ అయింది. 60 ఏళ్లు దాటిన వృద్ధుల్లో కాలుష్యం వల్ల వారి దైనందిన జీవన కార్యకలాపాలు సాగడం లేదని ఒక కొత్త అధ్యయనం వెల్లడించింది. అమెరికాలో సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు సగటున 15,411 మందిపై నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయి. అరవై ఏళ్లు పైబడిన వారిలో కనీసం 48 శాతం మంది కాలుష్యానికి గురి కావడం వల్ల రోజువారీ కార్యకలాపాలను నిర్వహించ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అధ్యయనంలో తేలింది. వాయు కాలుష్య ప్రభావాన్ని పరిశీలిస్తే పర్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం2.5, మరియు పిఎం 102.5)తోపాటు నైట్రొజన్ డయాక్సైడ్ (ఎన్‌ఒ2) అధిక సాంద్రతలు వృద్ధుల దైనందిన కార్యకలాపాలకు తీవ్ర రిస్కు కలిగించేవిగా ప్రభావం చూపిస్తున్నాయి. వాయు కాలుష్యం వల్ల వచ్చే ఇబ్బందులను వృద్ధుల్లో చాలా మంది అంతగా పట్టించుకోవడం లేదు. పిఎం2.5, పిఎం 10, నైట్రొజన్ డయాక్సైడ్ వంటి వాయు కాలుష్య రేణువులను పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో మంటపుట్టి ఆక్సీకరణ ఒత్తిడికి దారి తీస్తుందని నగరాల్లో డాక్టర్లు వెల్లడించారు.శరీరం లోని కండరాలు నీరసపడి పోతాయని చెప్పారు. శ్వాసకోశ వ్యవస్థ మాత్రమే కాదు, శరీర వ్యవస్థ కూడా దెబ్బతింటుందని పేర్కొన్నారు. 65 ఏళ్లు కన్నా ఎక్కువ వయసు ఉన్న వారు అవయవ పనితీరులో, రోగ నిరోధక స్థితిస్థాపకతలో సహజమైన క్షీణతను అనుభవిస్తున్నారని చెప్పారు. ఈ వయసు వారు గుండెజబ్బులు, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, మధుమేహం వంటి వ్యాధుల పీడితులై గడుపుతున్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్వహించిన లాంగిట్యూడినల్ ఏజింగ్‌స్టడీ ఆఫ్ ఇండియా 2021 నివేదిక భారత దేశం లోని వృద్ధాప్య జనాభా ఎదుర్కొంటున్న పరిస్థితులు బయటపెట్టింది. ఈ నివేదిక ప్రకారం 75 శాతం మంది వృద్ధులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు.. ఇంకా 24 శాతం మంది డైలీ లివింగ్ కార్యకలాపాల్లో (ఎడిఎల్ ) కనీసం ఒక పరిమితిని కలిగి ఉన్నారు. 48 శాతం మందికి తమ దైనందిన వ్యవహారాల్లో ఎవరో ఒకరి సహాయం కావలసి వస్తోంది. కుటుంబాల ఆసరా లేక ప్రతి ముగ్గురిలో ఒకరు కుంగుబాటుకు గురవుతున్నారు. 32 శాతం మంది అసంతృప్తి జీవితాన్ని గడుపుతున్నారు. సామాజిక రక్షణకు సంబంధించి 18 శాతం మంది వృద్ధులకు మాత్రమే ఆరోగ్య బీమా ఉంటోంది, 28 శాతం మంది వృద్ధులకు రాయితీల గురించి తెలిసినా, 70 శాతం మంది వృద్ధులు రోజువారీ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడుతున్నారు. 78 శాతం మంది ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేకుండా జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వృద్ధుల సంరక్షణ సేవలు అందించే ఎల్డర్ కేర్ స్టార్టప్ ( అంకుర పరిశ్రమ)లు తెరమీదికి వస్తున్నాయి. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి ఎదురైన తరువాత వృద్ధుల సంరక్షణ ఆయా కుటుంబాలకు ఒక సమస్యగా తయారైంది. అందువల్ల వృద్ధుల సంరక్షణ కేంద్రాలను ఆశ్రయించడం తప్పనిసరి అవుతోంది. ఈ సంరక్షణ కేంద్రాలన్నీ కేవలం సేవా సంస్థల్లా కాకుండా ఎంతో కొంత నగదు చెల్లింపుల ఆధారంగా పనిచేస్తుంటాయి. అయితే పేదలైన వృద్ధులకు ఈ ఎల్డర్ కేర్ స్టార్టప్‌ల నుంచి సాయం పొందడం సాధ్యం కాదు. ఎందుకంటే ఇవి ఒక విధంగా వాణిజ్యపరమైన సంస్థలు అయినందున ప్రతినెలా వారు ఛార్జీ చేసిన మేరకు డబ్బు వెచ్చించ వలసి వస్తుంది. ఆర్థికంగా స్థితిమంతులైన కుటుంబాలలో వృద్ధులను సంరక్షించడానికి ప్రయివేట్ రంగంలో అనేక స్టార్టప్(అంకుర పరిశ్రమ)లు ఉన్నాయి. పేషెంట్ కేర్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్‌వరకు సకల సౌకర్యాలు సమర్ధవంతంగా ఇవి అందజేయగలుగుతాయి.వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండి వృద్ధుల ఆరోగ్యభద్రతను నిర్వహిస్తుంటారు. పాశ్చాత్య దేశాల్లో ఒంటరి వారైన వృద్ధులకు ఈ స్టార్టప్ కేర్ సెంటర్ల ద్వారా సంరక్షణ అందించాలంటే నెలకు రూ.90,000 వరకు ఖర్చు చేయవలసి వస్తుంది. అలాగే వృద్ధులైన తల్లిదండ్రులకు సంరక్షణ కోసం నెలకు రూ.2 లక్షల వరకు భరించవలసి వస్తుంది. రానున్న 30 ఏళ్ల లో ఈ ఖర్చు అమాంతంగా పెరిగే అవకాశం ఉంది. మనదేశంలో వృద్ధుల సంరక్షణ కేంద్రాలు సేవా దృక్పథంతో నామమాత్రంగా నెలకు రూ.15,000 నుంచి 25,000 వరకు ఛార్జి చేస్తున్నాయి. అయినా ఆమేరకు కూడా చెల్లించలేని నిరుపేద వృద్ధులు దేశంలో చాలా మంది ఉన్నారు. సగటు భారతీయులకు ఈ సేవల ఖర్చు తగ్గించాలనుకోవడం ఒక సవాలే. వృద్ధుల సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురాడానికి ఆర్థిక అడ్డంకులను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పరంగా వయోవృద్ధుల సంరక్షణకు, ఆరోగ్య భద్రతకు తగిన ప్రణాళికలు అమలు చేయడం తప్పనిసరి అని సామాజిక సేవా సంస్థలు సూచిస్తున్నాయి.

## కులాల పేరు మార్పుపై బీసీ కమిషన్ భేటీ









హైదరాబాద్ బీసీ కమిషన్ ఉమ్మడి పది జిల్లాల్లో మరియు బీసీ కమిషన్ కార్యాలయంలో జరిగిన బహిరంగ విచారణలో కులాల పేరు మార్పుపై విజ్ఞప్తి చేసిన కులాల ప్రతినిధులతో గురువారం కమిషన్ మార్పు కోరిన కులం ఇతర ప్రతిపాదనలు వారి నుండి అభిప్రాయాలు తీసుకుని రికార్డ్ చేయడం జరిగింది.

ఇందులో భాగంగా దొమ్మర ,వంశరాజ్ మరియు తమ్మలి కుల సంఘాల ప్రతినిధులు హాజరై తమ కులాల యొక్క స్థితిగతుల గురించి వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో దొమ్మర కులం వారు తమ కులం పేరు ను గడ వంశీ గా మార్చవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది అదేవిధంగా వంశరాజ్ కులం వారు తమ కులం పేరు లో నుండి పిచ్చిగుంట్ల అనే పదాన్ని పూర్తిగా తొలగించాలని, తమ్మలి కులం వారు తమ కులం నుండి నాన్ బ్రాహ్మిన్, సూద్రా క్యాస్ట్ పదాలను తొలగించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ పదాలతో తాము సమాజం లో అనేక అవమానాలు మరియు అవహేళనలు ఎదుర్కొంటున్నామని ఆరే రాములు , మురళి కృష్ణ , వట పత్ర సాయి మొదలగు కుల ప్రతినిధులు వారి యొక్క ఆవేదనను కమిషన్ ముందు వ్యక్తపరచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో . జి నిరంజన్, చైర్మన్, మరియు సభ్యులుశ్రీ రాపోలు జయప్రకాష్ , తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, డిప్యూటీ డైరెక్టర్ యు శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ .జి సతీష్ కుమార్, రిసెర్చ్ ఆఫీసర్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట లో బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి వైసిపి నాయకులు

బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో శ్రీ అయ్యప్ప స్వామి పునః విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి , ఎమ్మెల్యే సుధమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు మరియు నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని అయ్యప్ప స్వామి వద్ద ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం వారికి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షు డు సుందర్ రామిరెడ్డి, మున్సిపాలిటీ జేఏసీ కన్వీనర్ యద్దారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, శివయ్య, రమేష్ బాబు, కె.వి సుబ్బారావు, పార్టీ అధికార ప్రతినిధి సింగనమల వెంకటేశ్వర్లు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో శ్రీ అయ్యప్ప స్వామి పునః విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి , ఎమ్మెల్యే సుధమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు మరియు నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని అయ్యప్ప స్వామి వద్ద ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం వారికి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షు డు సుందర్ రామిరెడ్డి, మున్సిపాలిటీ జేఏసీ కన్వీనర్ యద్దారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, శివయ్య, రమేష్ బాబు, కె.వి సుబ్బారావు, పార్టీ అధికార ప్రతినిధి సింగనమల వెంకటేశ్వర్లు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 14న మహారాష్ట్ర క్యాబినెట్ విస్తరణ



న్యూఢిల్లీ డిసెంబర్ 12 మహారాష్ట్ర క్యాబినెట్ విస్తరణ డిసెంబర్ 14న జరుగగలదని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ గురువారం తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 'ఫెయిర్ అండ్ రెమ్యూనరేటివ్ ప్రైసెస్(ఎఫ్ఆర్ పి) నాలుగు సార్లు పెరిగింది. కానీ కనీస మద్దతు ధర (ఎంఎస్ పి) మాత్రం పెరుగలేదు. కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాతో చెరకు మీద కనీస మద్దతు ధర పెంచాలి' అని కోరినట్లు ఆయన తెలిపారు.

## మన్యంలో ఘనంగా సీతాలు పండగ



డుంబ్రిగూడ గిరిజన సంప్రదాయంగా జరుపుకునే సీతాలు పండుగ మండలంలో ఘనంగా నిర్వహించారుడుంబ్రిగుడ మండలం సాగర పంచాయతీ అడపవలస గ్రామంలోతామర్ల పాపారావు అనే గిరిజన రైతు గిరిజన సాంప్రదాయం గా పండించిన వరి పంటనూర్పు చేసి సాంప్రదాయం గా గ్రామంలో కుటుంభం. బంధువులను ఆహ్వానించి సితాలు పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లంలో భోజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘంజిల్లా ఉపాధ్యక్షుడు టిసూర్యనారాయణ,టి నూ కరాజురమేష్,సింహాద్రి పాల్గొన్నారు.

## సాగునీటి ఎన్నికలపై ప్రచారం




డుంబ్రిగూడ త్వరలో జరగనున్న సాగునీటి ఎన్నికల కై మండలంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గురువారంసాగు నీటి ఎన్నికల సందర్భంగా డుంబ్రిగూడ మండలం గుంట గన్నెల పంచాయతీ డోమంగిలో సాగునీటి సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా సాగునీటి సభ్యులతో ఎన్నికల పై డోమంగి గ్రామంలో ప్రచారం చేసారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాంగుల మోతిలాస్ అధ్యక్షత ప్రచార కార్యక్రమంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షులు తుడుము సుబ్బారావు, మాజీ ఎంపీపీ కొర్ర దన్నీరావు, టిడిపి యువ నాయకులుటి బి గేన్ను,పి ఏ సి ఎస్ మాజీ అధ్యక్షులు కే భాస్కరరావు,టిడిపి నాయకులు టి విశ్వనాథం, యూనిట్ ఇన్చార్జి పరశురాం, సీనియర్ నాయకులు దాసి ఆరి, సాగునీటి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిజంలో వృత్తి విలువల పెంపుదల కోసంకృషి చేయాలి.
## డబ్ల్యూ జే ఐ లో చేరిన చిగురుమామిడి మండల పాత్రికేయులు

కరీంనగర్ డిసెంబర్ 12జర్నలిజం వృత్తిలో నానాటికివిలువలు దిగజారి పోతుండడం పట్ల బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తి విలువల పెంపుదల కోసం నవతరం పాత్రికేయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన 15 మంది విలేకరులు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో చేరారు.ఈ సందర్భంగా వారికి స్వాగతం పలుకుతూ విలేకరులు కేవలం వార్త సేకరణకే పరిమితం కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకం కావాలనిసూచించారు.జర్నలిజం రంగంలోకి కొత్తగా వస్తున్న వారికి వృత్తి శిక్షణతో పాటు, డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, నేత్ర , రక్త నిర్ధారణ పరీక్షల శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జర్నలిస్టు సంఘాలకు సంఖ్యా బలమే ముఖ్యం కాదని, నిజాయితీతో, నిబద్ధతతో,పనిచేసే జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని చెప్పారు.నూతన సంవత్సరంలో డబ్ల్యూజేఐ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమం కోసమే నిరంతరం పనిచేసే నాయకత్వం వెంట జిల్లాలోని జర్నలిస్టులు అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా జర్నలిస్టులకు నిరంతరం తాము అండగా ఉంటామని, వారి సమస్యలపై రాజీలేని పోరాటాలు సాగిస్తామని,వారి కష్ట,సుఖాల్లో భాగస్వాములు అవుతామని తెలిపారు. జర్నలిస్టుల వసుదైక కుటుంబం తమలక్ష్యమని,ఆ లక్ష్యసాధనలో జిల్లాలోని జర్నలిస్టులందరూ భాగస్వాములు అవుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.గురువారం చిగురుమామిడి ప్రెస్ క్లబ్ (రిజిస్టర్డ్ నెంబర్ 347/2024) అధ్యక్షుడు చిట్టంపల్లి శ్రీనివాస్ ( నవతెలంగాణ), ప్రధాన కార్యదర్శి రాకం కరుణాకర్

# భూగోళాన్ని చుట్టేసిన కాలుష్యమబ్బులు

ప్రపంచాన్ని కలుషిత గాలి చుట్టేసింది. విశ్వ మానవాళి ఊపిరితిత్తులు మసిబారుతున్నాయి. ప్రపంచమే ఊపిరి బిగబట్టి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో గాలి విషతుల్యం అవుతున్నది. ఏ దేశం చూసినా ఏ మున్నది గర్వ కారణం, సమస్త దేశాలు గాలి కాలుష్య నరక కూపం. నగరవాసుల జీవితం గాల్లో దీపమైంది. బయట పని చేస్తేనే రెండు పూటల ముద్ద దొరుకుతుందని, బయటకు వెళితే మరణం దరిచేరే ప్రమాదపు అంచున బతుకుతున్నామని నగరవాసులు వాపోతున్నారు. గాలి కాలుష్య కూపంలో జీవిస్తున్న నగరవాసులకు అనారోగ్యాలు, అకాల మరణాలు సర్వసాధారణం అయ్యాయి. పిఎమ్2.5 కాలుష్యానికి గురైన పట్టణవాసులకు గుండె జబ్బులు, అస్తమా, క్యాన్సర్, స్ట్రోక్, ఊపిరితిత్తుల సమస్యలతో పాటు పిల్లల్లో మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య దేశంగా బంగ్లాదేశ్ (సగటు పిఎమ్2.5 గాఢత 79.9 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) నిలుస్తున్నది. తరువాత స్థానాల్లో పాకిస్తాన్(సగటు పిఎం2.5 విలువ 73.7), ఇండియా(54.4), తజకిస్థాన్(49.0), బుర్కినా ఫాసో(46.6), ఇరాక్(43.8), యూఏఈ (43.0), నేపాల్(42.4) లాంటి దేశాలు కాలుషిత ప్రాంతాలుగా పేరు తెచ్చుకుంటున్నాయి. అత్యంత కలుషిత ప్రాంతాలుగా పేరొందిన దేశాలు సత్వరమే కాలుష్య కట్టడి చర్యలు తీసుకోవాలని, లేని యెడల ప్రజల జీవితకాలం తగ్గుతుందని, ప్రజారోగ్యం మంటగలుస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. 29 నవంబర్ 2024 వివాహ ప్రకారం అత్యంత కాలుషిత నగరాల జాబితాలో లాహోర్(పాకిస్థాన్), ఢిల్లీ(భారత్), ఢాకా(బంగ్లాదేశ్), హనోయ్(వియత్నామ్), కోల్‌కతా(భారత్), కాట్మండూ(నేపాల్), దుబాయ్(యూఏఈ), జకార్తా(ఇండోనేషియా), సరజెవో(బోస్నియా), కరాచీ(పాకిస్థాన్) పట్టణాలు చోటు దక్కించుకున్నాయి. ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ వివరాల ప్రకారం నవంబర్ 21, 2024న ప్రపంచంతో అత్యంత కలుషిత నగరాల జాబితాలో బ్రసెల్(బ్రెజిల్), రోమ్(ఇటలీ), స్కోప్జే(నార్థ్ మెసిడోనియా), వాంకోవర్(కెనడా), లైయాన్(ఫ్రాన్స్), కీవ్(ఉక్రెయిన్), మిన్నిపోలీస్(యూఎస్ఏ), సిడ్నీ(ఆస్ట్రేలియా), చికాగో(యూఎస్ఏ), టొరొంటో(కెనడా)లు చోటు దక్కించుకున్నాయి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం నవంబర్ తివరి వారంలో అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని న్యూఢిల్లీ కీర్తి గడిస్తున్నది. దాని తర్వాత స్థానాల్లో హజీపూర్, చర్కీ ధద్రీ, హిస్సార్, సింగ్రౌలీ, భివానీ, రోహతక్ పట్టణాలులు నిలిచాయి. ఢిల్లీలో ప్రతి ఏట దాదాపు 12 శాతం మరణాలకు కారణం గాలి కాలుష్యాన్ని తేలింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం 26 నవంబర్ 2024న అత్యంత శుద్ధ గాలిని అందించే నగరాల జాబితాలో మదికెరీ(కర్నాటక), ఐజ్వాల్(మిజోరామ్), విజయపురి (కర్నాటక), కన్నూర్(కేరళ), షిల్లాంగ్(మేఘాలయా), చమరజనగర్(కర్నాటక), బాల్కోట్(కర్నాటక), కలబురగీ(కర్నాటక), నాగావ్(అస్సాం), కోలార్(కర్నాటక) నగరాలు తొలి 10 స్థానాలు దక్కించుకున్నాయి. తెలంగాణలోని అత్యంత కలుషిత నగరాల జాబితాలో హైదరాబాదు, సంగారెడ్డి, గడ్డి అన్నారం, కుతుబుల్లాపూర్, ఉప్పల్ కలన్, శేర్‌లింగంపల్లి చోటు దక్కించుకున్నాయి. ఏపీలో అత్యంత కలుషిత నగరాల జాబితాలో విశాఖపట్నం, అక్కరంపల్లి, యనమలకుదురు, తిరుపతి, విజయవాడ, చిత్తూరు చోటు దక్కించుకున్నాయి. తెలంగాణలో అత్యల్ప కలుషిత నగరాల్లో సిద్ధిపేట, గుండ్లపోచమ్‌పల్లి, నిజామాబాదులు ప్రముఖంగా గుర్తించబడినవి. అత్యల్ప కలుషిత ఏపి నగరాల జాబితాలో అనంతపూర్, విజయవాడ, అమరావతి, వెములూరు, యనెలకుదురు, అక్కినపల్లి, తిరుపతి, చిత్తూరు, చిన్నచౌక్, విశాఖపట్నం జాబితాలో ఉన్నాయి.

# స్వాతంత్ర్య సమరయోధుడు కెఎస్ శాస్త్రి

కొల్లూరు సత్యనారాయణ శాస్త్రి (కె.ఎస్.శాస్త్రి) ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు. గాంధీ సెంటర్ వ్యవస్థాపకుడు. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి నాటి స్వాతంత్ర్య పోరాట అగ్ర నేత లకు సన్నిహితులు. బులుసు, దువ్వూరి, దుర్గాబాయి వంటి వారితో కలిసి ఉద్యమాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఆయన "విశాఖ గాంధీ"గా సుపరిచితుడు. కొల్లూరు సత్యనారాయణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా లోని పెద్దాపురంలో నవంబరు 1922లో జన్మించాడు. పాఠశాల విద్యను రాజమండ్రిలోనూ, కళాశాల విద్యను విజయనగరం లోనూ పూర్తిచేసాడు. ఆయన తండ్రి బ్రహ్మజీ రామశర్మ దేశభక్తుల కుటుంబానికి చెందినవాడు. బాల్యంలో శాస్త్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల ప్రభావానికి లోనయ్యాడు. బాల్యం నుండే స్వాతంత్ర్యోద్యమాలలో పాల్గొన్నాడు. బులుసు సాంబమూర్తి, దుర్గాబాయి దేశ్‌ముఖ్, దువ్వూరి సుబ్బమ్మ వంటి వారితో తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన ఉద్యమాలలో కలసి పనిచేసాడు. ఆయన క్విట్ ఇండియా ఉద్యమంలో చేసిన పోరాట క్రమంలో కరండ్లీపూర్ క్యాంపు వద్ద నాలుగు మాసాలు జైలు శిక్ష అనుభవించాడు. తరువాత జైలు నుండి విడుదలై జనవరి 1944లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ను స్థాపించాడు. దాని ఫలితంగా అయన గృహంపై పోలీసు రైడింగ్ జరిగి ఆ యూనియన్ నిషేధించ బడింది. ఏప్రిల్ 1944 లో ఆయన స్టేట్ స్టూడెంట్స్ కాంగ్రెస్ ను స్థాపించారు. ఆయన మహాత్మా గాంధీ కంటే నేతాజీ సుభాష్ చంద్రబోస్ నే ఎక్కువగా ఇతర యువకుల వలెనే యిష్టపడే వాడు. కాలానుగుణంగా ఆయన మహాత్మాగాంధీ అహింసా పోరాటానికి దగ్గరయ్యాడు. పట్టుదల కలిగిన కాంగ్రెస్ సభ్యుల ప్రభావంతో ఆయన మార్క్సిజం పై దృష్టి సారించారు. కాంగ్రెస్ లో సోషలిస్టుగా మారారు. స్వాతంత్ర్యం తరువాత ఆయన జయప్రకాష్ నారాయణ యొక్క సోషలిస్టు ఉద్యమాలకు ప్రభావితుడైనారు. సామ్యవాదిగా ఆయన ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనేవారు. ఆయన ఆల్ ఇండియా ఎన్.ఎం.డి.సి వర్కర్స్ ఫెడరేషన్ కు 14 సంవత్సరాల పాటు జనరల్ సెక్రటరీగా పనిచేసారు. బొబ్బిలి సీతానగరం చక్కెర ఫాక్టరీ ఉదంతం మూలంగా ఆయన గ్రామీణ ప్రజానీకానికి దగ్గరయ్యాడు. ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలోని నిజాం షుగర్స్ చే నడపబడి, ప్రైవేట్ వ్యక్తుల పరం చేయడానికి వ్యతిరేకంగా 14 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షను చేపట్టాడు. ఆయన 1985 లో గాంధీ సెంటర్ స్థాపించడంతో గుర్తింపు పొందాడు. ఈ సంస్థ పేదరిక నిర్మూలన, గ్రామ స్వరాజ్యం, మత సామరస్యం పై వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహించారు. సదరు సంస్థ ద్వారకా నగర్ లోని బాపూ భవన్ లో గాంధీజీ జీవితం, తత్వం పై అనేక పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని కూడా నిర్వహించడం జరిగింది. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధులతో ఆయనకు సాన్నిహిత్యం ఉండేది. వారితో కలిసి పని చేశారు. ముఖ్యంగా శాస్త్రిపై గాంధీ ప్రభావం ఎక్కువగా ఉంది. ఏం సాధించాలన్నా గాంధేయ మార్గమే శరణ్యమని ఆయన గట్టిగా నమ్మేవారు. జీవితాంతం అదే మార్గాన్ని ఆయన అనుసరించారు. అదే మార్గంలో వెళ్లాలని అందరికీ చెప్పేవారు. ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మద్దూరి అన్నపూర్ణయ్యకు స్వయాన బావమరిది. విశాఖ నగరంలో గాంధీ సెంటర్ వ్యవస్థాపక కార్యదర్శిగా 40 ఏళ్లుగా ఉన్నారు. వివిధ ట్రేడ్ యూనియన్లకు నాయకుడిగా వ్యవహరించారు. ఆయన 2016 డిసెంబరు 13 న తన 95వ యేట మరణించారు.

# రాజకీయాల్లో చెరగని ముద్ర

తేళ్ల లక్ష్మీకాంతమ్మ... ఈ పేరు ఈ తరం తెలుగు వారికి అంతగా తెలియక పోవచ్చు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఆరున్నర దశాబ్దాల క్రితం లోకసభకు ఎన్నికై...నెహ్రూ, శాస్త్రి లాంటి నాటి కాంగ్రెస్ అగ్ర నాయకుల అభిమా నాన్ని చూరగొని, తర్వాత ఇందిరా గాంధీ, పి.వి. నరసింహా రావు లాంటి ప్రధానులకు చేరువై, మహిళా పక్షపాతిగా పేరెన్నిక గన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ డిపాజిట్ రాని, ఒకనాటి కమ్యునిస్టు కంచుకోట అయిన ఖమ్మం నుండి లోక సభకు పోటీ చేసి తొలి విజయం నమోదు చేసి, అదే ఊపులో మరో రెండు సార్లు విజయ దుందుభి మోగించి కాంగ్రెస్ జెండాను రెపరెప లాడించిన రికార్డు ఆమెదే.ఆమె రాజకీయ ఆరంగేట్రం ఎలా జరిగింది అంటే...1957లో తనకు ఎమ్మెల్యే టిక్కెట్ కావాలని కాంగ్రెస్ పార్టీని అడిగిన సందర్భంలో ఆమె భర్త ఒక ప్రభుత్వ అధికారి అయిన కారణం తో, ఆమెకు టికెట్ నిరాకరించారు. తాను ముందుగా భారత పౌరురాలినని, తర్వాతే అధికారి భార్యనని వాదించి, లాల్ బహదూర్ శాస్త్రిని మెప్పించి ఒప్పించి ఖమ్మం లోకసభ స్థాన టికెట్ పొందారు.అసలు కాంగ్రెస్ కు అంతకుముందు డిపాజిట్లు కూడా దక్కని సీటులో ఆమె పోటీ చేయడం, గెలవడం ఏమిటని చర్చల నేపథ్యంలో అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తి, ఔరా అనిపించి ఆ సీటులో గెలిచి చూపించారు తేళ్ల లక్ష్మీకాంతమ్మ. 1957, 1962, ఆ తర్వాత లోక్ సభ ఎన్నికల్లోనూ లక్ష్మీకాంతమ్మ వరుసగా మూడుసార్లు ఖమ్మం ఎంపీగా గెలిచారు. నెహ్రూ ప్రభు త్వంలో పార్లమెంటు కమిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా పని చేశారు. అలాగే ఆమె తనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించి, అప్పటిదాకా సివిల్స్ లో మహిళ లకు ప్రవేశం లేని స్థితిలో, ఇందిరా గాంధీని ఒప్పించి సివిల్స్ లో మహిళ లకు అవకాశం లభించేలా చేశారు. మహిళలకు సమాన ఆస్తి హక్కు కోసం పార్లమెంటులో అనేక సార్లు మాట్లాడారు. 1972లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యురాలిగా మహిళలు, యువకులకు ఎక్కువ టిక్కెట్లు వచ్చేలా కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన తేళ్ల లక్ష్మీకాంతమ్మ 1924, జూలై 16న జోగులాంబ గద్వాల జిల్లా, ఆలంపూర్ లోని కమ్మ భూస్వా ముల కుటుంబానికి చెందిన వెంకట్ రెడ్డి - మంగమ్మ దంప తులకు జన్మించారు. 5వ తరగతి వరకు కర్నూలులో చదివి, గుడివాడలో ఎస్ఎస్ఎల్‌సీ, ఇంటర్మీడియట్ మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో, మచిలీ పట్నంలో బిఏ, బెనారస్ హిందూ విశ్వ విద్యా లయం నుండి 1971లో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఏ పట్టా పొందారు. ఆమె 1944, నవంబరు 1న అనంతపురం జిల్లా అటవీ అధికారి టి.వి.సుబ్బారావును వివాహం చేసుకున్నారు.లక్ష్మీకాంతమ్మ ఖమ్మం నియోజక వర్గం నుండి 1957లో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికై, ఆ తర్వాత 1962లో, ఆ తర్వాత ఖమ్మం లోకసభ నియోజకవర్గం నుండి వరుసగా మూడుసార్లు ఎన్నికై 1977వరకు లోక్‌సభలో ఖమ్మంకు ప్రాతినిధ్యం వహించారు. 1967లో పార్లమెంటు బృందంలో సభ్యురాలిగా ఆస్ట్రేలియా పర్యటించారు. 1978లో జనతా పార్టీ తరఫున హైదరాబాదు నగరంలోని హిమాయత్ నగర్ శాసనసభా నియోజకవర్గం నుండి గెలుపొందారు. ఆమె తెలుగులో ప్రగతి పథంలో మహిళలు అనే పుస్తకాన్ని, ఆంగ్లంలో కో-ఆపరేషన్ టుడే అండ్ టుమారో అనే పుస్తకాల్ని ప్రచురించారు. బాద్షా ఖాన్ జీవితచరిత్రను తెలుగులోకి అనువదించారు.

తాను రాష్ట్రపతిగా ఎన్నిక కావడంలో తేళ్ల లక్ష్మీకాంతమ్మ పాత్ర కీలకమని తన జీవిత చరిత్రలో చెప్పుకున్నారు దివంగత రాష్ట్రపతి వి.వి.గిరి. ఇందిరాగాంధీకి ఆమెతో ఉండిన సాన్నిహిత్యం దృష్ట్యా, ఎన్నిసార్లు అడిగినా కేంద్ర మంత్రి పదవి స్వీకరించ లేదని, ఒక దశలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి ఇస్తామని ఇందిరా గాంధీ ప్రతిపాదించినా, ఆమె అంగీక రించక, మేధావి, అనుభవజ్ఞుడు అయిన పీవీ అయితేనే బాగుం టుందని చెప్పారని, పీవీ నరసింహా రావు ముఖ్యమంత్రి కావడానికి లక్ష్మీ కాంతమ్మ ఒక విధంగా కారణమని ఆ రోజుల్లో చెప్పుకునే వారు. ఇందిరాగాంధీకి అంత సన్నిహి తురాలు అయినా, ఇందిర విధించిన ఎమర్జెన్సీని తీవ్రంగా వ్యతిరేకించి, లక్ష్మీకాంతమ్మ కాంగ్రెస్ ను వీడి, జనతాపార్టీలో చేరి, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. హైదరాబాద్ లో హిమా యత్ నగర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. హైదరాబాద్ లో బీహెచ్ఈఎల్, కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్ట్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ రావడంలో ఆమెది కీలక పాత్ర అని చెబుతుంటారు. లక్ష్మీ కాంతమ్మ 1924 ఆగస్టు 1న జన్మించారు. 2007 డిసెంబర్ 13న 83 ఏళ్ల వయసులో మరణించారు.

# నయా ఉదారవాదం మెరుగైనదా!

అన్ని విమర్శలూ మత విమర్శతో ప్రారంభం కావాలని మార్క్స్ ఒక సందర్భంలో అన్నాడు. అదే మాదిరిగా ఆర్థికాంశాలకు సంబంధించి ప్రస్తుత కాలంలో విమర్శ జీడీపీతో మొదలు కావాలి. జీడీపీ అనే భావనతో సహా, దానికి సంబంధించిన గణాంకాలు మొత్తం బూటకమే. ఆ ప్రాతిపదిక దోపిడీ అనే ఒక లక్షణాన్ని గుర్తించదు. ఉదాహరణకు: మొఘల్ చక్రవర్తి, అతడి అధికార గణం పొందే ఆదాయాన్ని దేశానికి వాళ్లు అందించిన సేవలకు ప్రతిఫలం అని జీడీపీ అంటుంది. వాళ్లు పొందే మొత్తాన్ని దేశపు మొత్తం చేసిన ఉత్పత్తికి అదనంగా కలిపి జీడీపీని లెక్కిస్తుంది. నిజానికి అది దేశ ఉత్పత్తి నుండి ఆ మొఘల్ చక్రవర్తి, తదితరులు చేజిక్కించుకున్న భాగమే. కాని దానిని కూడా ఉత్పత్తిలో భాగం అని లెక్కించడం ద్వారా రెండింతలుగా చూపిస్తుంది. ఇది తప్పు. కాని నయా ఉదారవాద సమర్థ కులు ఆ విధంగానే లెక్కించి ఆ కాలం చాలా గొప్పగా అభివృద్ధి చెందినట్టు చిత్రిస్తారు.అదే విధంగా నయా ఉదారవాద విధానాలకు పూర్వం ఉనికిలో ఉండిన (ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ నడిచిన) కాలంలో కన్నా నయా ఉదారవాద కాలంలో జీడీపీ వృద్ధిరేటు చాలా ఎక్కువగా ఉందని, అంతకు పూర్వపు కాలంలోని 40 ఏండ్లలో భారత దేశ ఆర్థిక పురోగమనం చాలా మందకొడిగా సాగిందని చెప్తూ నయా ఉదారవాద విధానాల కాలం లోనే దేశాభివృద్ధి వేగం పుంజు కున్నట్టు చెప్పుకుంటారు. ఒకానొక కాన్ఫరెన్సులో నేను, నా సహచరుడు సంయుక్తంగా సమర్పించిన పత్రాన్ని విమర్శిస్తూ ఐఎంఎఫ్ డైరక్టర్ ఇదే విధంగా నయా ఉదారవాద కాలంలోనే మన దేశ ఆర్థికాభివృద్ధి వేగంగా జరిగిందంటూ వ్యాఖ్యానించాడు. అయితే ఆ సందర్భంలో ఆయన జిడిపి గురించి ప్రస్తావించలేదు. 1960, 70 దశకాల్లో మన దేశంలో ఎక్కడ చూసినా ఎంతసేపూ అంబాసిడర్ కార్లు లేదా ఫియట్ కార్లు మాత్రమే కనిపించేవని, అదే నయా ఉదారవాద విధానాలు అమల్లోకి వచ్చాక చాలా స్టైలిష్‌గా ఉంటూ వేగంగా దూసుకుపోయే కార్లు కనిపిస్తున్నాయని అన్నారు. ఒక పేరున్న ఆర్థికవేత్త అయినప్పటికీ, ఆ ఐఎంఎఫ్ డైరక్టర్ సాంఘిక సంక్షేమం అంటే ఏమిటో అర్థం చేసుకోలేకపోయాడని నాకర్థమైంది.

అయితే జీడీపీ ప్రమాణాన్ని సమర్థించే వాదనలను అంత తేలికగా తీసిపారేయకూడదు. ఉత్పత్తి అయిన సంపద ఏ విధంగా పంపిణీ అవుతోందన్న అంశాన్ని కాని, సాంఘిక సంక్షేమం ఎలా అమలౌతోందన్న అంశాన్ని కాని జీడీపీ సూచించదు. అందుచేత కేవలం జీడీపీనే కొలబద్దగా తీసుకుని నయా ఉదారవాద విధానాలు మెరుగైనవా లేక వాటికన్నా అంతకు మునుపు అమలు జరిగిన విధానాలే కాస్త నయమా అన్నది నిర్ధారించకూడదని నా అభిప్రాయం. నయా ఉదారవాద కాలంలో ఆదాయాల్లో అసమానతలు తగ్గకపోగా మరింత పెరిగాయని, దిగువ స్థాయి ప్రజల పరిస్థితులు మరింత దిగజారాయని మనకి ఇప్పటికే స్పష్టంగా తెలుసు. అందుచేత ఇక్కడ ప్రశ్న ఏమంటే నయా ఉదారవాద కాలంలో అత్యధిక ప్రజానీకం జీవన స్థితిగతులు అంతకు మునుపటి కాలంలో కన్నా మెరుగు పడ్డాయా లేక దిగజారాయా అన్నదే. నా అభిప్రాయం దిగజారాయనే. అంతేకాక, నయా ఉదారవాద కాలంలో జీడీపీ వృద్ధిరేటు నమోదైనదానిని కూడా అతిగా చేసి చూపించారు. చాలా మంది పరిశోధకులు సైతం ఈకాలంలో జీడీపీ వృద్ధిరేటును అతిగా అంచనాలు వేశారని, అందుచేత ఆర్థికవృద్ధి రేటును కూడా అతిగా అంచనా వేశారని వాదిస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వానికి గతంలో ముఖ్య ఆర్థిక సలహాదారుడిగా పని చేసిన అరవింద్ సుబ్రమణియన్ వారిలో ఒకరు. 2011 - 12 నుంచి 2016-17 మధ్య కాలంలో భారతవేశపు వృద్ధి రేటు ప్రతీయేటా కనీసం 2.5 శాతం అదనంగా లెక్కించారని ఆయన అన్నారు. 2011-12లోనే జీడీపీ అంచనాలకు కొత్త ప్రాతిపదికను ఉపయోగించడం మొదలు పెట్టారు. ఇప్పటిదాకా అదే ప్రాతిపదికను కొనసాగిస్తున్నారు. అందుచేత అంతకు ముందు కాలంతో పోల్చితే నయా ఉదారవాద కాలంలో జీడీపీ వృద్ధిరేటు వాస్తవానికి 1 శాతం లేదా 1.5 శాతానికి మించదు. మరోపక్క ఆదా యాలలో అసమానతలు నిస్సందేహంగా పెరిగిపోయాయి. అంటే సామాన్య ప్రజల ఆదాయాలలో పెరుగుదల ఏమీ లేదన్నట్టే. అందుచేత ఆ సామాన్య ప్రజల కోణం నుంచి చూసినప్పుడు నయా ఉదారవాద కాలం సాధించిన విజయం ఏమీ లేదు. పైగా పెరిగిన అసమానతలు దేశంలోని ప్రజాతంత్ర వ్యవస్థల్ని, సమానత్వ విలువల్ని దెబ్బతీశాయి.

అంతేకాదు. ప్రజల జీవన పరిస్థితులు దిగజారిపోయాయన్న విషయాన్ని ధృవపరిచే ప్రత్యక్ష ఆధారాలు మన దగ్గర ఉన్నాయి. 20వ శతాబ్దపు తొలి సంవత్సరాలలో (1900 తర్వాత) బ్రిటిష్ వారి పెత్తనంలో భారతదేశం ఉన్నప్పుడు తలసరి ఆహార ధాన్యాల లభ్యత 200 కిలోలు. మనకు స్వతంత్రం వచ్చేనాటికి అది కాస్తా 137 కిలోలకు పడిపోయింది. వలస పాలన కొనసాగిన ఆ 50 సంవత్సరాల కాలంలో ఏకంగా 31 శాతం పడిపోయింది! నయా ఉదారవాద పండితులు ప్రస్తుతం తూర్పారబడుతున్న కాలంలో (అంటే ప్రభుత్వ నియంత్రణతో ఆర్థిక వ్యవస్థ 1960 -1980 కాలం) ఇది 186.2 కిలోలకు పెరిగింది. ఇది తప్పకుండా గణనీయమైన పెరుగుదల. కాని 20వ శతాబ్దపు ప్రారంభ సంవత్సరాల నాటి స్థాయికి చేరలేదు. నయా ఉదారవాద విధానాలు అమలవడం తర్వాత 2008 వరకూ దీర్ఘకాలం పాటు తలసరి ఆహారధాన్యాల లభ్యత పడిపోతూ వచ్చింది. ఆ తర్వాత కొంతపెరిగి, 2019-20లో 183.14 కిలోలకు చేరింది. 1991 నాటి స్థాయిని 2020-21లో మాత్రమే దాటి 186.77 కిలోలకు చేరింది. 2021-22లో కాస్త పెరిగి 187.13 కిలోలకు చేరింది. ఆహారధాన్యాల లభ్యత అనేది అభివృద్ధిని మదింపు చేసే ఒక ముఖ్యమైన ప్రమాణం. ఆ ప్రమాణం రీత్యా చూస్తే ఎదుగూ బొదుగూ లేకుండా నయా ఉదారవాద కాలంలో స్తంభించి పోయింది. 2022-23లో కోవిడ్ సహాయం కింద తలా ఐదు కిలోలు అందించిన కారణంగా తలసరి ఆహార ధాన్యాల లభ్యత మరికాస్త పెరిగింది. అయితే దీనిని వృద్ధికి సంకేతంగా పరిగణిం చలేం. ఎందుకంటే ఉన్న ఆహార ధాన్యాల నిల్వలను కరగబెట్టి ప్రజలకు పంచారే తప్ప అదనపు ఉత్పత్తి ఏమీ సాధించలేదు. ఇప్పటివరకూ మనం ఆహారధాన్యాల సగటు లభ్యత ఆధారంగానే చర్చించాం. అందులో ఏయే తరగతులకు ఎంతెంత అందుతోంది అన్నది చూడాలి. ఒకపక్క ఆదాయాల్లో అసమానతలు పెరుగుతున్నప్పుడు అధి కాదాయ వర్గాల్లో ఆహారధాన్యాల లభ్యత, వినియోగం పెరుగుతుంది. అదే విధంగా అల్పాదాయ వర్గాల్లో ఆ లభ్యత, వినియోగం తగ్గుతాయి. ఫలితంగా అల్పాదాయ వర్గాల ప్రజలకు పౌష్టికాహారం అందకుండాపోతుంది. ఈ విష యాన్ని ధృవీకరించే ఆధారాలు ఉన్నాయి. 1970 దశకంలో అప్పటి ప్లానింగ్ కమిషన్ గ్రామీణ ప్రాంతాలలో 2200 క్యాలరీలు, పట్టణ ప్రాంతాలలో 2100 క్యాలరీలు శక్తిని ఇచ్చే ఆహారాన్ని ప్రతీ ఒక్క వయోజనులూ పొందగలిగి వుండాలని కనీస ప్రమాణాన్ని నిర్ణయించారు. అంతకు తక్కువ మోతాదులో పొందుతున్న వారంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టే పరిగణించారు. 1973-74 లో గ్రామీణ ప్రాంతాలలో ఆ కనీస ప్రమాణం ప్రకారం ఆహారం పొందలేక పోతున్నవారు 56.4 శాతం ఉండేవారు. 1993-94 నాటికి వారు 58 శాతం అయ్యారు. అంటే నయా ఉదారవాద విధానాలు అమలు అవడానికి మునుపు గ్రామీణ పేదరికం స్థాయిలో పెద్దగా మార్పు లేదు. పేదరికం పెరగనూ లేదు, తగ్గనూ లేదు అని చెప్పవచ్చు.

ప్రమాదకరమైన రోగం ప్రబలినప్పుడు ఒక వ్యక్తి తన గ్రామంలో ఉండే భూతవైద్యుడి మీద ఆధారపడలేడు. ఆధునిక వైద్యాన్ని ఆశ్రయించక తప్పదు. ఆ సందర్భంలో రోజువారీ ఆహారం మీద పెట్టే ఖర్చు తగ్గించుకోవడం అనివార్యం. అతడు ఆధునిక వైద్యం మీద ఖర్చు చేయగలుగుతున్నాడు గనుక అతని ఆర్థిక స్థితి మెరుగుపడిందని నిర్ధారించలేం కదా. పైగా ఆధునిక వైద్యపు ఖర్చులు విచ్చలవిడిగా పెరిగిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. ఇంగ్లాండ్ చక్రవర్తి 7వ హెన్రీ ఒక గాయం అల్సర్‌గా మారి సెప్టిక్ అయినందువలన మరణించాడు. అప్పటికి యాంటీ బయాటిక్స్ ఇంకా కనుగొనలేదు. ఇప్పుడు ఒక సామాన్యుడు ఆ యాంటీ బయాటిక్స్‌ను వాడగలుగు తున్నాడు. కాబట్టి ఈ సామాన్యుడు ఆనాటి 7వ హెన్రీ చక్రవర్తి కన్నా మెరుగ్గా జీవిస్తున్నాడని ఎవరైనా అనగలరా? తన జీవితంలో ఎప్పటికప్పుడు మారుతూ వుంటే పరిస్థితులను బట్టి తన వినిమయాన్ని మార్చుకోవడం అనివార్యం. అయితే, ఆ క్రమంలో ఆహారధాన్యాల వంటి కనీస అవసరాల వినిమయాన్ని సైతం తగ్గించుకోవలసిన పరిస్థితి ఉందా? లేదా? అన్నదానిని బట్టి అతడి జీవన స్థాయి మెరుగు పడిందో లేదో నిర్ధారించగలం. ఇలా నిర్ధారించే క్రమానికి ఆహారధాన్యాల లభ్యత అన్నది ఒక స్పష్టమైన ప్రమాణం. ఆ లభ్యత తగ్గుతోందీ అంటే సామాన్యుల జీవన ప్రమాణాలు మెరుగుపడడం లేదనే లెక్క. నయా ఉదారవాద విధానాలకు పూర్వపు కాలంలో సామాన్యుల జీవన స్థితిగతులు ఎంతో కొంత మెరుగు పడ్డాయి. ఒకవైపు వారికి ఆహారధాన్యాల లభ్యతా పెరిగింది. మరోవైపు ఆధునిక సరుకులను వారు పొందగలగడం కూడా పెరిగింది. అయితే ఇదేమీ చాలా గొప్ప అభివృద్ధి అని చెప్పలేం. కాని, నయా ఉదారవాద కాలంలో మాత్రం పౌష్టికాహార లేమీ పెరిగిపోతోంది. జీవన పరిస్థితులూ దిగజారిపోతున్నాయి. జీడీపీ గణాంకాలను చూపిస్తూ ఈ మౌలిక సత్యాన్ని మరుగుపరచలేరు.

# విడుదల రజనీ అడ్డంగా బుక్కైనట్టేనా

గుంటూరు, డిసెంబర్ 12, సైబరాబాద్‌లో చంద్రబాబు నాటిన మొక్కను సార్ అంటూ..పొలిటికల్ స్క్రీన్ మీద అడుగు పెట్టిన ఆమె అనతికాలంలో..అందలమెక్కారు. మొదటిసారి ఎమ్మెల్యే అయి..గత వైసీపీ హయాంలో మంత్రిగా పనిచేశారు విడదల రజిని. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి, రెండేళ్లే మంత్రి పదవిలోనే కొనసాగినా..అంతలోపే లెక్కలేనన్ని ఆరోపణల పాలయ్యారు. పవర్‌లో ఉన్నప్పుడే రజినిపై తీవ్రస్థాయిలో అలిగేషన్స్ వచ్చాయి. కూటమి అధికారంలోకి వచ్చాక చిలుకలూరిపేటలో రజిని కరప్షన్ ఫైల్స్ బయటికి వస్తున్నాయి.చిలకలూరిపేటలో ఓ క్వారీ యజమాని బెదిరించి మాజీ మంత్రి రజిని 2 కోట్లు తీసుకున్నారని విజిలెన్స్ రిపోర్ట్ తేల్చింది. గుంటూరు జిల్లా విజిలెన్స్ ఎస్పీ ఐపీఎస్ అధికారి జాషువా.. రజిని పిఎలు చెరో 10 లక్షలు చొప్పున తీసుకున్నారని ఆరోపించింది. రెండు కోట్లు ఇస్తారా లేక 50 కోట్ల రూపాయల ఫైన్ పడేట్లుగా విజిలెన్స్ కేసులు బుక్ చేయించాలా అని అప్పటి గుంటూరు జిల్లా విజిలెన్స్ ఎస్పీ జాషువా బెదిరించారని నివేదికలో మెన్షన్ చేశారు అధికారులు. వీరందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది విజిలెన్స్ విభాగంపల్నాడు జిల్లా యడ్లపాడులోని ఓ స్టోన్‌క్రషర్ యజమానులను బెదిరించి మాజీ మంత్రి విడదల రజిని, ఐపీఎస్ అధికారి పల్లె జాషువా రూ.2.20 కోట్లు అక్రమంగా వసూలు చేసినట్లు చెబుతోంది విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్. అందులో రూ.2 కోట్లు విడదల రజిని, రూ.10 లక్షలు జాషువా, మరో రూ.10 లక్షలు రజిని పీఏ తీసుకున్నట్లు నిర్ధారించింది. వీరందరిపైనా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, జాషువాపై ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.ఈ వసూళ్లే కాదు..చిలకూరిపేటలో జగనన్న కాలనీలకు సేకరించిన భూములకు చెందిన రైతుల నుంచి కోటి 16 లక్షల రూపాయల కమిషన్ తీసుకున్నారని విడదల రజినిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ బాగోతం బయటపడగానే సర్దుకున్న మాజీ మంత్రి రైతులకు ఆ మొత్తం తిరిగిచ్చేశారట. దీంతో పోలీసు కేసు నుంచి తప్పించుకున్నారు రజిని. ఎన్నికల ముందు చిలకలూరిపేట టికెట్ ఇప్పిస్తానని అప్పటి వైసీపీ ఇన్‌చార్జి మల్లుల రాజేశ్ నాయుడు నుంచి దాదాపు 6 కోట్లు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. రాజేశ్‌కు కొంత మొత్తం తిరిగిచ్చినా..ఇంకా డబ్బు రాకపోవడంతో ఆయన చర్యలకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు స్టోన్ క్రషర్ యజమానుల నుంచి డబ్బులు తీసుకున్నారని విజిలెన్స్ ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చింది. ఇలా ఆమెకు వరుస కేసులు..అలిగేషన్స్ తలనొప్పిగా మారాయిపార్టీ అధికారంలో ఉండగా హల్‌చల్ చేసిన మాజీమంత్రి విడదల రజిని, అవినీతి వ్యవహారాలతో డిఫెన్స్‌లో పడిపోయారట. కేసులు, అవినీతి ఆరోపణలు చుట్టుముట్టడంతో జంపింగ్‌కు రెడీ అయ్యారన్న టాక్ వినిపించింది. ఆమె జనసేనలో చేరుతారని వార్తలు వచ్చాయి. అంతలోనే విడదల రజినికి మళ్లీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించింది వైసీపీ అధిష్టానం. అయితే ఇప్పుడు విజిలెన్స్ రిపోర్ట్‌తో ప్రభుత్వం చర్యలకు సిద్ధమవుతోన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా వరుస కేసులు ఆమెను చుట్టు ముట్టే అవకాశం కనిపిస్తోంది.

# తమ్ముళ్ల గుప్పిట్లోనే మద్యం దుకాణాలు

గుంటూరు, డిసెంబర్ 12, ఏపీలో ప్రైవేట్ మద్యం దుకాణాలు వేలంలో కేటాయించి రెండు నెలలు దాటుతున్న ఇంకా పలు ప్రాంతాల్లో దుకాణాలు తెరుచుకోలేదు. ప్రతి నియోజక వర్గంలో స్థానిక నాయకులే ప్రైవేట్ మద్యం దుకాణాల్లో వ్యాపారాన్ని చేజిక్కించుకున్నారు. లాటరీలో దుకాణాలు వచ్చినా వ్యాపారాలు మాత్రం చేయనివ్వడం లేదు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీ వివాదాస్పదంగా మారింది. అక్టోబర్ 16 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు ప్రారంభమైనా ఇంకా పలు ప్రాంతాల్లో దుకానాలు తెరుచుకోలేదు. రాజకీయ మాటున మద్యం దుకాణాలను స్థానిక నాయకుల గుప్పెట్లోకి వెళ్లిపోయాయి. పేరుకు లాటరీలో మద్యం దుకాణాలు కేటాయింపు జరిగినా వ్యాపారాలు మాత్రం స్థానిక నాయకులే నిర్ణయిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులకు కాసులు కురిపిస్తోంది. మద్యం వ్యాపారం లాటరీల కేటాయింపులో పారదర్శకంగా జరిగినట్టు కనిపిస్తున్నా వ్యాపారాలు మాత్రం నియోజక వర్గాల వారీగా ప్రజాప్రతినిధుల అనుచరుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో ఇంకా దుకాణాలు తెరుచుకోలేదు.కర్నూలు ప్రాంతానికి చెందిన ఓ మద్యం డిస్టిలరీ కంపెనీ తరపున ఏలూరు జిల్లాలో దుకాణాలకు టెండర్లు వేశారు. లాటరీలో ఆ సంస్థకు నాలుగు దుకాణాలు దక్కాయి. రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చి తమ నియోజక వర్గంలో మద్యం వ్యాపారం చేయడమేమిటని స్థానిక నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సీమ వ్యాపారులు వెనక్కి తగ్గారు. ఈ క్రమంలో మద్యం వ్యాపారంలో భారీ ఆదాయాన్ని ఆశించిన కొందరు వ్యక్తులు ఏలూరు జిల్లాలో లాటరీ దక్కించుకున్న కర్నూలు సంస్థతో కోట్ల రుపాయలు చెల్లించి వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారువిజయవాడకు చెందిన అధికార పార్టీ నాయకుడి సిఫార్సుతో వ్యాపారం చేసేందుకు రెడీ అయ్యారు. స్థానికేతరులు ఎవ్వరు తన నియోజక వర్గంలో మద్యం వ్యాపారం చేయడానికి వీల్లేదని స్థానిక నాయకుడు తెగేసి చెప్పడంతో విజయవాడ వ్యాపారులు బిత్తర పోయారు. తమ డబ్బు తమకు ఇవ్వాలని కర్నూలు వ్యాపారుల్ని అడిగినా ఫలితం లేకపోయిందని చెబుతున్నారు. ఒప్పందాలు చేసుకునే సమయంలో ఏలూరులో ఉన్న పరిస్థితిని కర్నూలు వ్యాపారులు దాచి పెట్టడంతో డబ్బులు పెట్టిన వాళ్లు ఇరుక్కుపోయారు. లైసెన్స్‌లు వచ్చి రెండు నెలలు దాటుతున్నా ఈ వివాదం కొలిక్కి రాలేదు.ఓ మీడియా సంస్థ యజమానికి అనంతపురంలో మద్యం దుకాణాలు లాటరీలో దక్కాయి. అయితే తమ జిల్లాలో బయటి వ్యక్తులు వ్యాపారం చేయడానికి వీల్లేదని స్థానిక యువ నాయకుడు ఆదేశించడంతో ముఖ్యమైన వ్యక్తులతో సిఫార్సులు చేయించడంతో, జిల్లాలో అడుగుపెడితే తీవ్ర పర్యావసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అవతలి నుంచి హెచ్చరికలు వచ్చినట్టు సమాచారం. తమ జిల్లాలో మద్యం వ్యాపారంలో తమను నమ్ముకున్న వాళ్లే చేస్తారని తేల్చి చెప్పడంతో మౌనంగా ఉండిపోయినట్టు తెలుస్తోంది.మద్యం దుకాణాలను లాటరీలో దక్కించుకున్న వారు ఎంతటి వారైనా , రాజకీయ నేపథ్యం , అంగబలం, అర్థబలం ఉన్నా నియోజకవర్గాల్లో ఉన్న సామంత రాజుల వంటి నేతలు చెప్పినట్టే వినాల్సిన ఉంటుంది. లైసెన్స్ వచ్చిన వారు ఏ ఇబ్బందులు లేకుండా ఆయా ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవాలంటే 30శాతం వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. కొన్ని చోట్ల 50శాతం వాటా కూడా వసూలు చేస్తున్నారు. మాట వినకపోతే ఎక్సైజ్ అధికారులతో నయానోభయానో ఒప్పిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ప్రజాప్రతినిధుల అనుచరులు, సమీప బంధువులు, వ్యక్తిగత సిబ్బంది ఈ తరహా దందాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్సులు వచ్చినా తెరుచుకోని దుకాణాలు పెద్ద సంఖ్యలో ఉన్నట్టు తెలుస్తోంది. స్థానిక నాయకులతో రాజీ కుదిరిన తర్వాత వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతిస్తున్నారు.ఏపీలో 2019-24 మధ్య మద్యం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. మద్యం విక్రయాలతో 2024 మార్చి నాటికి రూ.36వేల కోట్లకు పైచిలుకు ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. ఖర్చులు మినహాయించగా దాదాపు రూ.30వేల కోట్లు ఖజానాకు సమకూరాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేసి వాటి స్థానంలో ప్రైవేట్ దుకాణాలను ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున పోటీ ఏర్పడింది.ఫలితంగా ప్రతి నియోజక వర్గంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు వ్యాపారాన్ని తమ గుప్పెట్లోకి తీసుకున్నారు. మద్యం వ్యాపారం, ఇసుక విషయంలో జోక్యం చేసుకోవద్దని పదేపదే ముఖ్యమంత్రి చెబుతున్నా వాటిని నేతలు చెవికి ఎక్కించుకునే పరిస్థితులు లేవు. బెదిరింపులు, బలవంతంగా వాటాలు లాక్కోవడం వంటివి ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఒప్పందాలు కుదిరిన చోట మాత్రమే వ్యాపారాలు సజావుగా సాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

# పర్యాటకానికి ఊతమిచ్చేనా

విజయవాడ, డిసెంబర్ 12, ఏపీ నూతన టూరిజం పాలసీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా కొత్త టూరిజం పాలసీని అమల్లోకి తెస్తున్నట్లు స్పష్టం చేసింది. సరైన ప్రోత్సాహం, నిధుల కేటాయింపుతో టూరిజాన్ని మరింత ముందుకు తీసుకెళ్లొచ్చన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.రాష్ట్రాలకు ఆదాయాన్ని తెచ్చే శాఖల్లో టూరిజం ఒకటి. సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే టూరిజం నుంచి అధిక ఆదాయం పొందవచ్చనేదానికి కేరళ ఒక ఉదాహరణ నిలుస్తోంది. ఆ రాష్ట్ర ఆదాయంలో టూరిజంకు ప్రత్యేక స్థానం ఉంది. అలాగే ఆంధ్రప్రదేశ్ లో సైతం టూరిజం అభివృద్ధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఆలయాలు, బీచ్ లు, టూరిస్ట్ ప్రదేశాలకు ఏపీ కేంద్రంగా ఉంది. అయితే సరైన ప్రోత్సాహం లేక పర్యాటక అభివృద్ధికి నోచుకోవడంలేదు. గత ప్రభుత్వాలు సంక్షేమంపై దృష్టి పెట్టి, టూరిజాన్ని నిర్లక్ష్యం చేశాయనేది నిపుణుల అభిప్రాయం. టూరిజాన్ని ఆదాయ మార్గంతో పాటు ఉపాధి కల్పన వనరుగా చూడాలని ప్రభుత్వాలకు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమల, శ్రీశైలం, విశాఖ బీచ్ లు, అరకు లోయ, కోనసీమ అందాలు ఇలా ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. అయితే అవసరమైన నిధులు కేటాయించి ప్రోత్సహిస్తే... కేరళ తరహాలో ఏపీ కూడా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందనే వాస్తవం. ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. రానున్న ఐదేళ్లు (2024-29) ఏపీ టూరిజం పాలసీని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన అంశాలే లక్ష్యంగా నూతన టూరిజం పాలసీని అమల్లోకి తెస్తున్నట్లు స్పష్టం చేసింది. ఏపీలో పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నూతన పాలసీ ఉంటుందని పేర్కొంది.ఎకో టూరిజం, క్రూయిజ్ టూరిజం, బీచ్ సర్క్యూట్‌లు, బ్యాక్ వాటర్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు నూతన పాలసీ అనువుగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఈ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు పర్యాటక పాలసీ ఉంటుందని తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించడం, పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయడం, విదేశీ టూరిస్టులను ఆకర్షించేందుకు నూతన పాలసీని రూపొందించింది.విశాఖపట్నం, అరకు వ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో ఏడు యాంకర్ హబ్ లు ఏర్పాటు చేయబోతున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఇటీవల తెలిపారు. అమరావతి-నాగార్జున కొండ, విశాఖపట్నం- తొట్లకొండ ప్రాంతాల్లో బుద్ధిస్ట్ సర్క్యూట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు ఆలయాలను కలిపేలా 10 సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. కోస్టల్ టూరిజం సర్క్యూట్ లో భాగంగా విశాఖ, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, మచిలీపట్నం ప్రాంతాల్లో ఐదు బీచ్ సర్క్యూట్ లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రివర్ టూరిజం సర్క్యూట్, 2 క్రూయిజ్ టూరిజం సర్క్యూట్ లను అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీకాకుళం-విశాఖ, తూర్పుగోదావరి- గుంటూరు, కర్నూలు- నెల్లూరులలో ఎకో టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ లో టూరిజం అభివృద్ధి మరిన్ని అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. సుదీర్ఘమైన సముద్ర తీరం, పచ్చని వాతావరణం, ప్రముఖ ఆలయాలు,నదుల్లో బోటింగ్, ఇతర రాష్ట్రాలు దేశాలతో సులభమైన కనెక్టివిటీ.. ఇలా టూరిజానికి అనుకూలమైన ఎన్నో అంశాలు ఏపీలో ఉన్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వ ప్రోత్సాహం, నిధుల కేటాయింపు ఉంటే ఏపీలో టూరిజం మరో అడుగు ముందుకు వేస్తుం?దని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# విద్యాదీవెన పథకానికి గ్రీన్ సిగ్నల్

నెల్లూరు, డిసెంబర్ 12, ఏపీలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది.వైసీపీ ప్రభుత్వంలో రద్దు చేసిన పథకాలను త్వరలో పునరుద్ధరించేందుకు సిద్ధమవుతోంది. దళితులకు రద్దు చేసిన పథకాలను పునరుద్దరించనున్నట్టు మంత్రి డోలా బాలవీరాంజనేయులు ప్రకటించారు.రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి అందిస్తామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి పునరుద్ధరిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. గత ప్రభుత్వం కమిటీ హాల్స్ ను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని, రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్స్ ను త్వరితగతిన పూర్తి చేస్తామాన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని క్రిస్టియన్స్ అందరికీ క్రిస్మస్ కానుక అందిస్తామన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని కూడా పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో రూ. 340 కోట్లతో నూతన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను నిర్మిస్తామన్నారు.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డిసెంబర్, జనవరి నెలలోనే రుణాలు అందిస్తామన్నారు.గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ని మూడు ముక్కలు చేసి నిధులు అందివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. లిడ్ కాప్ కు నిధులు అందించి రుణాలు అందిస్తామాన్నారు. విజయవాడ ఆటోనగర్ లో విలువైన భూములను అన్యాక్రాంతం చేశారని, అక్కడ పిపిపి మోడల్ లో వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ రిపేరుకు రూ.140 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.ఐదు నెలల పాలనలో హాస్టల్ విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించి, వారి ఆరోగ్యానికి కాపాడే చర్యలు తీసుకున్నట్టు వివరించారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయిస్తే గత ప్రభుత్వం స్థలాన్ని మార్చి విజయవాడ స్వరాజ్ మైదానంలో ఆ విగ్రహం పెట్టారన్నారు.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాజెక్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న హాల్స్, తదితర పనులను పూర్తి చేస్తామన్నారు.. విజయవాడ నగరంలో ఉన్న హాస్టల్స్ రిపేర్ కి రూ. 42 లక్షల నిధులు కేటాయించామాన్నారు.ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన హాస్టల్ బకాయిలను కూడా చెల్లించకుండా విద్యార్థులను పట్టించుకోలేదని, విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా డిసెంబర్ నెలలోనే బకాయిలు చెల్లిస్తామన్నారు. నాణ్యతతో కూడిన యూనిఫామ్స్, బ్యాగులను పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందిస్తామన్నారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు శానిటేషన్ కి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు.. రాబోయే కాలంలో సాంఘిక సంక్షేమ శాఖ లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామన్నారు.

# రాజ్యసభ అభ్యర్థులలో లోకేష్

కాకినాడ, డిసెంబర్ 12,రాష్ట్రంలోని అధికార టీడీపీలో రాజ్యసభ స్థానాల భర్తీ తరువాత లుకలుకలు నెలకొన్నాయి. పార్టీలోని సీనియర్లకు మొండి చెయ్యి దక్కడంపై అసంతృప్తితో ఉన్నారు. టీడీపీ రాజ్యసభ స్థానాన్ని నిన్నకాక మొన్న పార్టీలోకి వచ్చిన సానా సతీష్‌కు కట్టబెట్టడంపై ఆ పార్టీలో నేతలు గరంగరంగా ఉన్నారు. మరోవైపు కొంత మంది నేతలు సానా సతీష్‌పై ఉన్న కేసుల విషయాలను ప్రస్తావిస్తున్నారువైసీపీకి చెందిన బీదా మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్య తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో ఆ రాజ్యసభ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న బలాబలాలను బట్టి ఈ మూడు స్థానాలు అధికార టీడీపీ కూటమికే వస్తాయి. అందులో భాగంగానే కూటమిలోని మూడు పార్టీల మధ్య చర్చోపచర్చలు అనంతరం టీడీపీ రెండు, బీజేపీకి ఒక స్థానం కేటాయించారు. జనసేనకు రాజ్యసభలో స్థానం దక్కలేదు. దీంతో జనసేన నేత నాగేంద్రబాబుకు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించేందుకు అంగీకరించారు.కూటమి పార్టీల మధ్య ఒప్పందం కుదరడంతో టీడీపీ నుంచి బీదా మస్తాన్ రావు, సానా సతీష్‌ను, బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్యను రాజ్యసభ అభ్యర్థులుగా ప్రకటించారు. అయితే నాలుగో అభ్యర్థి ఎవరూ లేకపోవడంతో ఈ ముగ్గురు దాదాపుగా ఏకగ్రీవం అయిపోయినట్లే. ఏకగ్రీవం అయినట్లు అధికారికంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది. అయితే ఈ ముగ్గురులో ఇద్దరు వైసీపీ నుంచి టీడీపీ, బీజేపీలో చేరిన వారికే మళ్లీ టిక్కెట్లు ఇచ్చారు. బీదా మస్తాన్ రావు వైసీపీ నుంచి టీడీపీలో చేరగా, ఆర్. కృష్ణయ్య వైసీపీ నుంచి బీజేపీలో చేరారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మోపిదేవి వెంకటరమణకు మాత్రం అవకాశం దక్కలేదు. ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తారని టీడీపీ వర్గాలు తెలిపాయి.ఇందులో మరో టీడీపీ రాజ్యసభ అభ్యర్థి సానా సతీష్‌పై ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది. ఆయనకు ఏ ప్రాతిపదిక రాజ్యసభ కట్టబెట్టారని టీడీపీలోని సీనియర్లే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీలో రాజ్యసభ ఆశించిన సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్ రావు, గల్లా జయదేవ్, దేవినేని ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, అశోక్ గజపతిరాజు, కేఈ కృష్ణమూర్తి వంటి వారికి కాదని? కొత్తగా వచ్చిన సానా సతీష్‌కు రాజ్యసభ టిక్కెట్టు ఇవ్వడంపై టీడీపీ నేతలు గరంగరంగా ఉన్నారు.మరోవైపు గత వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఓటమి చెందుతామని తెలిసి కూడా వర్ల రామయ్య వంటి సీనియర్ నేతతో నామినేషన్ వేయించారు. ఆయన ఆ ఎన్నికల్లో ఓటమి చెందారు. కానీ ఇప్పుడు ఆయనకు ఇవ్వడానికి అవకాశం వచ్చింది. కానీ ఆయన పేరు మాత్రం ఖరారు కాలేదు. ఇక సుజనా చౌదరి, టీజీ వెంకటేష్, సీఎం రమేష్ లాంటి వారు పార్టీ ఫిరాయించి? ఏకంగా రాజ్యసభలో టీడీపీ పక్షాన్ని బీజేపీలో విలీనం చేసిన సమయంలో కూడా టీడీపీ పక్షానే చివరి ఉన్న కనకమేడల రవీంద్ర కుమార్‌కు కూడా టిక్కెట్టు ఇవ్వలేదుసరిగ్గా అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయాల్లో వచ్చిన సానా సతీష్‌కు రాజ్యసభ టిక్కెట్టు వరించడం అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. సానా సతీష్ ఎన్నికల ముందు కాకినాడ లోక్‌సభ ఎంపీగా పోటీ చేద్దామనుకున్నారు. కాకినాడ లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీ స్థాయిల్లో బ్యానర్లు, భారీ పోస్టర్లతో హడావుడి చేశాడు. ఆ బ్యానర్లలోనూ, పోస్టర్లలోనూ ఏ పార్టీ అని చెప్పకుండా? టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీ నేతల ఫోటోలు వేసి హల్‌చల్ చేశాడు. టీడీపీ తరపున కాకినాడ ఎంపీ టిక్కెట్టు ఇద్దామనుకున్నారు. కానీ ఈ టికెట్ ను తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు ఇచ్చారు. దీంతో సానా సతీష్ ఆ ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం నామమాత్రంగానే పని చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కాకినాడ జిల్లా, రాష్ట్రంలోనూ తన హవా కొనసాగించాడు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు సానా సతీష్ సన్నిహితుడిగా గుర్తింపు పొందాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రివర్గం, నామినేటెడ్ పదవులు, టీటీడీ చైర్మన్ వంటి కీలకమైన పదవుల విషయంలో లోకేష్ మార్క్ ఉంది. పార్టీ లోపల, పార్టీకి అండదండగా ఉన్న వారి నుంచి ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ? లోకేష్ పట్టుపడి తన అనుకునేవారికి ఆయా పదవులను వచ్చేటట్టు చేశారన్న చర్చ జోరుగా జరుగుతోంది.ఇందులో భాగంగానే టీటీడీ చైర్మన్ పదవి బీఆర్ నాయుడికి, రాజ్యసభ సానా సతీష్‌కు వచ్చాయన్న టాక్ వినిపిస్తోంది. బీఆర్ నాయుడికి టీటీడీ పదవి వచ్చినప్పుడు పార్టీలో పెద్దగా వ్యతిరేకత రాలేదు. కాకపోతే చంద్రబాబు నాయుడు సామాజిక వర్గం నుంచి కొంత మంది మాత్రమే వ్యతిరేకించారు. అందువల్లనే టీటీడీ బోర్డు నియామకం కూడా ఆలస్యంగా జరిగింది.ఇప్పుడు సానా సతీష్‌కు రాజ్యసభ టికెట్ ఇవ్వడంపై పార్టీలోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఇప్పటికే యనమల రామకృష్ణుడు పరోక్షంగా లేఖాస్త్రాం సంధించారు. అలాగే సీనియర్ నేతలు కూడా చంద్రబాబు, లోకేష్ నిర్ణయాలపై విమర్శనాత్మకంగా చర్చించుకుంటున్నారు. గతంలో సానా సతీష్‌కు వ్యతిరేకంగా మీడియాలో పెద్ద కథనాలే వచ్చాయి. అలాంటి వ్యక్తి ఎలా రాజ్యసభ అభ్యర్థిగా ఖరారయ్యారనేది హాట్ టాపిక్ గా మారింది?

# 16 నుంచి ధనర్మాసం....
# సుప్రభాత సేవకు బదులు తిరుప్పావై

తిరుమల, డిసెంబర్ 12,తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్యమైన అప్డేట్ ఇచ్చింది. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 16వ తేదీన ప్రారంభం కానున్నట్లు తెలిపింది. ఆరోజు ఉదయం 6.57 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభమవుతాయని పేర్కొంది.ధనుర్మాస ఘడియాల నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ నుంచి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారని టీటీడీ తాజా ప్రకటనలో వెల్లడించింది.. కాగా జనవరి 14న ధనుర్మాస ఘడియలు ముగియనున్నాయి.ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ వంటి ప్రసాదాలను నివేదిస్తారని టీటీడీ తెలిపింది.పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు.ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందర్భంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

12న తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి:

తిరుమలలో జరిగే ఉత్సవాల్లో అత్యంత ప్రముఖమైన చక్రతీర్థ ముక్కోటి ఈనెల 12వ తేదీన ఘనంగా జరుగనుంది. పౌరాణిక నేపథ్యంలో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వెలసివున్న శేషగిరులమీద దక్షిణభాగంలో కొన్ని మైళ్ల దూరంలో మహా పవిత్రతీర్థమగు చక్ర తీర్థం వెలసివుంది. ప్రతి ఏడాది కార్తీక మాసం శుద్ధద్వాదశినాడు ఈ చక్రతీర్థ ముక్కోటి తిరుమలలో జరుగుతుంది.ఆరోజున స్వామివారికి ప్రాతఃకాల, మధ్యాహ్న ఆరాధనలు పూర్తి చేశారు. ఆ తరువాత అర్చకులు, పరిచారకులు, ఉద్యోగులు, భక్తులు, యాత్రికులు మంగళవాయద్యాలతో స్వామివారు ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి వెళతారు. చక్రతీర్థంలో వెలసివున్న శ్రీ చక్రతా_ళ్వారు వారికి, నరసింహస్వామివారికి, ఆంజనేయ స్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం, ఆరాధన చేస్తారు. హారతి నివేదించిన అనంతరం తిరిగి శ్రీవారి ఆలయానికి చేరుకుంటారు.వరాహ పూరాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా చెప్పబడే సప్త తీర్థాలలో చక్రతీర్థము కూడా ఒకటిగా భాసిల్లుతోంది.

## కారు దగ్ధం మావోయిస్టుల పని కాదు. కలప స్మగ్లర్ల పని

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని సరివేల గ్రామం వద్ద మంగళవారం తెల్లవారుజామున కారు ధగ్ధం అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కేసు మలుపు తిరిగింది.ఎటపాక గ్రామానికి చెందిన కార్పెంటర్ గుంటుపల్లి మనోజ్, గణేష్ అనే వ్యక్తులు నెల్లిపాక నుండి కారు (ఏ పి 20 ఏ ఈ 5258)ని తీసుకుని చింతూరు మండలం లోని పేగ గ్రామం లో టేకు కలప కోసం వెళ్లి సుమారు 5 దుంగలను వేసుకొని తిరుగు ప్రయాణం లో సరివేల గ్రామం దాటిన తర్వాత కారుని ఆపారు. దానిలో సీసాల్లో వున్న పెట్రోల్ లీకు అయ్యి బగ్గుమని మంటలు లే?చి వాహనం ధగ్ధం అయింది.

# డ్రెస్సుపై నేమ్ బోర్డు

తిరుమల, డిసెంబర్ 12, (న్యూస్ పల్స్) తిరుమలకు వెళ్తున్నారా.. అయితే ఈ కొత్త రూల్ గురించి తెలుసుకోండి. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్ని చర్యలు చేపడుతున్న టీటీడీ మరో కొత్త రూల్ ప్రవేశపెట్టింది. ఈ రూల్ తో భక్తులకు మెరుగైన సేవలు అందించడమే టీటీడీ లక్ష్యంగా కనిపిస్తోంది. టీటీడీ ఛైర్మన్ గా నియమితులైన బీఆర్ నాయుడు మరో కొత్త రూల్ ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. ఇంతకు ఆ రూల్ ఏమిటి? అసలు ఈ రూల్ తో భక్తులకు ఏమేర మంచి చేకూరనుందో తెలుసుకుందాం.

కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడి దర్శనార్థం దేశ విదేశాల నుండి తిరుమలకు భక్తులు వస్తుంటారు. అటువంటి భక్తులు ప్రధాన ఎదుర్కొంటున్న సమస్యలపై టీటీడీ కొత్త ఛైర్మన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో కొత్త రూల్ ప్రవేశపెడుతున్నట్లు స్వయంగా ఛైర్మన్ వెల్లడించారు. కొందరు టీటీడీ ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించే ఉద్యోగులపై చర్యలకు వెనుకాడబోనని ఛైర్మన్ తెలిపారు.భక్తులకు అసౌకర్యం కలిగించే టీటీడీ ఉద్యోగులను గుర్తు పట్టేందుకు ఉద్యోగుల దుస్తులపై త్వరలోనే నేమ్ బ్యాడ్జ్ ఏర్పాటు చేయాలని టీటీడీ భావిస్తోంది. ఎందుకంటే కొందరు ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, అటువంటి వారిని గుర్తించేందుకు టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేమ్ బ్యాడ్జ్ ఇవ్వడం ద్వారా భక్తుల పట్ల అమర్యాదగా వ్యవహరించిన వారిని గుర్తించే అవకాశం ఉంటుంది.శ్రీనివాసుని దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల బాధ్యతాయుతంగా, అంకితభావంతో టీటీడీ ఉద్యోగులు ప్రవర్తించేందుకు ఈ బ్యాడ్జ్ విధానం ఉపయోగకరంగా ఉంటుందని టీటీడీ పాలకమండలి భావిస్తోంది. టీటీడీ అన్ని విభాగాల్లో పనిచేసే ప్రతీ ఉద్యోగికి ఈ నేమ్ బ్యాడ్జ్ త్వరలోనే ఇచ్చేందుకు టీటీడీ ప్రయత్నం చేస్తోంది.ఈ రూల్ అమల్లోకి వస్తే, ఎవరైనా టీటీడీ ఉద్యోగి అమర్యాదగా ప్రవర్తిస్తే, మీరు ఆ నేమ్ బ్యాడ్జీ ద్వారా అతని వివరాలతో నేరుగా టీటీడీకి ఫిర్యాదు చేయవచ్చు. ఈ పద్ధతి ద్వారా భక్తులకు మెరుగైన సేవలను టీటీడీ ఉద్యోగులు కూడా అందించే వీలుంటుంది. అందుకే తిరుమలలో కొత్తగా అమలయ్యే ఈ రూల్ గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

# లెక్క తేలని 90 లక్షల విలువైన బియ్యం

విజయవాడ, డిసెంబర్ 12, మాజీ మంత్రి పేర్నినానిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. నాని నిర్వహిస్తున్న గోడౌన్ లో రేషన్ బియ్యం గల్లంతు కావడంపై ఈ కేసు నమోదయింది. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అద్దెకు తీసుకున్న ఈ గోడౌన్ నుంచి 90 లక్షల రూపాయల విలువైన రేషన్ బియ్యం లెక్కలు తేలలేదు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని పౌరసరఫరాల సంస్థ ఎండీ జిలానీ ఆదేశించారు. బియ్యం గల్లంతు అయిన విషయంలో నానిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నాని 1.80 కోట్ల రూపాయలు జరిమానా చెల్లించడంతో పాటు క్రమినల్ కేసులను ఎదుర్కొనాల్సి వస్తుందని అధికారులు తెలిపారు. మచిలీపట్నంలో నానికి చెందిన గోదాములో గత ప్రభుత్వ హయాంలో పౌర సరఫరాల శాఖ అద్దెకు తీసుకుని అందులో బియ్యాన్ని ఉంచారు.నానిపై ఆగ్రహంతో... 2020లో అద్దెకు తీసుకున్న పౌర సరఫరాల శాఖ బస్తాకు ఐదు రూపాయలు చెల్లిస్తుంది. అయితే దాదాపు 90 లక్షల విలువైన బియ్యం మాయం కావడంపై పేర్ని నానిపై క్రిమినల్ కేసులు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాని ఏ విషయంలో దొరుకుతారా? అని ఎదురు చూస్తున్న కూటమి సర్కార్ కు బియ్యం మాయమవ్వడం అనువుగా లభించిందని చెబుతున్నారు. నానిపై టీడీపీ నేతలు ఎప్పటి నుంచో గుర్రుగా ఉన్నారు. వైసీపీ నుంచి అధికార ప్రతినిధిగా కాకపోయినా మాజీ మంత్రి గా ఆయన చేసే విమర్శలు నేరుగా చంద్రబాబు, లోకేష్ లతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను కూడా సూటిగా తగులుతున్నాయి. ప్రతిరోజూ మీడియా సమావేశం పెట్టి అధికార పార్టీపై విమర్శలు చేయడం కూడా కూటమి సర్కార్ కు మింగుడు పడలేదు. జనసేన కార్యకర్తలు పలుమార్లు మచిలీపట్నంలోని ఆయన ఇంటిపై దాడికి యత్నించారు. ధర్నాకు దిగారు. అలాంటి నాని పై ఇప్పుడు క్రిమినల్ కేసును నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పౌరసరఫరాల శాఖ ఎండీ ఫిర్యాదుతో ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయడమే కాకుండా భారీగా జరిమానా కూడా వసూలు చేయాలని నిశ్చయించింది.

దీంతో పాటు నానికి చెందిన గోడౌన్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నామని పౌర సరఫరాల శాఖ అధికారులు తె?పారు. క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేయడంతో నానిని ఈ కేసులో అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదని కొందరు చెబుతున్నారు. మొత్తం మీద మచిలీపట్నం వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నానిపై క్రిమినల్ కేసు నమోదయి ఆయనను అరెస్ట్ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# జనవరి నుంచి అందుబాటులోకి రెండు పథకాలు

విశాఖపట్టణం, డిసెంబర్ 12, కొత్త ఏడాది వస్తోంది. వరుస పథకాలు తెస్తోంది. ఇదే పాట పాడుతున్నారు ఏపీ మహిళా లోకం. అంతేకాదు ప్రభుత్వం కూడా ఆ మేరకు ముందడుగు వేస్తోంది. ఇప్పటికే 6 నెలల పాలన పూర్తి చేసుకున్న ఏపీ ప్రభుత్వం, మహిళా లోకానికి వరాలు కురిపించేందుకు సిద్ధమైంది. ఇంతకు ఆ వరాలు ఏమిటో తెలుసుకుందాం.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించింది. అయితే వరదలు పోటెత్తడంతో కొంత వరదసాయం అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇప్పటికే ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకాన్ని ప్రారంభించగా, ప్రతి రైతుకు ఏటా రూ. 20 వేల సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధం కానుంది.అయితే ఫ్రీ బస్సు అమలు, ప్రతి మహిళకు నెలకు రూ. 1500 పథకాలు అమలుపై ప్రభుత్వం నుండి ఎటువంటి నిర్ణయం రాకపోవడంతో, కొంత ప్రజల్లో ఈ పథకాలపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. వైసీపీ సైతం ఈ పథకాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు విమర్శలు చేస్తోంది.కాగా నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ అతి త్వరలో విడుదల కానుంది. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ లో సిలబస్ ను కూడా విడుదల చేసింది. ఇది ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అధ్వాన్నంగా ఉన్న రహదారుల అభివృద్దిపై కూడా ప్రభుత్వం దృష్టి సారించడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మహిళల ఫ్రీ బస్సు స్కీమ్ పై ప్రభుత్వం తర్జనభర్జనలు చేసి, సంబంధిత అధికారులతో సమావేశాలు కూడా నిర్వహించింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వరదలు రాగా, కొంత ఈ పథకాలకు అడ్డు పడిందని చెప్పవచ్చు. అందుకే కాబోలు కొత్త ఏడాదిలో మహిళలకు గుడ్ న్యూస్ చెప్పనుందట.ఫ్రీ బస్సు పథకంతో పాటు, ప్రతి మహిళకు నెలకు రూ. 1500 అందించేందుకు ప్రభుత్వం తగిన కార్యాచరణ సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే ఈ పథకాలకు అర్హతలకు సంబంధించి కొంత క్లారిటీ వచ్చిన వెంటనే కొత్త సంవత్సరం మహిళలకు కానుకగా ప్రకటించే అవకాశం ఉంది. దీన్ని బట్టి కొత్త ఏడాది మహిళలకు వరాలు కురిపిస్తుందని చెప్పవచ్చు. మరి లబ్ది పొందేందుకు మీరు సిద్ధంగా ఉండండి సుమా.. ఏ క్షణంలోనైనా ప్రభుత్వం నుండి ప్రకటన వచ్చే వీలుంది.

# సౌందర్య బంగ్లా చుట్టూనే మంచు వారి లొల్లి

హైదరాబాద్, డిసెంబర్ 12, మంచు మనోజు కుటుంబలో ఆస్తుల చిచ్చి రచ్చకెక్కింది. గతంలో ఇంట్లోనే ఉన్న ఈ వివాదాలు ఇప్పుడు వీధికెక్కాయి. ముఖ్యంగా మంచు మనోజ్, మోహన్ బాబు లమధ్య ఈ వివాదం తారాస్థాయికి చేరుకుంది.టాలీవుడ్ ఇండస్ట్రీలో మోహన్ బాబకు ప్రత్యేక గుర్తింపు ఉంది. నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో సినిమాల్లో నటించిన ఆయన రియల్ లైఫ్ లోనూ రాజకీయాల్లో ప్రవేశించారు. పలు సందర్భాల్లో మోహన్ బాబు తన ఫ్యామిలీ గురించి గొప్పగా చెప్పుకునేవారు. తమ కుటుంబం క్రమశిక్షణకు మారుపేరు అనుకునేవారు. కానీ ఇప్పుడు ఆయన కుమారుడు మంచు మనోజ్ తో గొడవలు రావడంతో ఆయన దీనిని తీవ్ర అవమానంగా ఫీలవుతున్నారు. తాజాగా మోహన్ బాబు నివాసం ఉంటున్న వద్దకు మంచు మనోజ్ బౌన్సర్లతో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో మోహన్ బాబు నియంత్రణ కోల్పోయి మీడియాపై దాడి చేయడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో అసలు గొడవ ఎందుకు జరుగుతోంది? దేని కోసం మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య వాగ్వాదం ఏర్పడుతుంది? అనే వివరాల్లోకి వెళితే..మంచు మనోజు కుటుంబలో ఆస్తుల చిచ్చి రచ్చకెక్కింది. గతంలో ఇంట్లోనే ఉన్న ఈ వివాదాలు ఇప్పుడు వీధికెక్కాయి. ముఖ్యంగా మంచు మనోజ్, మోహన్ బాబు లమధ్య ఈ వివాదం తారాస్థాయికి చేరుకుంది. ప్రస్తుతం మోహన్ బాబు శంషాబాద్ శివారులోని జల్ పల్లిలోని ఓ లగ్జరీ ఫాంహౌజ్ లో ఉంటున్నారు. అయితే ఈ వివాదం అంతా ఈ బంగ్లా చుట్టేనని అర్థమవుతోంది. మోహన్ బాబుకు చెందిన ఇది తనకే కావాలని మంచు మనోజ్ పట్టుబడుడుతున్నాడు. కానీ అలా కుదరదని మోహన్ బాబు అంటున్నాడు.అయితే ఈ బంగ్లా గురించి తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఎందుకంటే ఇది దివంగత నటి సౌందర్యకు చెందినది. ఆమెకు చెందిన దీనిని మోహన్ బాబు సొంతం చేసుకున్నారు. సౌందర్య చనిపోయిన తరువాత ఆమె కుటుంబ సభ్యులు దీనిని మోహన్ బాబుకు విక్రయించారని కొందరు చెబుతున్నారు. కానీ అక్రమంగా తీసుకున్నారని మరికొందరు వాదిస్తున్నారు. కానీ నిజమేంటో తెలియాల్సి ఉంది. అయితే ఈ ఫాం హస్ విలువ రూ.100 కోట్లు ఉంటుందని సమాచారం. అంతేకాకుండా ఇది లగ్జరీ లెవల్లో ఉండడంతో దీనిని సొంతం చేసుకోవాలని మంచ మనోజ్ పట్టుబడుతున్నాడు.కానీ మోహన్ బాబు మాత్రం తనకున్న ముగ్గురి సంతానానికి సమానంగా ఆస్తులు ప్రకటిస్తానని చెప్పారు. మోహన్ బాబుకు విష్ణుతో పాటు మనోజ్ కుమారులు ఉండుగా కూతురు లక్ష్మీ ఉన్నారు. అయితే ఈ గొడవ ఎక్కువగా మంచు మనోజ్, మోహన్ బాబు మధ్యే ఎక్కువగా సాగుతోంది. ఈ విషయంలో ఎవరికి వారే తమదే న్యాయం అని అంటున్నారు. అయితే తాజాగా జరిగిన గొడవలో మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేయడం కలకలం రేపుతోంది. విషయంలో మంచు ఫ్యామిలీ మొత్తానికి నోటీసులు అందినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా మోహన్ బాబు తాజాగా మనోజ్ ను ఉద్దేశించి ఓ ఆడియోను రిలీజ్ చేశారు. కేవలం ఆస్తి కోసం తన పరువు తీస్తున్నావని మనోజ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వల్ల తల్లి ఆసుప్రతి పాలైందని, ఎవరో చెప్పిన మాటలు విని తండ్రిపై దాడి చేయడం తగదని అన్నారు. ఇక మీడియా ప్రతినిధులపై దాడి చేయడంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని కొందరు ఆందోళన చేస్తున్నారు

# అప్రూవర్ గా బోరుగడ్డ

గుంటూరు, డిసెంబర్ 12,బోరుగడ్డ అనిల్ కుమార్ అప్రూవర్ గా మారుతున్నారా? అదే సేఫ్ అని భావిస్తున్నారా? లేకుంటే ఇబ్బందులు తప్పవని అనుకుంటున్నారా? వైసీపీ నుంచి ఆయనకు సహాయ నిరాకరణ ఎదురవుతోందా? అందుకే ఈ నిర్ణయానికి వచ్చారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గత ఐదేళ్ల వైసిపి హయాంలో బోరుగడ్డ అనిల్ కుమార్ విపరీతంగా చెలరేగిపోయారు. చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా అందరిపై విరుచుకుపడేవారు. అసభ్య పదజాలాలతో దూషించేవారు. చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ లను లక్ష్యంగా చేసుకొని ఎంతకైనా తెగించి మాట్లాడేవారు. ఆయన సోషల్ మీడియాలో పెట్టిన పోస్టింగులు కూడా దారుణంగా ఉండేవి. అదే సమయంలో గత ఐదేళ్లలో ఆయన చేసిన అక్రమాలు కూడా ఎక్కువేనని తెలుస్తోంది. కూటమి అధికారంలోకి రావడంతో అవి ఒక్కొక్కటి బయటపడుతున్నాయి. ఓ చర్చి ఫాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంతలో రాష్ట్రవ్యాప్తంగా ఆయనపై ఫిర్యాదులు పెరుగుతున్నాయి.

# ఉపరాష్ట్రపతిపై అవిశ్వాసమా

రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సభలో అత్యంత పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఇండియా కూటమి పార్టీలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరించే ఉపరాష్ట్రపతిపై ఈ విధంగా అవిశ్వాసాన్ని ప్రకటించడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ తీర్మానం నెగ్గడానికి కావలసిన బలం విపక్షాలకు లేకపోయినా, పార్లమెంట్ విలువలను కాపాడడానికి, రాజ్యాంగ పరిరక్షణ, సభ్యుల హక్కుల కోసం ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (ఇన్‌ఛార్జి కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ అభిప్రాయాన్ని వెలిబుచ్చడం ఈ సందర్భంగా గమనించవలసి ఉంది. ఇది వ్యక్తులకు వ్యతిరేకంగా కాదని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటమని ఇండియా కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. ఈ నిర్ణయం బాధాకరమే అయినా పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవిశ్వాసం పెట్టినట్టు ఇండియా కూటమి పేర్కొంది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67 (బి) ప్రకారం కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ (రాజ్యసభ) తీర్మానం ద్వారా ఉపరాష్ట్రపతిని పదవి నుంచి తొలగించవచ్చు. అయితే తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు సభలోని సభ్యుల్లో మెజారిటీ ఆమోదించాల్సి ఉంటుంది. తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కనీసం 50 మంది సభ్యులైనా ఉండాలి.అయితే ఇండియా బ్లాక్‌కు చెందిన 60 మందికి పైగా సభ్యులు ఈ తీర్మానంపై సంతకాలు చేశారు. సంతకాలు చేసిన వారిలో రాష్ట్రీయ జనతాదళ్, తృణమూల్ కాంగ్రెస్, సిపిఐ, జార్ఖండ్ ముక్తి మోర్చా, ఆమ్‌ఆద్మీ పార్టీ, డిఎంకె పార్టీలకు చెందిన ఎంపిలు ఉన్నారు. అయితే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లు తీర్మానంపై సంతకాలు చేయలేదు. ఉపరాష్ట్రపతికి వ్యతిరేకంగా తీర్మానం ప్రతిపాదించడానికి ఈ ఏడాది ఆగస్టులో కూడా ప్రతిపక్షాలు ప్రయత్నించాయి. ఈ తీర్మానం రాజ్యసభతో పాటు లోక్‌సభలో కూడా ఆమోదం పొందవలసి ఉంటుంది. ఈ మేరకు ఉభయసభల్లో మెజారిటీని సాధించడం చాలా కీలకం. సాధారణంగా ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయినప్పుడు, దాని పాలనా సామర్థ్యాన్ని సవాల్ చేయడానికి ప్రతిపక్షాలకు రాజ్యాంగం కల్పించిన హక్కే అవిశ్వాస తీర్మానం. అవిశ్వాస తీర్మానం నెగ్గితే ప్రభుత్వం దిగిపోవాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ప్రభుత్వంపై అవిశ్వాసం కాదు, రాజ్యసభ ఛైర్మన్ అయిన ఉపరాష్ట్రపతి పక్షపాత వైఖరిపైన అవిశ్వాసం. మనదేశంలో సాధారణంగా లోక్‌సభలోనే ప్రభుత్వంపై లేదా ప్రధాన మంత్రి పైన లేదా కేబినెట్ మంత్రుల పైనా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం చూస్తుంటాం. అవిశ్వాస తీర్మానానికి సభ్యులు మద్దతు ఇచ్చిన తరువాత స్పీకర్ సెలవు మంజూరు చేయవచ్చు. రాజ్యసభలో ఎన్‌డీఏకి పూర్తి మెజారిటీ ఉందని.. ఈ తీర్మానాన్ని తిరస్కరించడం ఖాయమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు వ్యాఖ్యానించారు.

'రాజ్యసభ ఛైర్మన్ మనకు మార్గదర్శి. సభ సజావుగా నడిచేందుకు ఆయన చెప్పేది అందరూ వినాలి. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎల్లప్పుడూ ఛైర్మన్‌ను అవమానిస్తుంటాయి' అని ధ్వజమెత్తారు. విపక్షాలకు రాజ్యాంగ నియమాలు తెలియవని.. ఉపరాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టరాదని బీజేపీ ఎంపీ దినేశ్ శర్మ అన్నారు. 67(బీ) అధికరణ ప్రకారం అభిశంసన తీర్మానం మాత్రమే ప్రవేశపెట్టాలని చెప్పారు. ధన్‌ఖడ్‌పై ఒత్తిడి తేవడానికి విపక్షం ప్రయత్నిస్తోందన్నారు.

టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ మాట్లాడుతూ.. ఈ తీర్మానం ఆమోదానికి తగిన సంఖ్యాబలం తమకు లేదని.. కానీ ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం పోరాడేందుకు బలమైన సందేశంగా పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏ వ్యక్తిపైనా తమకు ఎలాంటి వ్యతిరేకతా లేదన్నారు.లోక్‌సభలోని నిబంధనలు ప్రకారం 16వ ఎడిషన్‌లోని రూల్ 198 లోని సబ్‌రూల్ (2). (3) కింద తీర్మానంపై చర్చ కోసం ఒకటి రెండు రోజులు కేటాయిస్తుంటారు. ఆ తరువాత దీనిపై ఓటింగ్‌లో తీర్మానానికి అనుకూలంగా మెజారిటీ సభ్యులు ఓటు వేస్తే అది ఆమోదం పొందుతుంది. మనదేశంలో ఈ అవిశ్వాస తీర్మానాలు ఎక్కువగా ప్రధాన మంత్రులపైనే జరిగాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు లోక్‌సభలో 27 అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టారు. కానీ వీటిలో ఏ ఒక్కటీ నెగ్గలేదు. అయితే 1979 జులైలో మొరార్జీదేశాయ్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా, దానిపై ఓటింగ్ జరగకముందే ఆయన ప్రధాని పదవికి రాజీనామా చేశారు. అయితే అధికారంలో ఉన్న ప్రభుత్వంపై సభలో ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానాలు మాత్రం మూడు సార్లు ఓడిపోయి ప్రభుత్వాలు పడిపోయాయి. భారత ప్రధానుల్లో ఇందిరాగాంధీ ఎక్కువ అవిశ్వాస తీర్మానాలను 15 వరకు ఎదుర్కొన్నారు. ఇందిరాగాంధీపై తొలి అవిశ్వాసాన్ని 1966లో ఆమె అధికారంలోకి రాగానే కమ్యూనిస్టు నేత హీరేంద్రనాథ్ ముఖర్జీ ప్రవేశపెట్టారు. కేవలం 61 మంది ఎంపిలే మద్దతు ఇవ్వగా, 270 మంది వ్యతిరేకించారు. 1966లోనే ఆమెపై రెండో అవిశ్వాసం వచ్చింది. తరువాత 1967, 1968( రెండు సార్లు), 1969, 1970, 1973, 1974 (రెండు సార్లు ), 1975 (రెండు సార్లు రెండోసారి ఎమర్జెన్సీ విధింపునకు కేవలం నెల రోజుల ముందు) 1976, 1978, 1981 (రెండు సార్లు), 1982 లో ఇందిరపై అవిశ్వాస తీర్మానాలు వచ్చాయి. 1976లో ఇందిర ప్రభుత్వంపై బిజెపి అగ్రనేత వాజ్‌పేయ్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినా, కేవలం 162 మంది మాత్రమే మద్దతు ఇచ్చారు. 257 మంది వ్యతిరేకించడంతో తీర్మానం వీగిపోయింది. స్వతంత్ర భారత చరిత్రలో మొట్టమొదటిసారి చైనా భారత యుద్ధం జరిగిన తరువాత 1963లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెబి కృపలానీ లోక్‌సభలో మొట్టమొదటిసారి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. నెహ్రూ మాదిరిగానే రాజీవ్ గాంధీ, విపి సింగ్, హెచ్‌డి దేవగౌడ, అటల్ బిహారీ వాజ్‌పేయ్, మన్మోహన్ సింగ్ ఒక్కొక్కసారి మాత్రమే అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొన్నారు.

దేశ చరిత్రలో 2023 ఆగస్టు వరకు 31 అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టినట్టు రికార్డయింది. అప్పటి ప్రధానులు లాల్‌బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు మూడేసి సార్లు, మొరార్జీ దేశాయ్, నరేంద్ర మోడీ రెండేసి సార్లు అవిశ్వాసాన్ని ఎదుర్కొన్నారు. 1999 ఏప్రిల్‌లో అప్పటి ప్రధాని వాజ్‌పేయ్ ఒకే ఒక్క ఓటు (269–270) తేడాతో అవిశ్వాస తీర్మానంలో ఓడిపోవలసి వచ్చింది. విపిసింగ్, హెచ్‌డి దేవెగౌడ కూడా అవిశ్వాసం తీర్మానంలో నెగ్గుకు రాలేకపోయారు. 2018, 2023లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెండు సార్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినా బయటపడగలిగారు.

# సూరత్ లో వస్త్ర పరిశ్రమపై బంగ్లా అల్లర్ల ప్రభావం

గాంధీనగర్, డిసెంబర్ 12, (న్యూస్ పల్స్) కరోనా లాక్‌డౌన్‌తో వస్త్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోయింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది వస్త్ర పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రతిరోజు కోట్లాది రూపాయల వ్యాపారం జరిగే వస్త్ర పరిశ్రమ కరోనా లాక్‌డౌన్ కారణంగా మూతపడింది.

చిన్న దుకాణాల నుంచి పెద్ద షోరూమ్‌ల వరకు ఎక్కడా వస్త్ర వ్యాపారం కొనసాగించకపోవడంతో అక్కడి వ్యాపారులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు. అంతే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఏటా 200 కంటైనర్లలో పత్తి నూలు చైనాకు ఎగుమతి అయ్యేది. కరోనా కారణంగా పత్తి నూలు ఎగుమతులు నిలిచిపోయాయి. వస్త్ర పరిశ్రమ కూడా పూర్తిగా ఇబ్బందుల్లో పడింది. కరోనా లాక్‌డౌన్‌తో వస్త్ర పరిశ్రమలో ఉత్పత్తి కూడా నిలిచిపోయింది. అప్పటి నుంచి వస్త్ర వ్యాపారం పుంజుకునే అవకాశం లేదని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. కానీ ఇప్పుడిప్పుడే కరోనా నుంచి కోలుకుని వస్త్ర పరిశ్రమ గాడిలో పడుతుంది అనుకునే లోపే మళ్లీ దానికి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది.బంగ్లాదేశ్‌లో ఇటీవలి అధికార మార్పు ప్రభావం భారతదేశంలోని గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ నగరంలోని వస్త్ర పరిశ్రమపై తీవ్రంగా పడింది. షేక్ హసీనా అధికారం నుండి వైదొలిగి, మహ్మద్ యూనస్ నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత, బంగ్లాదేశ్ రాజకీయ, ఆర్థిక పరిస్థితి అస్థిరంగా మారింది.

సూరత్‌కు చెందిన 250 మందికి పైగా వ్యాపారవేత్తలను ఇది నేరుగా ప్రభావితం చేసింది. వీరికి రావాల్సిన రూ.550 కోట్లు నిలిచిపోయాయి.సూరత్ వస్త్ర పరిశ్రమ బంగ్లాదేశ్ మార్కెట్‌లకు చీరలు, డ్రెస్ మెటీరియల్స్, సాదా దుస్తులకు ప్రధాన సరఫరాదారు. ఢాకా, చిట్టగాంగ్, మిర్పూర్, కొమిల్లా వంటి నగరాల్లో ఈ ఉత్పత్తులకు విపరీతమైన డిమాండ్ ఉంది. సూరత్ ఆర్థిక వ్యవస్థకు వస్త్ర పరిశ్రమ ప్రధాన ఆధారం, వేలాది మంది ప్రజల జీవనోపాధి దీనిపై ఆధారపడి ఉంది.బంగ్లాదేశ్‌లో అధికార మార్పిడి తర్వాత వ్యాపార వాతావరణం అనిశ్చితంగా మారింది. బంగ్లాదేశ్‌లో గత ఏడాది కాలంగా పరిస్థితి దారుణంగా ఉందని, అయితే కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి మరింత దిగజారిందని వ్యాపారులు అంటున్నారు. వస్తువుల ఎగుమతి కొనసాగుతోంది, కానీ చెల్లింపు సకాలంలో అందడం లేదు. 550 కోట్ల మేర నిలిచిపోవడం వ్యాపారుల ఆర్థిక పరిస్థితిని కుదిపేసింది.సూరత్ నుండి బంగ్లాదేశ్‌కు నేరుగా లేదా కోల్‌కతా ద్వారా సరుకులు పంపబడతాయి. ప్రస్తుత సంక్షోభంలో వ్యాపారులు ఆర్థికంగానే కాకుండా మానసిక ఒత్తిడిని కూడా ఎదుర్కొంటున్నారు.

అదే సమయంలో, బంగ్లాదేశ్‌లోని హిందూ సమాజంలో భయం, పెరుగుతున్న అశాంతి వాతావరణం వ్యాపారానికి మరిన్ని అడ్డంకులను సృష్టిస్తోంది.ఈ తీవ్రమైన సమస్యపై సూరత్‌కు చెందిన అదాతియా అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది.

తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రికి లేఖ రాసింది. ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం దౌత్యపరమైన చర్యలు తీసుకుంటుందని, తద్వారా తమ చిక్కుకున్న డబ్బును తిరిగి పొందవచ్చని వ్యాపారులు విశ్వసిస్తున్నారు.

# నాగబాబుకు సినిమాటోగ్రఫి మంత్రి..?

విజయవాడ, డిసెంబర్ 12 రాజ్యసభకు వెళ్లాలని అనుకున్న మెగా బ్రదర్ ఆశలకు ఇప్పట్లో అవకాశం లేకపోవడంతో ఏపీ మంత్రి వర్గంలోకి వస్తున్నారా? తన రెండో అన్నయ్య, మెగా బ్రదర్ నాగబాబును ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలోకి జనసేనాని, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తీసుకు వస్తున్నారా? అంటే 'అవును' అని వినబడుతోంది. మరి నాగబాబుకు ఏ మంత్రి పదవి ఇస్తున్నారో తెలుసా? ఏపీ కేబినెట్‌లోకి నాగబాబు అని ప్రకటన విడుదల చేశారు. అంటే నాగబాబుకు మంత్రి పదవి ఇస్తున్నట్లు ప్రకటించారు. శాఖ మాత్రం కేటాయించలేదు. ఆయనకు కేటాయించనున్న శాఖపై ఉత్కంఠ నెలకొంది.మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించినప్పుడు కావచ్చు... తమ్ముడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని మొదలు పెట్టినప్పుడు కావచ్చు... మెగా అభిమానులతో నిత్యం టచ్‌లో ఉంటూ పార్టీని బలోపేతం చేసిన వ్యక్తి నాగబాబు. గత ఎన్నికల్లో జనసేన తరపున అనకాపల్లి ఎంపీగా ఆయన పోటీ చేస్తారని బలంగా వినిపించింది. అయితే, పొత్తులో భాగంగా ఆ సీటును బిజెపికి త్యాగం చేయడంతో అప్పట్లో నాగబాబు ప్రత్యక్ష రాజకీయాలలో పోటీ చేయలేకపోయారు.నకాపల్లి ఎంపీ సీట్లు త్యాగం చేసిన అన్నయ్య నాగబాబును రాజ్యసభకు పంపించాలని పవన్ కళ్యాణ్ భావించారని వినిపించింది. కానీ, ఇప్పుడు ఆ అవకాశం కూడా లేదు. దాంతో అన్నయ్యను ఏపీ మంత్రిని చేయాలని పవన్ డిసైడ్ అయ్యారు. నాగబాబుకు ఏపీ సినిమాటోగ్రఫీ శాఖను ఇస్తున్నారని సమాచారం అందుతోంది.ప్రస్తుతం ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ కందుల దుర్గేష్ దగ్గర ఉంది. దాంతో పాటు ఏపీ టూరిజం శాఖ కూడా ఆయన దగ్గర ఉంది. ఆ రెండిటిలో దుర్గేష్ దగ్గర టూరిజం ఉంచి సినిమా శాఖను నాగబాబుకు ఇవ్వనున్నారట. మరో వైపు సినిమాటోగ్రఫీ లేదంటే గనుల శాఖ ఇవ్వొచ్చని ప్రచారం జరుగుతోంది

# ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సినే కారణమా

ముంబై, డిసెంబర్12, (న్యూస్ పల్స్) కోవిడ్19 మహమ్మారి రెండేళ్ల పాటు విలయతాండవం చేసింది.. కోట్లాది మంది ఈ వైరస్ బారిన పడగా.. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే.. కరోనా మహమ్మారి వ్యాప్తి చెందిన తర్వాత.. భారతదేశంలో ఆకస్మిక గుండెపోటు కారణంగా మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే ఈ మరణాలకు కరోనా వ్యాక్సిన్ ప్రధాన కారణమని ప్రజల్లో అపోహ నెలకొంది.. కోవిడ్ వ్యాక్సిన్ గురించి ప్రచురించిన కొన్ని అధ్యయనాలతో ప్రజలు గుండె పోటు మరణాలకు అదే కారణమని భావిస్తున్నారు.. అయితే, దేశంలో గుండెపోటు కారణంగా ఆకస్మిక మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్ ప్రధాన కారణం కాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆకస్మిక మరణాలకు కరోనా వ్యాక్సిన్ కారణం కాదని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. ఇందుకోసం భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) పరిశోధనలను కూడా ఆరోగ్య మంత్రి రాజ్యసభలో సమర్పించారు.దేశంలో గుండెపోటు కారణంగా ఆకస్మిక మరణాలకు కరోనా వ్యాక్సిన్ కారణం కాదని (ఐసీఎంఆర్) పరిశోధనలో పేర్కొంది. ఇలాంటి మరణాలకు 5 అంశాలు కారణమని నివేదికలో పేర్కొన్నారు. (ఐసీఎంఆర్) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల ఆరోగ్యవంతమైన వ్యక్తులపై ఒక అధ్యయనం నిర్వహించింది.ఈ పరిశోధన 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 47 ఆసుపత్రులలో నిర్వహించింది. (ఐసీఎంఆర్) పూర్తిగా ఆరోగ్యంగా ఉన్న.. ఎటువంటి వ్యాధి లేని వ్యక్తులను పరిగణనలోకి తీసుకొని ఈ నివేదికను తయారు చేసింది. దీనిలో అక్టోబర్ 1, 2021 ? మార్చి 31, 2023 మధ్య తెలియని కారణాల వల్ల కొందరు హఠాత్తుగా మరణించినట్లు తెలిపింది. ఈ విశ్లేషణలో మొత్తం 729 ఆకస్మిక మరణాలు గురించి వివరించింది.

కరోనా వ్యాక్సిన్‌తో దేశంలోని యువత, పెద్దలలో ఆకస్మిక మరణాల ప్రమాదం పెరగదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఎఆఓఖీ) అధ్యయనం ద్వారా స్పష్టమైందని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పార్లమెంటుకు తెలిపారు. కరోనా వ్యాక్సిన్ అటువంటి మరణాల సంభావ్యతను తగ్గిస్తుందని ఈ అధ్యయనం చూపిస్తుంది.గత కొన్నేళ్లుగా దేశంలో ఆకస్మిక మరణాలకు కరోనా వ్యాక్సిన్ కారణమనే భయాందోళనలను దృష్టిలో ఉంచుకుని (ఐసీఎంఆర్) ఈ పరిశోధనను నిర్వహించింది. (ఐసీఎంఆర్) తన పరిశోధనలో 19 రాష్ట్రాలు ? కేంద్రపాలిత ప్రాంతాలలో 47 ఆసుపత్రులలో ఈ పరిశోధనను నిర్వహించింది..

పరిశోధన సమయంలో.. (ఐసీఎంఆర్) అకస్మాత్తుగా మరణించిన 729 కేసులను శాంపిల్స్‌గా తీసుకుంది..

అయితే మొత్తంగా 2916 నమూనాలు తీసుకోన్నారు.. కొందరు గుండెపోటు వచ్చిన తర్వాత బతికి ఉన్నట్లు తెలిపారు. ఒకటి లేదా రెండు డోస్‌ల కరోనా వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎటువంటి కారణం లేకుండా ఆకస్మిక మరణం సంభవించే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని పరిశోధనలో వెల్లడైంది.కరోనా వ్యాక్సినేషన్ దుష్ప్రభావాలను గుర్తించేందుకు అడ్వర్స్ ఈవెంట్ ఫాలోయింగ్ ఇమ్యునైజేషన్ (ఏఈఎఫ్ఐ) పేరుతో ఒక నిఘా వ్యవస్థను కూడా రూపొందించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి నడ్డా తెలిపారు. టీకా కేంద్రాలలో అనాఫిలాక్సిస్ కిట్‌లు అందుబాటులో ఉంచామన్నారు.. టీకా వేసిన తర్వాత, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 30 నిమిషాల పాటు పరిశీలనలో ఉంచబడతారని వివరించారు.

# కాక రేపుతున్న కృష్ణయ్య ఎంట్రీ



హైదరాబాద్, డిసెంబర్ 12, తెలంగాణ కాషాయంలో కృష్ణయ్య ఎంట్రీ కాక రేపుతోంది. ఉన్నట్లుండి ఆయనకెందుకు ఎంపీ పదవి ఇచ్చినట్లు అని కొందరు రుసరుసలాడతున్నారట. ఇంకొందరికి ఆయనొస్తున్నారంటే బీసీ కోటాలో ఇంకో కాంపిటేటర్..మరో పవర్ సెంటర్ తయారవుతుందని గుబులు పట్టుకుందట.తెలంగాణ బీజేపీ లీడర్లకు ఆర్.కృష్ణయ్య గుబులు పట్టుకుందట. ఏపీ కోటాలో బీజేపీ సభ్యుడిగా రాజ్యసభకు నామినేట్ అయిన ఆర్.కృష్ణయ్య రాక..కమలం లీడర్లను కలవరపెడుతోందట. అసలే తెలంగాణకు చెందిన బీసీ నేత. ఆయనొస్తే తమకు ఎక్కడ కాంపిటేటర్ అవుతారోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ బీసీ నినాదం ఎత్తుకోవడంతో..పలువురు నేతలు రాష్ట్ర అధ్యక్ష పదవి మీద..పార్టీ పవర్‌లోకి వస్తే సీఎం పదవి ఇంకొందరు లీడర్లు బోలెడు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడున్న పోటీనే తలనొప్పిగా ఉందంటే..ఆర్.కృష్ణయ్య మరో పోటీదారుగా ఉంటారని ఇంటర్నల్‌గా చర్చ జరుగుతోందట.ఆర్.కృష్ణయ్య..బీసీ సంఘం నేతగా మంచి గుర్తింపు ఉన్న లీడర్. మొదట టీడీపీలో చేరి..ఎల్బీనగర్ నుంచి 2014లో ఎమ్మెల్యే అయ్యారు. అప్పుడు అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని ఆర్.కృష్ణయ్యను ముందు పెట్టి ఎన్నికలకు వెళ్లింది టీడీపీ. తర్వాత 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ ఆయనను ఏపీ కోటాలో రాజ్యసభకు పంపారు. కూటమి అధికారంలోకి వచ్చాక..తన రాజ్యసభ సభ్యత్వానికి రిజైన్ చేసి.. ఇప్పుడు మళ్లీ ఏపీ కోటాలో బీజేపీ రాజ్యసభ సభ్యుడు అయ్యారు ఆర్.కృష్ణయ్య. ఇదే ఇప్పుడు తెలంగాణ బీజేపీలో కాక రేపుతోందట.ఆర్.కృష్ణయ్యను ఏపీ నుంచి రాజ్యసభకు పంపడాన్ని అక్కడ బీజేపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం. పార్టీ కోసం కష్టపడిన చాలా మంది నేతలు ఉండగా ఆర్.కృష్ణయ్యకు ఇవ్వడం ఏంటని అంతర్గతంగా అసంతృప్తిని తెలియజేసినట్టు తెలుస్తోంది. రాకరాక అవకాశం వస్తే పార్టీ నేతలకు కాకుండా కనీసం పార్టీ సభ్యత్వం లేని అతనికి ఇవ్వడం ఏంటని.. అది కూడా పొరుగు రాష్ట్రమైన తెలంగాణ వ్యక్తికి ఇవ్వడం ఏంటని ఏపీ బీజేపీ నేతలు మదనపడుతున్నట్లు తెలుస్తోంది. ఇటు తెలంగాణ కాషాయంలోనూ ఆర్.కృష్ణయ్య రాకపై ఆందోళన వ్యక్తం అవుతోందటఏపీ నుంచి ఆర్.కృష్ణయ్యకు రాజ్యసభ సీటు ఇవ్వడం ఏపీలోనే కాదు తెలంగాణలోనూ రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆర్.కృష్ణయ్య వల్ల పార్టీకి ఉపయోగం లేకపోగా గతంలో ఆయన వల్ల పార్టీ తీవ్రంగా నష్ట పోయిందని వాపోతున్నారట నేతలు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ బీసీ సీఎంను ప్రకటిస్తే కనీసం మద్దతు తెలపకపోగా కేసీఆర్‌కు మద్దతిచ్చారని చర్చించుకుంటున్నారు కమలం లీడర్లు. హుజూరాబాద్ ఎన్నికల్లో బీసీ నేత అయిన ఈటల రాజేందర్ పోటీ చేస్తే..ఆయనకు మద్దతు ఇవ్వకుండా అధికార పార్టీకి సపోర్ట్ చేశారని గుర్తు చేస్తున్నారు. అలాంటి నేతను బీజేపీ లోకి తీసుకుని రాజ్యసభ సీటు ఇచ్చే అవసరం ఏమొచ్చిందని చర్చించుకుంటున్నట్టు సమాచారం. బీజేపీ జాతీయ నాయకత్వం బీసీలకే రాజ్యసభ సీటు ఇవ్వాలనుకుంటే అందులోనూ తెలంగాణ వ్యక్తికి ఇవ్వాలనుకుంటే చాలామంది బీజేపీకి చెందిన సీనియర్ నేతలు ఉండగా ఆర్.కృష్ణయ్యను తమ మీద రుద్దడం ఎంటన్న గుసగుసలు పార్టీ ఆఫీస్‌లో వినిపిస్తున్నాయి.తెలంగాణ బీజేపీ నేతలు ఈ స్థాయిలో ఆర్.కృష్ణయ్యపై అసహనం వ్యక్తం చేసేందుకు మరో కారణం కూడా లేకపోలేదు. తెలంగాణలో బీజేపీ బీసీ నాయకత్వానికి ముందు నుంచి ప్రాధాన్యత ఇస్తూ వస్తోంది. బీసీ నేత అయిన లక్ష్మణ్ పార్లమెంటరీ బోర్డు సభ్యుడితో పాటు యూపీ నుంచి రాజ్యసభకు పంపింది బీజేపీ హైకమాండ్. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎంను చేస్తామని కూడా ప్రకటించింది. తెలంగాణ బీజేపీలో బీసీ నేతలుగా ఈటల రాజేందర్, బండి సంజయ్‌ను ఎక్స్‌పోజ్ చేస్తూ వచ్చింది. బీజేపీ గెలిస్తే వీరిలోనే ఒకరు సీఎం అవుతారని కూడా పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు తెలంగాణకే చెందిన ఆర్.కృష్ణయ్యకు ఏపీ నుంచి రాజ్యసభ సీటు ఇచ్చినా డాక్టర్ లక్ష్మణ్ లాగా తెలంగాణలోనే ఆయనను యాక్టీవ్ చేసే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది.ఇప్పుడిదే తెలంగాణ బీజేపీ నేతల్లో ఆందోళన కలిగిస్తుందట. బీసీ నేతగా ఇప్పటికే ఎస్టాబ్లిష్ అయిన ఆర్.కృష్ణయ్య బీజేపీలో యాక్టీవ్ అయితే బీజేపీలోనే బీసీ నేతల స్థానాలకు ఇబ్బంది వస్తుందని ఆందోళన చెందుతున్నట్లు టాక్. దీనికి తోడు ప్రధాని మోదీ తనతో స్వయంగా మాట్లాడారని..తెలంగాణ బీజేపీలో యాక్టీవ్‌గా ఉండాలని కోరారని ఆర్.కృష్ణయ్య సన్నిహితుల దగ్గర చెప్పుకుంటున్నట్టు సమాచారం.

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే తమ నేత సీఎం అవుతారని అందుకే తెలంగాణలో యాక్టీవ్ కావాలని మోదీ సూచించారని ఆర్.కృష్ణయ్య అనుచరులు చెప్పుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఒకే ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆర్.కృష్ణయ్య..రెండుసార్లు వరుసగా రాజ్యసభకు వెళ్లారు. ఇప్పుడు బీసీ కార్డ్‌తో తెలంగాణ బీజేపీలో కాక రేపుతున్నారు. చూడాలి మరి ఆర్.కృష్ణయ్య ఎఫెక్ట్ తెలంగాణ బీజేపీలో ఎంత వరకు ఉంటుందో.

# హైదరాబాద్ లో ఆపరేషన్ రెడ్ ఐ

హైదరాబాద్, డిసెంబర్ 12, అమ్మ గర్భం నుంచి మొదలు పెడితే షాపింగ్ మాల్ లో డ్రెస్సులు మార్చుకునే వరకు.. ఎక్కడ కూడా అమ్మాయిలకు సేఫ్టీ లేకుండా పోతోంది. ఆడపిల్ల అని తెలియగానే అమ్మ గర్భంలోనే చిదిమేస్తున్న ఉదంతాలు.. షాపింగ్ మాల్స్ లో సీక్రెట్ కెమెరాలు పెట్టి అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు తీసే దారుణాలు ఇటీవల కాలంలో పెరిగిపోయాయి. వరుసగా ఫిర్యాదులు రావడంతో పోలీసులు ఈ విషయంపై తీవ్రంగా దృష్టి సారించారు. హైదరాబాద్ మహానగరంలో షాపింగ్ మాల్స్ చాలా ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ వస్తువుల నుంచి మొదలుపెడితే దుస్తుల వరకు కొనుగోలు చేయడానికి చాలామంది మహిళలు వస్తుంటారు. ఇందులో రకరకాల వయసు వాళ్ళు ఉంటారు. దుస్తులు తమకు సరిపోయాయో లేదో చూసుకోవడానికి వారు ట్రయల్స్ రూమ్ కి వెళ్తుంటారు.. అయితే కొన్ని షాపింగ్ మాల్స్ లో ట్రయల్ రూమ్స్ లో దుర్మార్గులు సీక్రెట్ కెమెరాలు ఏర్పాటు చేస్తుంటారు.. అందులోకి వెళ్లి దుస్తులు మార్చుకునే సమయంలో అమ్మాయిలకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను సీక్రెట్ గా రికార్డ్ చేస్తుంటారు. ఆ దృశ్యాలను పెద్దల చిత్రాలు, అశ్లీల దృశ్యాలు ప్రదర్శించే సైట్ లకు విక్రయిస్తుంటారు. దీనివల్ల ఆ మహిళల వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లడమే కాకుండా, వారిపై చెడు అభిప్రాయం కలిగేలా చేస్తుంది. అయితే ఈ తరహా ఘటనలు ఇటీవల కాలంలో పెరిగిపోవడం.. ఫిర్యాదులు కూడా ఎక్కువవడంతో హైదరాబాదు నగర పోలీసులు రంగంలోకి దిగారు. సీక్రెట్ కెమెరాల వ్యవహారానికి చెక్ పెట్టేందుకు “యాంటీ రెడ్ ఐ” ఆపరేషన్ కు శ్రీకారం చుట్టారు.యాంటీ రెడ్ ఐ ఆపరేషన్ ద్వారా హైదరాబాద్ నగర పోలీసులు.. స్టార్ హోటల్స్, లాడ్జిలు, షాపింగ్ మాల్స్, పబ్బులు, హాస్టళ్లు, హాస్పిటళ్లలో ఎక్కడ సీక్రెట్ కెమెరాలు ఉన్నా గుర్తిస్తారు. దీనికోసం ఏకంగా 2000 మంది నేషనల్ సర్వీస్ స్కీమ్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. వీరంతా కూడా షీ టీమ్స్ తో కలిసి డిటెక్టర్ తో తనిఖీలు చేపడతారు. ఈ డిటెక్టర్ బగ్ ను గుర్తిస్తుంది. సీక్రెట్ కెమెరా ఎక్కడ ఏర్పాటు చేసిందో చెప్పేస్తుంది. ఇటీవల గుడివాడలోని ఇంజనీరింగ్ కాలేజీలో అమ్మాయిలు క్యాంపస్ లో సీక్రెట్ కెమెరాలు ఏర్పాటు చేసిన ఉదంతం వెలుగులోకి రావడంతో ఒక్కసారిగా సంచలనం కలిగింది.

# సెకండ్ ఇన్నింగ్స్ లో కవిత...

హైదరాబాద్, డిసెంబర్ 12, కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పాలిటిక్స్ లో మళ్లీ యాక్టివ్ అయ్యారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కొంతకాలం పాటు విశ్రాంతి తీసుకున్నారు. అయితే కొద్దిరోజులుగా మళ్లీ రాజకీయం క్షేత్రంలోకి దిగారు. జాగృతితో పాటు పార్టీ నిరసన కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నారు.రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మళ్లీ యాక్టివ్ అయ్యారు. లిక్కర్ కేసులో చాలా రోజుల పాటు జైల్లో ఉన్న ఆమె? ఆగస్టు నెలలో తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. దాదాపు 160 రోజులకుపైగా జైలు జీవితాన్ని గడిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత? కవిత ఇంటికే పరిమితమయ్యారు. పలు అనారోగ్య సమస్యలు ఉండటంతో చికిత్స తీసుకోవటంతో పాటు విశ్రాంతి తీసుకున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు చెప్పాయి. అయితే ఇటీవలే మళ్లీ కవిత యాక్టివ్ అయ్యారు.తెలంగాణ జాగృతి ఏర్పాటుతో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన కవిత? టీఆర్ఎస్ లో కీలక నేతగా ఎదిగారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి పోటీ చేసి ఎంపీగా విజయం సాధించారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. ఈ పరిణామం ఆమెకే కాదు? బీఆర్ఎస్ పార్టీని కూడా ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆ తర్వాత ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి కవిత విజయం సాధించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు.జైలు నుంచి విడుదలైన తర్వాత కవిత ఏ దిశగా అడుగులు వేస్తారనే చర్చ జోరుగా జరిగింది. నిజానికి అరెస్ట్ కంటే ముందే? కొన్ని అంశాలపై కవిత దృష్టిపెట్టారు. ముఖ్యంగా బీసీ కుల గణన, మహిళ రిజర్వేషన్ అమలు వంటి అంశాలపై పోరాటం చేశారు. ఢిల్లీ వేదికగా కూడా దీక్షలు చేశారు. మరోవైపు లిక్కర్ కేసులో విచారణ వేగవంతమైంది. దీంతో ఈడీ అధికారులు? కవితను హైదరాబాద్ లో అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించిన సంగతి తెలిసిందే.జైలు నుంచి బయటికి వచ్చిన కవిత చాలా రోజుల పాటు ఇంటికే పరిమితమయ్యారు. అయికే కొద్దిరోజులుగా రాజకీయాల్లో యాక్టివ్ గా ఉంటున్నారు. ఉద్యమ సమయంలో ఏర్పాటు జాగృతి సంస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా? జి ల్లా ల



ఎా రీ ౧ా సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే చాలా జిల్లాల నేతలతో భేటీలు పూర్తయ్యాయి. త్వరలోనే జాగృతి కొత్త కమిటీలను కూడా ఏర్పాటు చేయనున్నారు.ఇక బీసీల కుల గణనపై కవిత ప్రధానంగా ఫోకస్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే? పూలే ఫ్రంట్ కూడా ఏర్పాటు చేశారు. అసెంబ్లీలోనూ పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం కులగణనపై డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అయితే బీసీ సంఘాల నేతలతో కలిసి వెళ్లిన కవిత?డెడికేటెడ్ కమిషన్ కు ప్రత్యేకంగా ఓ నివేదికను కూడా సమర్పించారు. బీసీ కుల గణనలో తీసుకోవాల్సిన చర్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు దక్కేలా, విద్య, ఉద్యోగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచేలా సిఫార్సులు చేయాలని కవిత విన్నవించారు.ఇదిలా ఉంటే? ప్రతిరోజు బీసీ సంఘాల నేతలతో కవిత సమావేశం అవుతూ వస్తున్నారు. బీసీల సమస్యలను అడిగి తెలుసుకుంటూ.. భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బీసీల హక్కుల కోసం భవిష్యత్తులో గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేసే దిశగా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లోనూ కవిత పాల్గొంటున్నారు. ఇటీవలే దీక్షా దివాస్ కు హాజరయ్యారు. ఇక ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావును అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించగా? అక్కడికి కూడా కవిత వెళ్లారు. హరీశ్ రావుతో పాటు ఇతర నేతలను పరామర్శించారు. రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేస్తూ విమర్శల దాడిని కూడా పెంచుతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై కూడా కవిత? ఫైర్ అయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సీఎం రేవంత్ రెడ్డికి తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లోని విగ్రహం వద్ద కవిత వినూత్న నిరసన తెలిపారు. హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదని స్పష్టం చేశారు.ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్? కాంగ్రెస్ సర్కార్ పై దూకుడుగానే ముందుకెళ్తోంది. ఓవైపు కేటీఆర్, మరోవైపు హరీశ్ రావు? ప్రభుత్వంపై ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు.

ఈ క్రమంలోనే?. కవిత కూడా రీ ఎంట్రీ ఇవ్వటంతో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీసీల సమస్యలతో పాటు పార్టీపరంగా కూడా కీలక కార్యక్రమాలు చేపట్టే దిశగా కవిత కార్యాచరణ ఉండబోతుందని పలువురు చెబుతున్నారు. తద్వారా బీసీలను ఆకర్షించవచ్చని యోచిస్తున్నారు. ఇదే బీఆర్ఎస్ పార్టీకి కూడా మైలేజ్ పెంచే అవకాశం ఉంటుందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి అంశాల వారీగా కవిత పోరాటం చేస్తారని తెలుస్తోంది..

# కాజీపేట రైల్వే స్టేషన్ చూడతరమా...

వరంగల్, డిసెంబర్ 12, తెలుగు రాష్ట్రాల్లో పలు రైల్వే స్టేషన్ల రూపు రేఖలు మారిపోతున్నాయి.“ అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్” రైల్వే శాఖ? ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించేందుకు అభివృద్ధి పనులు చేపట్టింది. ఇందులో భాగంగా కాజీపేట్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి.రైల్వే ప్రయాణీకులకు సరికొత్త అనుభూతితో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను భారత రైల్వే చేపడుతోంది. ఇందుకోసం “ అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్” ను తీసుకొచ్చింది. ఈ స్కీమ్ లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న కాజీపేట్ రైల్వే స్టేషన్ రూపురేఖలను మార్చేలా మాస్టర్ ప్లాన్ రూపొందించింది. మొత్తం 24.5 కోట్ల రూపాయాలతో కాజీపేట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరగనున్నాయి. అయితే ఇందుకు సంబంధించిన డిజైన్ ఫొటోలను దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసింది.అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో భాగంగా కాజీపేట్ రైల్వే జంక్షన్ స్టేషన్ ను ఆధునాతన స్టేషన్ గా మార్చబోతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. రైల్వే స్టేషన్ ముఖద్వారాల అభివృద్ధి, ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారాలను ఈ స్కీమ్ లో భాగంగా ఏర్పాటు చేయనున్నారు. స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ల్యాండ్ స్కేపింగ్ వంటి వాటిని అభివృద్ధి చేస్తారు. పార్కింగ్ కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు.మరోవైపు యాదాద్రి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయబోతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.దీనికి సంబంధించిన ప్రతిపాదిత డిజైన్‌లపై విడుదల చేసింది. ఆలయం రూపం వచ్చేలా యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. రూ.24.5 కోట్లతో పనులు చేపట్టనున్నారు.రైల్వే స్టేషన్ల అప్ గ్రేడేషన్ ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలో మొత్తం 39 స్టేషన్లను రైల్వేశాఖ గుర్తించింది. వీటిని పూర్తిగా ఆధునీకరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో తెలంగాణ నుంచి 21 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా? స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, స్టేషన్లో స్వచ్ఛత ఉండేలా చూడటం, ప్రయాణికుల వెయిటింగ్ హాల్స్ , టాయిలెట్స్, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఉచిత వై-ఫై సదుపాయాన్ని కల్పిస్తారుఅభివృద్ధి చేసే రైల్వే స్టేషన్లలో స్థానిక ఉత్పత్తులకు సరైన గుర్తింపు కల్పించేందుకు ‘వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్’ షాపులను కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించే వ్యవస్థలు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, స్టేషన్ ముందు, వెనక భాగాల్లో మొక్కల పెంపకం, చిన్న గార్డెన్లు వంటివి ఏర్పాటు చేస్తారు.

# సివిల్స్ లో సత్తా చాటిన అభయ హస్తం అభ్యర్థులు

హైదరాబాద్, డిసెంబర్ 12, యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేశారు.రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్ క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు.తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు.యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ బీజూబఇనీనిశ్రీతినివ.నితిఇ.తిని, బీజూబఇ.ఇనీల.తినిలో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం, ధోల్పూర్ హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ-110069లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.

# భూమికి భూమి కోరుతున్న ఓరుగల్లు రైతులు

వరంగల్, డిసెంబర్ 12, వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు భూ సేకరణ ప్రక్రియ ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. ఇప్పటికే ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు అవసరమైన 253 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం రూ.205 కోట్లు విడుదల చేస్తూ నవంబర్ 17న ఉత్తర్వులు జారీ చేయగా.. రైతులు భూమి కావాలని పట్టుబడుతున్నారు.వరంగల్ విమానాశ్రయ వ్యవహారం మొదటికొచ్చింది. భూమికి భూమి పరిహారం కావాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ మార్కెట్ రేట్ ప్రకారం నామ్ కే వాస్తే అన్నట్టుగా పరిహారం ఇచ్చి భూములు లాక్కునే ప్రయత్నాల్లో ఉందని మండిపడుతున్నారు. ఈ మేరకు ఇదే విషయమై మంగళవారం వరంగల్ ఆర్డీవో ను కలిసిన కొందరు రైతులు.. భూమికి భూమి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. లేదంటే తాము ఎయిర్ పోర్టు పునరుద్ధరణ కోసం తమ జీవనాధారమైన సాగు భూములను వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దీంతో వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు భూ సమస్య మళ్లీ మొదటికి వచ్చినట్లయింది.మామునూరు విమానాశ్రయానికి గతంలో మొత్తంగా 1,875 ఎకరాల స్థలం ఉండేది. ఈ స్థలంలో 6.6 కి.మీ రన్ వే, పైలట్, సిబ్బంది క్వార్టర్స్, పైలట్ శిక్షణ కేంద్రం, ఒకటి కన్నా ఎక్కువ టెర్మినల్లు ఉండేవి. కానీ విమానాశ్రయానికి చెందిన 468 ఎకరాల భూమిలో మామునూరు టీజీఎస్పీ ఫోర్త్ బెటాలియన్, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.మరో 700 ఎకరాల్లో ప్రభుత్వ డెయిరీ ఫాం నిర్మించారు. దీంతో మిగిలిన స్థలం చుట్టూ రక్షణగా ఇటీవల ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ప్రహరీ నిర్మించారు. ఇక మిగిలిన దాంట్లో విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి 943.14 ఎకరాల భూమి అవసరం కాగా ప్రస్తుతం 696.14 ఎకరాల భూమి మాత్రమే అందుబాటులో ఉంది. ఇక ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు అదనంగా 253 ఎకరాల భూమి కావాలని అధికారులు గతంలోనే గుర్తించారు.ఈ మేరకు గుంటూరుపల్లి, నక్కలపల్లి, గాడిపల్లి గ్రామాల శివారులో భూమిని సేకరించేందుకు అప్పట్లోనే సన్నాహాలు చేశారు. కానీ గత బీఆర్ఎస్ సర్కారు దాదాపు పదేళ్ల పాటు నాన్చుతూ రాగా.. ఆ సమస్య అలాగే ఉండిపోయింది. ఫలితంగా మామునూరు ఎయిర్ పోర్టు కాగితాలకే పరిమితం అయింది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మామునూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు ఒక అడుగు ముందుకు వేసింది. ఈ మేరకు భూసేకరణ ప్రక్రియ చేపట్టాల్సిందిగా ఆఫీసర్లకు ఆదేశాలు ఇచ్చింది. కానీ ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు కావాల్సిన భూమిలో నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన వ్యవసాయం, అసైన్డ్ భూములు, లే అవుట్ ప్లాట్లు, 13 నివాస గృహాలున్నాయి.దీంతో ప్రభుత్వం భూ సేకరణ ప్రక్రియలో భాగంగా కొద్దిరోజుల కిందట జిల్లా మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, తదితర నేతలు, ఆఫీసర్లతో కలిసి నవంబర్ 7వ తేదీన ఆ మూడు గ్రామాల రైతులు, ప్రజలతో సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా తమకు భూమికి బదులు భూమి ఇవ్వాల్సిందేనని అక్కడి రైతులు ముక్త కంఠంతో స్పష్టం చేశారు.దీంతో భూ నిర్వాసితులకు తగిన న్యాయం చేస్తామని మంత్రి కొండా సురేఖ, ఇతర నేతలు వారికి హామీ ఇచ్చారు. కానీ ఆ తర్వాత భూముకి భూమి ఇవ్వాల్సిన ప్రభుత్వం భూ సేకరణ కోసం నవంబర్ 17న 205 కోట్లు రిలీజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో అక్కడి రైతులు గందరగోళంలో పడ్డారు.వాస్తవానికి ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు కొంతమంది రైతులు మాత్రమే భూములకు బదులు పరిహారం తీసుకునేందుకు అంగీకారం తెలిపినట్లు తెలిసింది. మెజారిటీ రైతులు మాత్రం పరిహారానికి ఒప్పుకోక, వాళ్లంతా భూమికి భూమి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

ఈ మేరకు భూసేకరణను ఫండ్స్ రిలీజ్ చేసినప్పటి నుంచి ఆఫీసర్ల చుట్టూ తిరుగుతున్నారు. కాగా తమ భూములు ఎకరానికి ఐదారు కోట్లు పలుకుతున్నాయని, కానీ ప్రభుత్వ మార్కెట్ వాల్యూ నాలుగైదు లక్షలు మాత్రమే ఉందని అక్కడి రైతులు చెబుతున్నారు.ఆ రేటు ప్రకారం ప్రభుత్వం పరిహారాన్ని ఆరు రెట్లు పెంచి ఎకరానికి 24 లక్షల కంటే ఎక్కువ ఇచ్చే అవకాశం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదారు కోట్లు పలికే భూమికి 24 లక్షలు ఇస్తామంటే తాము భూములు వదులుకునే ప్రసక్తే లేదని అన్నదాతలు స్పష్టం చేస్తున్నారు. గతంలో సెంట్రల్ జైల్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చారని, కనీసం ఆ భూమినైనా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

.భూమికి బదులు భూమి ఇవ్వకుంటే తాము సాగు చేసుకుంటున్న ల్యాండ్స్ ను వదులుకునే ప్రసక్తే లేదని తేల్చి చెబుతున్నారు. అలా కాదని బలవంతంగా భూములు తీసుకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. దీంతో మామునూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు ఇన్నాళ్లుగా సవాల్ గా మారిన భూ సమస్యే మళ్లీ తిరగబడినట్లైంది. ఇప్పటికే ఎయిర్ పోర్టు పునరుద్ధరణను పూర్తి చేస్తామని చెప్పుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరి ఈ భూసేకరణ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

## మంగపేటకు పులి...

వరంగల్, డిసెంబర్ 12, ప్రస్తుతం శీతాకాలం.. అడవులు ఆకు రాల్చుతున్నాయి. క్రూర మృగాలకు ఆహారం లభించడం లేదు. పైగా అవి సంక్రమణ దశలో ఉండడంతో పులులు బయటికి వస్తున్నాయి. జనసంచారం ఉన్న ప్రాంతాల మీద పడుతున్నాయి. మనుషుల మీద దాడులు చేస్తున్నాయి. పశు సంపదపై పడి ప్రాణాలు తీస్తున్నాయి. తమ ఆకలి తీర్చుకుంటున్నాయి. ఇదే సమయంలో తమకు సరైన జోడి కోసం వెతుక్కుంటున్నాయి. ఇటీవల మహారాష్ట్ర లోని తడోబా ప్రాంతం నుంచి పులులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయి. ఆదిలాబాద్ జిల్లాలో ప్రవేశించాయి. ఈ సందర్భంగా ఒక మేకల కాపరిపై దాడి చేసేందుకు ఓ పులి యత్నించింది. అతడు గట్టిగా కేకలు వేయడంతో పారిపోయింది. ఇంక మరో ఘటనలో ఓ వ్యక్తిని పులి గాయపరిచింది. ఇంకో చోట చంపేసింది. మరో ప్రాంతంలో ఓ వ్యక్తిని చంపడానికి పులి ప్రయత్నించగా.. అతడి భార్య చాకచక్యంగా పులి బారి నుంచి కాపాడింది. ఈ సంఘటనలు మర్చిపోకముందే తెలంగాణ రాష్ట్రంలో పులి సంచారం కలకాలం సృష్టిస్తోంది.తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా వెంకటాపురం గోదావరి సరిహద్దుల్లో కొద్దిరోజులుగా పోలీస్ సంచరిస్తోంది. సమీప ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఈ ప్రాంతంలో ఇటీవల విస్తారంగా మిరప తోటలు సాగు చేశారు. అవి పూత, కాత దశలో ఉన్నాయి. అత్యంత ఏపుగా పెరిగాయి. ఈ క్రమంలో పులి ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు గాని.. ఈ ప్రాంతంలో సంచరిస్తోంది. ఇటీవల ఈ ప్రాంతానికి చెందిన ఓ రైతు తన మిరప పొలానికి నీరు పెట్టడానికి ఉదయాన్నే వెళ్ళాడు. ఆ సమయంలో ఆ పులి అతడి మిరప తోట నుంచి బయటికి వెళ్లడం కనిపించింది. దీంతో అతడు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు. రంగంలోకి దిగిన అటవీశాఖ అధికారులు గోదావరి సమీప ప్రాంతాల్లోని మిరప తోటలకు చేరుకున్నారు. అక్కడ పులి అడుగుజాడలను గుర్తించారు. అయితే పులి నడిచిన విధానాన్ని బట్టి అది మంగపేట వైపు వెళ్ళిందని తెలుస్తోంది. ఇదే క్రమంలో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.. మంగపేట కూడా పూర్తి దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న మండలం. ఇది ములుగు ప్రాంతానికి సమీపంలోనే ఉంటుంది. ఇక్కడ కూడా క్రూరమృగాలు సంచరిస్తుంటాయి. పులి ఇటు వైపు వచ్చిందన్న సమాచారంతో మంగపేట ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. బయటికి వెళ్లాలంటే వణికి పోతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో జోరుగా మిరప తోటలో కలుపుతీత పనులు, మిరపకాయలు కోసే పనులు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పులి సంచారం వార్తలు రావడంతో రైతుల్లో కలవరం మొదలైంది. ఒంటరిగా కాకుండా గుంపుగానే వెళ్తున్నారు.

## ఇంటి వద్దకు పౌర సేవలు


నల్గొండ, డిసెంబర్ 12, తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెప్పింది. పౌరసేవలను మరింత సులభతరం చేయనుంది. సరికొత్త మొబైల్ యాప్ ను అందుబాటులోకి తేనుంది. దీని ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది. ఈ యాప్‌తో ఇంటి వద్దే పౌర సేవలు అందనున్నాయి.తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్‌లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది.మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హోటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు.ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్టు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది.ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయని అధికారులు వివరిస్తున్నారు.

## నేటికి భారత పార్లమెంటుపై ఇస్లామిక్ ఉగ్రవాదులు చేసిన దాడి కి 23ఏళ్ళు -అమరులైన జవాన్లకు ఘన నివాళులు

2001 డిసెంబర్ 13 న సాయుధ ఇస్లామిక్ ఉగ్రవాదులు భారత పార్లమెంటు పై దాడి చేసారు. ఈ ఉగ్రవాదులు లష్కర్-ఎ-తోయిబా, జైష్-ఎ-మొహమ్మద్ సంస్థలకు చెందినవారు. భద్రతా దళాలు వీరిని సమర్థవంతంగా ఎదుర్కొని, దాడిలో పాల్గొన్న మొత్తం ఐదుగురు ఉగ్రవాదుల్నీ హతమార్చారు. ఉగ్రవాదుల దాడిలో ఐదుగురు ఢిల్లీ పోలీసు సిబ్బంది, ఒక సీఆర్‌పీఎఫ్ మహిళతో పాటు, ఇద్దరు పార్లమెంటు భద్రతా సిబ్బంది, ఒక తోటమాలి - మొత్తం తొమ్మిది మంది అమరులయ్యారు. ఈ దాడికి కీలక పాత్ర పోషించిన ఉగ్రవాది అఫ్జల్ మహ్మద్‌కు భారత సుప్రీం కోర్టు ఉరిశిక్షను విధించింది. ఈ దాడితో భారత పాక్ సంబంధాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమై, 2001-02 నాటి సైనిక మోహరింపుకు దారితీసింది.

# రాజమండ్రి - ఢిల్లీకి విమాన సర్వీసులు ప్రారంభం


రాజమండ్రిలో మధురపూడి విమానాశ్రయం నుంచి ఢిల్లీకి గురువారం నుండి విమాన సర్వీసులు ప్రారంభం అయ్యాయి ఈ సర్వీస్ లను కేంద్ర విమానాలు శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు.. 6ఇ 364 ఇండిగో విమాన సర్వీసు నేటి నుంచి రోజూ రాకపోకలు సాగించనుంది. ఈవిమానం ఉదయం 6.30గం.కు ఢిల్లీ నుంచి మధురపూడికి, ఇక్కడి నుంచి ఉదయం 9.30గం.లకు ఢిల్లీకి బయలుదేరుతుందని అధికారులు చెప్పారు. ఇప్పటికే రాజమండ్రి నుంచి ముంబైకి విమాన సర్వీసులు ప్రారంభం కాగా, తాజా సర్వీసుతో ఉభయ గోదావరి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు...ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేల రెడ్డి వాసు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జ్యోతుల నెహ్రూ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు..



## బైక్ లారి ఢీకొని ఇద్దరు మృతి


నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం రేవల్లి స్టేజ్ సమీపంలో బుధవారం రాత్రి జడ్చర్ల కోదాడ జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం, ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్ ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన (రాంప్రకాష్, లవకుష్) కార్మికులుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య..




శ్రీకాకుళం: శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో ఇంజినీరింగ్ విద్యార్థి ప్రవీణ్ నాయక్ ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం అర్ధరాత్రి ప్రవీణ్ హాస్టల్ భవనం మూడో అంతస్తు నుంచి కిందకు దూకాడు. తీవ్రగాయాలు కావడంతో శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రవీణ్ నాయక్ మృతి చెందాడు. మృతుడిని ప్రకాశం జిల్లా వాసిగా గుర్తించారు..

## వైకాపాకు గుడ్ బై చెప్పిన అవంతి శ్రీనివాస్



విశాఖపట్నం వైఎస్సార్సీపీ ముఖ్యనేత, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. వైసీపీకి , పార్టీ సభ్యత్వానికి, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త పదవికి అవంతి రాజీనామా చేశారు.రాజకీయాలతో కుటుంబానికి కూడా దూరంగానే ఉన్నానని... వ్యక్తిగత కారణాల దృష్ట్యా రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉంటానని.. ఎవరి మీద విమర్శలు చేయాల్సిన అవసరం లేదన్నారు.ప్రజలకు అనేక పథకాలు ఇచ్చినప్పటికీ, అభివృద్ధి చేసినప్పటికీ ఎందుకు ఇలా జరిగిందనేది విశ్లేషణ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానికంగా ఉన్న వారిని కాకుండా పైన ఉన్న వారిని చూసి నిర్ణయం తీసుకున్నారని భావిస్తున్నట్లు వ్యాఖ్యలు చేశారు. ఏ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం పాటు సమయం ఇవ్వాలని,ఆరు నెలల నుంచి ఆందోళన.. నిరసనలు అంటే, కార్యకర్తలు, నేతలు ఇబ్బంది పడతారని,వైసీపీ హయాంలో కార్యకర్తలు, నేతలు ఇబ్బందులు పడ్డారని,అంతా వాలంటీర్లే నడిపించారని,కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వకుండా ఇప్పుడు నేతలందరిని ఒకేసారి రోడ్డు ఎక్కండి అంటే ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.బ్రిటిష్ వారు అక్కడ నిర్ణయాలు తీసుకుని ఇక్కడ ఇంప్లిమెంట్ చేసే విధంగా, అక్కడ నిర్ణయాలు తీసుకుని ఇక్కడ ధర్నాలు చేయమనడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న మాట నిజమన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణలో స్థిరమైన ప్రభుత్వం ఉంది కాబట్టి అభివృద్ధి చెందిందని... మన రాష్ట్రం అభివృద్ధి చెందలేకపోయిందన్నారు.

## సినిమాను తలపించే క్రైమ్ కథ

తన కూతురు పట్ల అసభ్యంగా ప్రవర్తించిన బంధువును కువైట్ నుంచి వచ్చి చంపిన తండ్రి శనివారం కువైట్ నుండి వచ్చి హత్య.. తిరిగి కువైట్ వెళ్లిపోయిన అతడు బుధవారం వీడియో విడుదల చేయడంతో వెలుగులోకి వచ్చిన ఉదంతం.అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె మండలం కొత్తమంగంపేటలో దివ్యాంగుడైన గుట్ట ఆంజనేయులు (59) దారుణ హత్యకు గురయ్యారు.పోలీసులు అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అయితే కొత్త మంగంపేటకు చెందిన చంద్రకళ, ఆమె భర్త ఆంజనేయప్రసాద్ కువైట్లో ఉంటున్నారు. దీంతో తమ కుమార్తె(12)ను ఊళ్లో ఉంటున్న చెల్లెలు లక్ష్మి, వెంకటరమణ దంపతుల వద్ద ఉంచారు. ఇటీవల వెంకటరమణ తండ్రి ఆంజనేయులు మనవరాలి వరసయ్యే ఆ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు.

ఆ విషయాన్ని బాలిక తన తల్లి చంద్రకళకు ఫోన్ చేసి తెలిపింది. ఆమె వెంటనే చెల్లెలు లక్ష్మికి ఫోన్ చేసి అడగ్గా, ఆమె సరిగా స్పందించలేదు. ఆందోళనతో చంద్రకళ కువైట్ నుంచి వచ్చి ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసింది.పోలీసులు నిందితుడు ఆంజనేయులును పిలిపించి మందలించి వదిలేశారు. ఆమె ఈ విషయాన్ని భర్త ఆంజనేయ ప్రసాద్‌కు చెప్పింది.తీవ్ర ఆవేదనకు గురైన అతడు ఆడపిల్లపై అసభ్యకరంగా ప్రవర్తించినా పోలీసులు పట్టించుకోకపోవడం ఏమిటని ఆవేదన చెందాడు.కువైట్ నుంచి వచ్చి శనివారం ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న ఆంజనేయులు తలపై ఇనుప రాడ్డుతో మోది హత్య చేసి వెంటనే కువైట్ వెళ్లిపోయాడు.అనంతరం ఈ విషయాన్ని వివరిస్తూ సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్టు చేశాడు. ఆడ బిడ్డ తండ్రిగా తాను చేసింది న్యాయమేనని.. పోలీసులకు లొంగిపోతానని వెల్లడించాడు.

## తిరుమలలో భారీ వర్షం

తిరుమల గురువారం ఉదయం తిరుమలలో భారీ వర్షం కురిసింది. దాంతో భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. దానికి తోడు చలి తీవ్రత పెరిగింది. ఘాట్ రోడ్డులలో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచించారు. కొండచరియలు విరిగేపడే ప్రమాదం ఉండడంతో అధికారులు, సిబ్బంది అప్రమత్తం అయ్యారు. పాపవినాశనం, శ్రీవారి పాదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేసారు. గోగర్భం, పాపవినాశనం పూర్తిగా నిండిపోయాయి.

## సినిమా



# రూమర్స్‌పై సాయిపల్లవి ఫైర్..



ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ సాయిపల్లవి ఓ మీడియాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై రూమర్స్ ప్రచారం చేస్తే.. లీగల్ యాక్షన్ ఎదుర్కోవాల్సి వస్తుందని వార్నింగ్ కూడా ఇచ్చారు. అయితే, ఇంతలా సాయిపల్లవి ఆగ్రహం వ్యక్త చేసేలా.. అసలు ఆమెపై ఏం రూమర్స్ వచ్చాయంటే.. ప్రస్తుతం బాలీవుడ్ లో రణ్ బీర్ కపూర్, సాయిపల్లవి కాంబినేషన్ లో రామాయణం తెరకెక్కుతోంది. ఇందులో సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తున్నారు. అయిత, ఈ సినిమా కోసం సాయిపల్లవి మాంసాహారం మానేశారంటూ రూమర్స్ వచ్చాయి. అంతేకాదు.. విదేశాలకు వెళ్లేటప్పుడు వంట వాళ్లను ఆమె తన వెంట తీసుకెళ్తారంటూ ఇటీవల ఓ మీడియా సంస్థ కథనాన్ని రాసుకొచ్చింది. దీనిపై సాయిపల్లవి స్పందిస్తూ.. ఇలాంటి చెత్త వార్తలు ఆపకుంటే లీగల్ యాక్షన్ తీసుకుంటానని హెచ్చరించారు. తాజాగా ఎక్స్ లో ఆమె పోస్ట్ పెట్టారు. “నాపై చాలా సార్లు రూమర్స్ వచ్చాయి. దాదాపు ప్రతిసారీ నేను మౌనంగానే ఉన్నాను. ఎందుకంటే నిజమేదో దేవునికి తెలుసు. కానీ, నేను మౌనంగా ఉన్నాని.. నాపై రూమర్స్ వస్తూనే ఉన్నాయి. ఇక, ప్రతిస్పందించాల్సిన సమయం వచ్చింది. ఇకపై, ముఖ్యంగా నా సినిమాల విడుదలలు, ప్రకటనలు, నా కెరీర్‌లో విషయంతో నిరాధారమైన వార్తలు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు.. అది ఎంత పెద్ద మీడియా సంస్థ అయినా చట్టపరంగా చర్యలు ఎదర్కొవాల్సి వస్తుంది” అంటూ సాయిపల్లవి వార్నింగ్ ఇచ్చారు.

## అదే మా నాన్న చేసిన తప్పు



సినీ నటుడు మోహన్ బాబుకు హైకోర్టులో ఊరట లభించింది. మోహన్ బాబుకు పోలీసులు జారీ చేసిన నోటీ లపై హైకోర్టు స్టే ఇచ్చింది. మోహన్ బాబు, మంచు మనోజ్ పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ క్రమంలో ఇరువురికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. రాచకొండ పోలీసులు తనకు ఇచ్చిన నోటీసులపై స్టే ఇవ్వాలని కోరుతూ మోహన్‌బాబు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం రాచకొండ పోలీసులు జారీ చేసిన నోటీసులపై స్టే ఇచ్చింది. అలాగే, పోలీసుల ముందు విచారణకు హాజరయ్యేందుకు ఈ నెల 24వ తేదీ వరకు మినహాయింపు ఇచ్చింది. జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారిం ంది. తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. సోమవారం సాయంత్రం జర్నలిస్ట్‌పై దాడి కేసులో మోహన్ బాబుపై మరో క్రిమినల్ కేసు నమోదైందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వ్యవహారంలో పోలీసుల నోటీసులు అందుకున్న మంచు మనోజ్ బుధవారం విచారణకు హాజరయ్యారని కోర్టుకు తెలిపారు.

# హైకోర్టును ఆశ్రయించిన హీరో అల్లు అర్జున్



హీరో అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 4న సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందారు. ఈ ఘటనతో ఆయనతో పాటు థియేటర్ యాజమాన్యంపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 4న పుష్ప-2 బెనిఫిట్ షోను చూసేందుకు వచ్చిన అభిమానులతో ఆర్‌టిసి క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్ వద్ద రాత్రి తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఓ మహిళ మరణించారు. బెనిఫిట్ షో కోసం హీరో అల్లు అర్జున్ రావడంతో తమ స్టార్ హీరోను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. దీంతో అక్కడ ఒక్కసారిగా తొక్కిసలాట చోటుచేసుకోవడంతో, పరిస్థితిని కట్టడి చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేసి అభిమానులను చెదరగొట్టారు. పోలీసులు ఒక్కసారిగా అందరిని చెదరగొట్టే సమయంలో తొక్కిసలాట జరగడంతో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి అనే మహిళతో పాటు ఆమె కుమారుడు కింద పడిపోయారు. జనాల కాళ్ల మధ్య నలిగిపోయారు. వారిద్దరికి తీవ్రగాయాలు కావడంతో సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే అక్కడ జనాలను క్లియర్ చేసి తల్లీకుమారులను పోలీసులు పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. దగ్గర్లో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తల్లి మృతి చెందగా ఆమె కుమారుడి పరిస్థితి విషమంగా ఉండడంతో కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. సంధ్య థియేటర్‌కు అల్లు అర్జున్ వస్తున్నట్లు నిర్వాహకులు చెప్పకపోవడం, తగినంత మంది ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోకపోవడం దీనికి తోడు బన్నీ టీమ్ కూడా తమకు సమాచారం ఇవ్వలేదని హీరో అల్లు అర్జున్, థియేటర్ యాజమాన్యంపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా అతను తనపై కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు.

## అఖండ 2 రిలీజ్ ఎప్పుడంటే?



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందుతున్న 4వ చిత్రం ‘అఖండ 2: తాండవం’. ఇది వారి మునుపటి బ్లాక్‌బస్టర్ ‘అఖండ’కు సీక్వెల్. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఘనంగా ఈ సినిమా ప్రారంభమైంది. బాలకృష్ణ ప్రారంభం రోజునే జాయిన్ కావడంతో ‘అఖండ 2’ రెగ్యులర్ షూటింగ్ కూడా స్టార్ట్ అయ్యింది. బోయపాటి తనదైన స్టయిల్‌లో బ్రెత్ టేకింగ్ ఫైట్ సీక్వెన్స్‌తో షూటింగ్‌ని ఆరంభించారు. స్టంట్ మాస్టర్లు రామ్-లక్ష్మణ్ ఈ ఫైట్ సీక్వెన్స్‌ని సూపర్ వైజ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆర్‌ఎఫ్‌సీలో చిత్రీకరణ జరుగుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ లాంచింగ్ ఈవెంట్ నుంచి గ్రిప్పింగ్ మూమెంట్‌ను ప్రజెంట్ చేస్తూ ఒక వీడియోను రిలీజ్ చేశారు. ‘ఈ నేల అసురుడిది కాదు రా ఈశ్వరుడిది పరమేశ్వరుడిది కాదని తాకితే జరిగేది తాండవం అఖండ తాండవం..’ అంటూ బాలకృష్ణ చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ అందరిలోనూ విపరీతమైన క్రేజ్‌ని క్రియేట్ చేసింది. తమన్ కంపోజ్ చేసిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ద్వారా సీన్ ఇంటెన్సీటి మరింత పెంచింది. మ్యూజిక్ ఎడిషినల్ ఎనర్జీ, ఎగ్జైట్‌మెంట్‌ని యాడ్ చేసింది. వచ్చే ఏడాది దసరా కానుకా సెప్టెంబర్ 25న సినిమా విడుదలవుతుందని వీడియో ద్వారా మేకర్స్ రివీల్ చేశారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: తమన్ ఎస్, డీవోపీ: సి. రాంప్రసాద్, సంతోష్, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు.

# అర్థవంతమైన పాత్ర చేశా

హీరో అల్లరి నరేష్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘బచ్చల మల్లి’. సుబ్బు మంగాదేవి దర్శకుడు. ‘సామజవరగమన, ఊరు పేరు భైరవకోన’ బ్లాక్‌బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. క్రిస్మస్ సందర్భంగా ఈ నెల 20న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అమృత అయ్యర్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. ‘హనుమాన్’ చిత్రీకరణ సమయంలో ఈ కథ విన్నాను. స్క్రిప్ట్, క్యారెక్టర్ చాలా నచ్చింది. ఈ కథలో నా క్యారెక్టర్‌కి చాలా ఇంపార్టెన్స్ ఉంది. మొదటి నుంచి మీనింగ్ ఫుల్ క్యారెక్టర్స్ చేయాలనేదే నా ఆలోచన. ఇందులో కూడా అలాంటి పాత్ర చేయటం హ్యాపీగా అనిపించింది. చాలా మంచి ఎమోషన్స్, కంటెంట్ ఉన్న సినిమా ఇది. 80ల బ్యాక్‌డ్రాప్‌లో జరిగే కథ ఇది. టౌన్ అమ్మాయి అయినప్పటికీ సిటీ కల్చర్ ఉన్న లుక్‌లో కనిపిస్తాను. తను చాలా సెన్సిటీవ్, వెరీ ఎమోషనల్. ఫ్యామిలీకి చాలా ఇంపార్టెన్స్ ఇచ్చే అమ్మాయి. ఇందులో నాకు, హీరో నరేష్ మధ్య మంచి ఎమోషనల్ సీన్స్ ఉన్నాయి. ఇప్పటివరకూ నేను చేసిన క్యారెక్టర్స్‌కి డిఫరెంట్‌గా ఉండే పాత్ర చేశా. నరేష్ అద్భుతమైన యాక్టర్. ఎలాంటి భావోద్వేగాన్ని అయినా సరే పండించగలరు. ఆయనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్‌పీరియన్స్. దర్శకుడు సుబ్బు చాలా క్లియర్ విజన్ ఉన్న డైరెక్టర్. చాలా ఫోకస్డ్‌గా ఉంటారు. ఎమోషన్స్‌ని చాలా అద్భుతంగా తీశారు. ‘సీతారామం’ ఫేం విశాల్ చంద్రశేఖర్ అందించిన పాటలన్నీ సూపర్‌హిట్ అయ్యాయి. సినిమా రిలీజ్ తర్వాత ఈ పాటలు మరింతగా కనెక్ట్ అవుతాయి. నిర్మాత రాజేష్ దండా ప్రొడక్షన్‌లో వర్క్ చేయడం చాలా హ్యాపీగా ఉంది.



# మరోసారి నాగచైతన్యకు జోడీగా పూజా హెగ్డే..



స్టార్ బ్యూటీ పూజాహెగ్డే బాలీవుడ్‌కు వెళ్లి తిరిగివచ్చి సౌత్‌లో మళ్లీ బిజీ అవుతోంది. ప్రస్తుతం తెలుగులో నాగచైతన్యతో ఓ సినిమాకి సైన్ చేసింది ఈ భామ. కోలీవుడ్‌లో సూర్య 44వ చిత్రంలోనూ ఈ అమ్మడే హీరోయిన్. దళపతి విజయ్ 69వ చిత్రంలో సైతం పూజానే హీరోయిన్. ఇవి చేతిలో అధికారికంగా ఉన్న ప్రాజెక్ట్ లు. అనధికారంగా ఇంకా మూడు నాలుగు సినిమాలను ఈ బ్యూటీ ఓకే చేసినట్లు సమాచారం. అయితే తన మనసుకు దగ్గరైన పాత్ర ఏది అంటే సూర్య 44వ చిత్రం అంటోంది. ఈ సినిమా గురించి ఆమె మాట్లాడుతూ “ప్రేమ, యుద్ధం, నవ్వు చుట్టూ తిరిగే కథ ఇది. ఈ కథకు నా పాత్ర వెన్నుముక. ఇంత ప్రాధాన్యత ఉన్న పాత్ర దక్కడం నిజంగా నా అదృష్టం అనే చెప్పాలి” అని పేర్కొంది. ఇక సూర్య 44వ చిత్రాన్ని కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కిస్తున్నాడు.

## ‘దండోరా’ మొదలైంది

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం ‘కలర్ ఫోటో’, ‘బెదురులంక 2012’ వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించి, అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని మరో సినిమాకు శ్రీకారం చుట్టారు. ఈ నిర్మాణ సంస్థలో ‘దండోరా’ సినిమా రూపొందనుంది. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కబోతున్న ఈ మూవీ బుధవారం రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలను లాంఛనంగా పూర్తి చేసుకుంది. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత సాహు గారపాటి క్లాప్ కొట్టగా, ‘బేబీ’ నిర్మాత ఎస్‌కేఎన్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ గౌరవ దర్శకత్వం వహించారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో ‘దండోరా’ సినిమాను రూపొందించనున్నారు. మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమా తెరకెక్కనుంది.



# క్రీడలు



## అగ్రస్థానానికి బ్రూక్



అంతర్జాతీయ క్రికెట్ మడలి (ఐసిసి) బుధవారం ప్రకటించిన తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ యువ సంచలనం హ్యారీ బ్రూక్ బ్యాటింగ్ విభాగంలో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో ఇప్పటి వరకు టాప్‌లో ఉన్న ఇంగ్లండ్‌కే చెందిన సీనియర్ ఆటగాడు జో రూట్‌ను రెండో స్థానానికి నెట్టాడు. కొంతకాలంగా బ్రూక్ అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగి పోతున్న సంగతి తెలిసిందే. వరుస సెంచరీలతో ప్రపంచ క్రికెట్‌లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. దీని ప్రభావం అతని ర్యాంకింగ్స్‌పై కూడా పడింది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో బ్రూక్ ఆకాశమే హద్దుగా చెలరేగి పోతున్నాడు. దీంతో బ్రూక్ తాజా ర్యాంకింగ్స్‌లో 898 రేటింగ్ పాయింట్లతో టాప్ ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. జో రూట్ రెండో ర్యాంక్‌కు పడిపోయాడు. ఇక న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ మూడో ర్యాంక్‌ను నిలబెట్టుకున్నాడు. భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన నాలుగో ర్యాంక్‌ను కాపాడుకున్నాడు. మరోవైపు ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ టాప్10లో చోటు సంపాదించాడు. భారత్‌తో జరిగిన రెండో టెస్టులో హెడ్ చిరస్మరణీయ సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. దీంతో హెడ్ ఐదు ర్యాంక్‌లను మెరుగుపరుచుకుని ఐదో ర్యాంక్‌ను దక్కించుకున్నాడు. శ్రీలంక బ్యాటర్ కమిందు మెండిస్ ఆరో ర్యాంక్‌కు చేరాడు. సౌతాఫ్రికా కెప్టెన్ తెంబ బవుమా మూడు ర్యాంక్‌లు ఎగబాకి ఏడో స్థానంలో నిలిచాడు. భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ మూడు ర్యాంక్‌లు కోల్పోయి 9వ స్థానంలో నిలిచాడు. శుభ్‌మన్ గిల్ ఒక ర్యాంక్ పడిపోయి 17వ స్థానాన్ని దక్కించుకున్నాడు. భారత సీనియర్ ఆటగాడు తాజా ర్యాంకింగ్స్‌లో ఆరు స్థానాలు కోల్పోయి 20వ ర్యాంక్‌తో సరిపెట్టుకున్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టాప్30 నుంచి వైదొలిగాడు. రోహిత్ ఐదు ర్యాంక్‌లు కోల్పోయి 31వ ర్యాంక్‌లో నిలిచాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా టాప్ ర్యాంక్‌ను కాపాడుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో బుమ్రా 890 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్‌గవాస్కర్ సిరీస్‌లో బుమ్రా నిలకడైన బౌలింగ్‌ను కనబరుస్తున్న సంగతి తెలిసిందే. దీంతో అతని టాప్ ర్యాంక్‌కు ఢోకా లేకుండా పోయింది. సౌతాఫ్రికా స్పీడ్‌స్టర్ కగిసో రబాడ రెండో, జోష్ హాజిల్‌వుడ్ (ఆస్ట్రేలియా) మూడో, ఆసీస్ కెప్టెన్ కమిన్స్ నాలుగో నాలుగో ర్యాంక్‌లో నిలిచారు. భారత సీనియర్ స్పిన్నర్ అశ్విన్ ఒక ర్యాంక్ కోల్పోయి ఐదో స్థానంలో నిలిచాడు. రవీంద్ర జడేజా ఆరో ర్యాంక్‌ను నిలబెట్టుకున్నాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అశ్విన్ మూడో స్థానాన్ని కాపాడుకున్నాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై కొత్త ట్విస్ట్..



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పై ఇప్పటివరకు ఎలాంటి షెడ్యూల్ నిఐసీసీ విడుదల చేయలేదు. ఓ వైపు పాకిస్తాన్ లో పర్యటించేందుకు భద్రతా కారణాల రిత్యా భారత్ ససేమిరా అంటుంటే.. భారత్ లో పర్యటించాల్సి వచ్చినప్పుడు మాకు కూడా ప్రత్యేక వెసులుబాటు ఇస్తారా అంటూ పాక్ ప్రశ్నిస్తోంది. ఇప్పుడీ మొత్తం పరిస్థితిని మేనేజ్ చేయలేక అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఇబ్బందుల్లో పడింది. దుబాయ్ లో మ్యాచ్ వేదికను ఏర్పాటు చేసేలా హైబ్రిడ్ మోడల్ ను అమలు చేయాలంటూ కొనసాగుతున్న ప్రతిపాదనపైనా ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోవలేదు. ఈ నేపథ్యంలో ఈ నెలలో జరగాల్సి ఉన్న ఐసీసీ మీటింగ్ ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, అనుకోని కారణాల వల్ల ఈ మీటింగ్ ను కూడా పోస్ట్ పోన్ చేయాల్సి వస్తున్నట్టు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈ ట్రోఫీ నిర్వహణలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నట్టు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీని వన్డే ఫార్మాట్ లో కాకుండా టీ20 ఫార్మాట్ లో నిర్వహించే యోచనలో ఐసీసీ ఉన్నట్టు సమాచారం అందుతోంది. ట్రోఫీపై ఇదే ప్రతిష్టంభన కొనసాగితే ఛాంపియన్స్ ట్రోఫీని టీ20 ఫార్మాట్ లోకి మార్చడం పెద్ద కష్టమేమీ కాదు. వన్డేలకు ఆదరణ తగ్గుతున్న నేపథ్యంలో మార్కెట్ లోకి సులభంగా చొచ్చుకెల్లేలా టీ20 ఫార్మాట్ లో ట్రోఫీని నిర్వహించడమే మేలని ఓ నివేదికలో వెల్లడైంది. ఇదిలా ఉంటే వచ్చే ఏడాది ఫిబ్రవరి- మార్చిలో జరగాల్సిన 50 ఓవర్ల ఈ వెంటన్ ను నిర్వహించే విధానంపై సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది. ఒక వేళ ఐసీసీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకుంటే పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఆదాయ నష్టాలను, అంతర్జాతీయంగా అందే వెసులు బాట్లను బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది. పీసీబీకి ఇదంత తేలికైన నిర్ణయమేమీ కాదని సీనియర్ విశ్లేషకులు అంటున్న మాట. ఇప్పటికే పాకిస్తాన్ ఎంపీఏపై సంతకం చేసింది. అంటే ఒక సభ్య దేశం ఐసీసీ ఈవెంట్ కోసం ఎంపీఏ పై సంతకం చేస్తే ఐసీసీ ఈవెంట్ ల నుంచి ఆర్జించిన కొంత బాగాన్ని పొందడానికి అర్హత సాధిస్తుంది. ముఖ్యంగా ఐసీసీ తన అన్ని ఈవెంట్లకు ఒప్పందంపై సంతకం చేసినప్పుడు ఐసీసీ సభ్యులందరు ఛాంపియన్స్ ట్రోఫీతో సహా వారి ఈవెంట్ లలో ఆడటానికి అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చినట్టు అవుతుంది. ఈ ఒప్పందాన్ని బ్రేక్ చేస్తే ఆ దేశం ఐసీసీ నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందడంలో విఫలమవుతుంది.

## మూడో వన్డేలోనూ టీమిండియా ఓటమి



ఆస్ట్రేలియా మహిళల జట్టుతో జరుగుతున్న మూడో వన్డేలోనూ భారత మహిళల జట్టు ఓడిపోయింది. దీంతో వన్డే సిరీస్ ను ఆసీస్ క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయిన 298 పరుగులు చేసింది. ఆసీస్ బ్యాటర్ అన్నాబెల్ సదర్లాండ్(110) సెంచరీతో చెలరేగింది. ఇక, భారత బౌలర్లలో అరుంధతి రెడ్డి నాలుగు వికెట్లతో రాణించింది. అనంతరం 299 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ మంచి ఆరంభమే లభించింది. ఓపెనర్ స్మృతి మంధనా(105) సెంచరీతో మెరిసినా.. మిగతా వారు సపోర్ట్ చేయలేకపోయారు. వచ్చిన వారు వచ్చినట్లే పెవిలియన్ చేరడంతో టీమిండియాకు ఓటమి తప్పలేదు. 45.1 ఓవర్లలో 215 పరుగులకే ఆలౌటైంది. దీంతో ఆసీస్ 83 పరుగులు తేడాతో గెలుపొందింది. టీమిండియా మహిళా జట్టుతో జరుగుతున్న మూడో వన్డేలో ఆస్ట్రేలియా మహిళా జట్టు భారీ స్కోరు సాధించింది. ఈ మ్యాచ్ లో తొలుతు బ్యాటింగ్ చేసిన ఆసీస్ 50 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయిన 298 పరుగులు చేసింది. ఆసీస్ అన్నాబెల్ సదర్లాండ్(110) సెంచరీతో చెలరేగింది. ఇక, భారత బౌలర్లలో అరుంధతి రెడ్డి నాలుగు వికెట్లతో రాణించింది. అనంతరం 299 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియా ధీటుగా బ్యాటింగ్ చేస్తోంది. ప్రస్తుతం భారత్ 22 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 107 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతి మంధనా(62) అర్ధశతకం బాదగా.. మరో బ్యాటర్ హర్లీన్ డీయోల్(36) ఆచుతూచి ఆడుతున్నారు.

### దిగజారిన కోహ్లీ, రోహిత్ ర్యాంకులు



ఆస్ట్రేలియాతో అడిలైడ్ టెస్ట్‌లో ఘోరంగా విఫలమైన స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల ఐసీసీ ర్యాంకులు దారుణంగా దిగజారాయి. బుధవారం విడుదలైన టెస్ట్ బ్యాటర్ల రాంకింగ్స్‌లో విరాట్ 14వ స్థానం నుంచి 20కి పడిపోయాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ రెండు ఇన్నింగ్స్‌ల్లో విరాట్ వరుసగా 7,11 పరుగులే చేశాడు. ఇక..ఇదే గులాబీ టెస్ట్‌లో ఆరో నెంబర్‌లో బరిలో దిగిన కెప్టెన్ రోహిత్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి తొమ్మిది పరుగులే సాధించాడు. ఫలితంగా ఐదు ర్యాంకులు కోల్పోయిన రోహిత్ 31వ స్థానంలో నిలవడం గమనార్హం. గత ఆరేళ్లలో రోహిత్ 30వ స్థానంకంటే కిందికి పడిపోవడం ఇదే తొలిసారి. యువ ఆటగాడు యశస్వీ జైస్వాల్ తన అత్యుత్తమ ర్యాంకును కొనసాగిస్తూ నాలుగో స్థానంలో నిలిచాడు. బౌలర్ల విభాగంలో బుమ్రా తన టాప్ ర్యాంక్‌ను కొనసాగించాడు.

## ఆ ఒక్కడికి భయపడుతున్న భారత్..




గబ్బా ఫైట్‌కు సమయం దగ్గర పడుతోంది. డిసెంబర్ 14వ తేదీన ఆతిథ్య ఆస్ట్రేలియా, పర్యాటక టీమిండియా ప్రఖ్యాత స్టేడియంలో తాడోపేడో తేల్చుకోనున్నాయి. సిరీస్‌లోని చాలా కీలక మ్యాచ్‌గా ఇది మారబోతోంది. అడిలైడ్ టెస్ట్‌లో గ్రాండ్ విక్టరీతో జోరు మీదున్న ఆసీస్ మళ్లీ విజయఢంకా మోగించాలని చూస్తోంది. గెలుపుతో రోహిత్ సేన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసి ట్రోఫీని కబ్జా చేయాలని చూస్తోంది. మరోవైపు పెర్త్ టెస్ట్ విక్టరీని కంటిన్యూ చేయలేకపోవడం, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ బెర్త్ ఇరకాటంలో పడటంతో టీమిండియా గబ్బాలో చావోరేవో తేల్చుకోవాలని చూస్తోంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు ఆసీస్ కంటే కూడా ఒకడ్ని చూసి భారత జట్టు ఎక్కువ టెన్షన్ పడుతోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కొత్త ఛైర్మన్ జైషా ఆస్ట్రేలియాకు పయనమయ్యాడు. గబ్బా టెస్ట్‌ను లైవ్‌లో చూసేందుకు అతడు అక్కడికి వెళ్తున్నాడు. మైదానంలో భారత్-ఆసీస్ కొదమసింహాల్లా కొట్లాడుతుంటే చూసి ఎంజాయ్ చేయాలని అనుకుంటున్నాడు. ఈ మ్యాచ్‌ను చూడటంతో పాటు మరో మీటింగ్‌కు అటెండ్ అవనున్నాడు షా. సమ్మర్ ఒలింపిక్స్-2032కు బ్రిస్బేన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఆ ఎడిషన్‌లో క్రికెట్ కూడా విశ్వక్రీడల్లో భాగం కానుంది. దీనికి సంబంధించిన కొన్ని కీలక సమావేశాల్లో షా పాల్గొననున్నట్లు తెలుస్తోంది. అయితే షా రాక టీమిండియా సీనియర్లలో దడ పుట్టిస్తోందని సమాచారం. కెరీర్ చరమాంకంలో ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాలు ఈమధ్య టెస్టుల్లో వరుసగా విఫలమవుతున్నారు. దీంతో వాళ్లను తీసేయాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. దీంతో వీళ్ల ఫిట్‌నెస్, గేమ్‌ను దగ్గర నుంచి గమనించేందుకు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఇప్పటికే అక్కడికి చేరుకున్నాడు. మూడో టెస్ట్‌లో వీళ్ల ఆటను చూసేందుకు ఇప్పుడు షా వస్తున్నాడు. దీంతో ఈ మ్యాచ్‌లో గనుక ఫెయిలైతే గనుక వారిలో కనీసం ఇద్దరు క్రికెటర్ల రిటైర్మెంట్ ఖాయమనే పుకార్లు వస్తున్నాయి. ఆ ఆటగాళ్ల పెర్ఫార్మెన్స్ విషయంలో ఆల్రెడీ బీసీసీఐ పెద్దలు గుర్రుగా ఉన్నారని.. ఒకవేళ షా ముందు అలాగే ఆడితే వారిని ఎవరూ కాపాడలేరనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా, బీసీసీఐ సెక్రటరీ పోస్ట్ నుంచి తప్పుకున్న షా.. డిసెంబర్ 1న ఐసీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. భారత క్రికెట్‌తో అతడికి నేరుగా సంబంధం లేకపోయినా షా కనుసన్నల్లోనే బోర్డు నడుస్తుంది కాబట్టి పైసీనియర్ల కెరీర్ అతడి చేతుల్లోనే ఉందని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# సవాళ్లు... ప్రతి సవాళ్లు

# రేవంత్ వర్సెస్ కేటీఆర్





హైదరాబాద్, డిసెంబర్ 12,తెలంగాణ తల్లి విగ్రహానికి కొత్త రూపు ఇవ్వడం సహా.. అనేక అంశాల్లో సీఎం రేవంత్ దుకుడుకు విపక్ష పార్టీ నేతలు ఖంగుతింటున్నారు. రాష్ట్రంలో విమర్శలు చేసినా, వ్యతిరేక ప్రచారాన్ని ఊదరగొడుతున్నా.. వెనక్కితగ్గకపోవడంతో మరో ఎత్తుకు సిద్ధమయ్యారు. సీఎం తీరుపై విమర్శలు చేస్తూ.. ఏకంగా కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీకి లేఖ రాశారు కేటీఆర్. దీంతో.. రాష్ట్రంలో రాజకీయ క్షేత్రం మరోమారు వేడెక్కింది. తన నాయకుడిపై ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేదు. ఇక్కడ ఏం జరుగుతుందో తమ అగ్రనేతకు తెలుసు.. ప్రజలకు తెలుసు అంటూ తోడుగా నిలుస్తున్నారు.. మిగతా కాంగ్రెస్ నేతలు.ఇందిరమ్మ రాజ్యమంటే ఇంటిటా నిర్బంధమా, సకల రంగాల్లో సంక్షోభమా అంటూ కేటీఆర్ రాహుల్ కి రాసిన లేఖలో వ్యాఖ్యానించారు. పార్టీ విధానాలు, చేసిన వాగ్ధానాలపై నమ్మకంతో అధికారం అందిస్తే.. రాష్ట్రాన్ని ఆగం చేయడమే కాకుండా, అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా అంటూ లేఖలో ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. విమర్శలకు అంతూపొంతు లేని కేటీఆర్.. మీ పదేళ్ల పాలనకు, కాంగ్రెస్ ఏడాది పాలనలోని అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ బహిరంగంగా సవాళు విసురుతున్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని సరిదిద్ధుతున్న కాంగ్రెస్ నాయకత్వానికి ప్రజా మద్ధతు ఉందంటూ తేల్చిచెబుతున్నారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో బంగారు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని.. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేశారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని క్షేమంగా బయటకు తీసుకురావడంతో పాటు ప్రతీనెల ఒకటో తారీఖున జీతాలు అందిస్తున్నామని గుర్తు చేశారు. ఏడాది పాలనలోనే అనేక విజయాలు సాధించామని, బీఆర్ఎస్ తొమ్మిదేళ్లు సాధించలేనిది.. కాంగ్రెస్ ఏడాదిలోనే అనేక అంశాల్లో మెరుగ్గా పనిచేస్తోందని కితాబిచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తేందుకు శాయశక్తులా పనిచేస్తున్న తన నాయకత్వాన్ని మెచ్చుకోవాల్సింది పోయి.. విమర్శిస్తున్నారని ఎంపీ చామల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాయడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన తమను చూసి, ఓర్వలేక ప్రతి రోజు విషం కక్కుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.అసలు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకే రావడం లేదని.. అలాంటి పార్టీ నేతలు ప్రజలు, పాలన గురించి తమకు నీతులు చెబుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఫాం హౌస్ కు పరిమితమైతే.. కేటీఆర్, హారీష్ రావులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని విషయాలు తమ అగ్రనాయకత్వానికి తెలుసని, ప్రత్యేకంగా కేటీఆర్ తప్పుడు లేఖ రాయాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వరుసగా అమలు చేస్తున్నామని తెలిపిన చామల కిరణ్ కుమార్ రెడ్డి.. ముందు ఇంట్లో ఉన్న పంచాయితీలు తేల్చుకోండి అంటూ కేటీఆర్ కు చురకలు అంటించారు.తెలంగాణ తల్లిపై రాజకీయాలు చేసి పదవులు అనుభవించిన కేసీఆర్ కుటుంబం.. ఆ తల్లికి సరైన గౌరవం ఎందుకు ఇవ్వలేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టాలనే ఆలోచన చేయలేదని ప్రశ్నించారు. కేటీఆర్ డబ్బులిచ్చి పెట్టించుకున్న ఆస్థాన పేటీఏం రైటర్లు రాసిన లేఖను రాహుల్‌కు పంపించారన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. అవన్నీ పిచ్చి రాతలని, కేటీఆర్‌కు తమ ప్రభుత్వంపై ఎందుకంత కడుపు మంటో అర్థం కావడం లేదంటూ వ్యాఖ్యానించారుకాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలోని మహిళల్ని ఎంతో అద్భుతంగా చూసుకుంటున్నామన్న ఆది శ్రీనివాస్.. ఈ పథకాలను చూసే కేటీఆర్ అసూయ పడుతున్నారని, తెలంగాణ తల్లిపై నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

గత పదేండ్ల పరిపాలనలో రాష్ట్రానికి మంచి చేసే ఏ అంశంలోనూ కేసీఆర్ ప్రభుత్వం పాలసీ విధానాల్ని రూపొందించలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాతే.. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతూ, ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా.. ప్రతీ రంగాన్ని మరింత మెరుగుదిద్దేలా పాలసీలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

# సరస్వతి పవర్ భూములు స్వాధీనం

ఒంగోలు, డిసెంబర్ 12, సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్‌లోని అసైన్డ్ భూములను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. మాచవరం మండలం మేఘవరంలో 13.80 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 3.89 ఎకరాలు మొత్తమంతా కలిసి దాదాపు 18 ఎకరాలు అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు తహసీల్దార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి రాగానే సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ భూములపై ఫోకస్ చేసింది. పల్నాడు జిల్లాలో ఆ కంపెనీకి చెందిన భూముల్లో రెవిన్యూ, అటవీ భూములున్నట్లు వార్తలు రావడంతో ప్రభుత్వ అధికారులు వేర్వేరుగా సర్వే చేపట్టారు. దాదాపుగా నాలుగు మండలాల్లో సర్వే చేశారుచివరకు మాచవరం మండలం వేమవరం గ్రామ పరిధిలో 20 ఎకరాలు అసైన్డ్ భూములున్నట్లు తేల్చారు. దీనికి సంబంధించి వివరణ ఇవ్వాలని కోరుతూ అసైన్డ్ రైతులు, అమ్మకాలకు సహకరించిన మధ్యవర్తులకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. 18 ఎకరాల అసైన్డ్ భూములున్నట్లు తేలడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తహశీల్దార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ భూముల లోతుల్లోకి వెళ్తే.. సరిగ్గా వైఎస్ఆర్ హయాంలో సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ పరిశ్రమ కోసం 1716 ఎకరాల భూములను కేటాయించారు. అప్పట్లో ప్రభుత్వం కేటాయించిన భూములతోపాటు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామంటూ ప్రజల నుంచి భూములను సేకరించింది వైఎస్ ఫ్యామిలీ. అందులో అటవీ భూములు, వాగులు, వంకలు ఉన్నాయి.దాదాపు రెండు దశాబ్దాలు గడుస్తున్నా, అక్కడ ఫ్యాక్టరీ నిర్మించలేదు. ఈలోగా అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం, ఆయా భూముల్లో గనుల లీజును 50 ఏళ్లకు పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చింది. అంతేకాదు పరిశ్రమ ఏర్పాటు చేయకపోయినా నీటి కేటాయింపు చేశారు. అయితే అసైన్డ్ భూముల్లో సహజ వనరులు ఉన్నాయని ఆరోపణలు వెల్లువెత్తడంతో నవంబర్‌లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ ప్రాంతంలో పర్యటించిన విషయం తెల్సిందే.అప్పట్లో వేల ఎకరాల్లో అసైన్డ్ భూములు ఉన్నట్లు ఆరోపణలు చేశారు. చివరికి 18 ఎకరాలు అసైన్డ్ భూములను మాత్రమే స్వాధీనం చేసుకున్నారు. మరి, ఆ రోజు అంత హడావిడి చేసి ఈ రోజు తుస్సుమనిపించారే అని రాజకీయవర్గాలు అనుకుంటున్నాయి. ఈ చర్యలు జగన్‌పై పెద్దగా ప్రభావం చూపవని కూడా అంటున్నారు. కానీ, అన్ని వేల ఎకరాల్లో కనీసం ఒక్క ఎకరా అసైన్డ్ భూమి అని తేలినా అది అక్రమమే. కాబట్టి, వైసీపీ నేతలు దీన్నిపై ఎలాంటి స్టాండ్ తీసుకుంటారో

# మోహన్ బాబు వీలునామా లీక్



హైదరాబాద్, డిసెంబర్ 12, : ప్రస్తుతం ఏ నోట విన్న మంచు ఫ్యామిలీ గొడవలే వినిపిస్తుంది.. తెలుగు చిత్ర పరిశ్రమలో మంచు ఫ్యామిలీకి ప్రత్యేక స్థానం ఉంది. కానీ ఇప్పుడు వీరి గొడవల వల్ల అందంతా పోయిందనే చెప్పాలి.. మంచు మనోజ్ తన తండ్రి పై కేసు పెట్టగా.. అటు మంచు మోహన్ బాబు తన కొడుకు, కోడలిపై కేసులు పెట్టారు. అంతేకాదు తన ఇంటికి రావొద్దని చెప్పడంతో మనోజ్ రెచ్చిపోయి గేట్లు తోసుకొని లోపలికి వెళ్లడం గమనార్హం.. ఇదంతా పక్కనపెట్టి పెడితే అసలు గొడవకు కారణం ఏంటి? మొన్నటి వరకు బాగానే ఉన్న ఈ ఫ్యామిలీ ఇప్పుడు రోడ్డు ఎక్కడం ఏంటో అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. తాజాగా మంచు మోహన్ బాబు వీలునామా బిగ్ టీవీ తెలిసింది. ఆ విలునామా ప్రకారం ఎవరి పేరు మీద ఎంత ఆస్తులు ఉన్నాయో ఒక్కసారి తెలుసుకుందాం..

మంచు మోహన్ బాబు ఇంట గొడవలతో ఆ ఫ్యామిలీ ఇన్ని రోజులు కాపాడుకుంటూ వచ్చిన పరువు మొత్తం పోయిందని చెప్పాలి. మంచు మనోజ్ తండ్రి పై కేసు పెట్టడం, మోహన్ బాబు కూడా అతనిపై రివర్స్ లో కేసు పెట్టడం, ఆ మనోజ్ ని ఇంటి నుండి మోహన్ బాబు గెంటేయడం, మనోజ్ ఇంటి గేట్లను బద్దలు కొట్టుకొని లోపలకు వెళ్లడం, ఇవన్నీ కెమెరాలతో చిత్రీకరిస్తున్న మీడియా పై మోహన్ బాబు దాడి చేయడం, ఆ తర్వాత ఆయన మనోజ్ గురించి సంచలన ఆడియో ని రికార్డు చేసి మీడియా కి వదలడం, మనోజ్ దానిపై మీడియా తో స్పందిస్తూ, సాయంత్రం ప్రెస్ మీట్ పెడతానని, ఆధారాలతో సహా నిజానిజాలు తెలిసేలా చేస్తానని చెప్పడం, ఆ తర్వాత ఆయన ప్రెస్ మీట్ ని రద్దు చేసుకోవడం, ఇలా ఎన్నో మలుపులతో ఈ వివాదం గత మూడు రోజులుగా ట్రెండింగ్ లో ఉంది.. ఇలాంటి సమయంలో మోహన్ బాబు తన పిల్లలకు రాసిన వీలునామా ఒకటి లీకైంది.అందులో ఏముందంటే.. మంచు లక్ష్మికి ఫిలిం నగర్ లోని ఇంటిని రాసిచ్చాడు. దాంతో పాటుగా కొన్ని ఆస్తులు ఇచ్చినట్లు తెలుస్తుంది. అలాగే మంచు మనోజ్ కు హైదరాబాద్ శివార్లలో ఒక ఇంటిని రాసి ఇచ్చాడు. ఇక మంచు విష్ణుకు తిరుపతిలోని శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటుగా శ్రీలక్ష్మి ప్రసన్న పిక్చర్స్ పాటుగా ఆస్తులు రాసి ఇచ్చారు. ఇక ఇప్పుడు గొడవ జరుగుతున్న జల్లిపల్లి ఫామ్ హౌస్ మోహన్ బాబు పేరు మీద ఉంది. అలాగే సొంత ఊరిలో ఇల్లు, వ్యవసాయ భూములు ఉన్నాయి. తిరుపతిలో భూములు ఫ్లాట్లు ఉన్నాయి.. ఇక హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో ఇల్లులు ఉన్నాయని తెలుస్తుంది..మనోజ్ ఇంత గొడవ చెయ్యడానికి కారణం జల్లిపల్లి లోని ఫామౌస్ కోసం అని తెలుస్తుంది. తన పేరు మీద ఆ ఇల్లును రాసివ్వమని గతంలో చాలా సార్లు అడిగాడట.. కానీ మోహన్ బాబు తన కష్టంతో కట్టించుకున్న ఇల్లు అని ఇవ్వనని చెప్పాడు. విద్యానికేతన్ బాధ్యతల్లో వినయ్ రావడం ఇష్టం కూడా లేదని అందుకే పోలిస్టేషన్ మెట్లేక్కాడని తెలుస్తుంది. మరి ఇందులో నిజమేంత ఉంది తెలియాల్సి ఉంది. ఇక ఈ ఫ్యామిలీ గొడవలు ఎక్కడివరకు వెళ్తాయో చూడాలి

# బేడీలతో రైతు ఆస్పత్రికి తరలింపు

# రేవంత్ సీరియస్

హైదరాబాద్, డిసెంబర్ 12, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోమారు అధికారులపై సీరియస్ అయ్యారు. లగచర్ల దాడి ఘటనకు సంబంధించి రిమాండ్ లో గల ఓ రైతుకు బేడీలు వేసి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లడంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపి పూర్తి నివేదిక అందించాలని సీఎంఓ అధికారులకు సీఎం ఆదేశించారు.వికారాబాద్ లగచర్లలో ఫార్మాసిటీ భూ సేకరణకు వ్యతిరేకంగా గ్రామస్తులు ఉద్యమించి, భూ సేకరణ విషయమై గ్రామానికి వచ్చిన కలెక్టర్‌పై దాడికి యత్నించడం అప్పుడు సంచలనంగా మారింది. లగచర్ల దాడి ఘటనలో 45 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, సంగారెడ్డి జైలులో రిమాండ్ నిమిత్తం ఉంచారు. అయితే జైలులో ఉన్న ఓ రైతుకు గుండెనొప్పి రాగా అధికారులు వైద్యశాలకు తరలించారు. అలా వైద్యశాలకు తరలించే క్రమంలో రైతు చేతికి బేడీలు వేసి తరలించడంపై విమర్శలకు తావిస్తోంది.హీర్యా నాయక్ అనే రైతు హార్ట్ అటాక్ కు గురికాగా, జైలు అధికారులు వెంటనే అతడిని వైద్యశాలకు తరలించారు. వైద్యశాలకు తరలించడం వరకు ఓకే గాని రైతును పోలీస్ జీపులో బేడీలు, గొలుసులతో కట్టి వేయడం అందరిని ఆశ్చర్యకితులను చేసింది. ఆయన రైతు.. అందులోనూ గుండె నొప్పితో భాద పడుతున్నాడు. అయినా కూడా బేడీలు వేయాల్సిందేనా అంటూ సోషల్ మీడియా కోడై కూసింది. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని సీఎం సీరియస్ అయ్యారు. సంబంధిత అధికారుల నుండి వివరాలను ఆరా తీసిన సీఎం, వెంటనే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. తమ ప్రజా ప్రభుత్వంలో ఇలాంటి చర్యలను సహించే ప్రసక్తి లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సీఎం ఆదేశాలతో అప్పటికప్పుడు అధికారులు వైద్యశాలకు వెళ్లి, ఆ రైతు క్షేమ సమాచారాలు తెలుసుకొనేందుకు క్యూ కట్టడం విశేషం

# దద్దరిల్లిన దండకారణ్యం..

రామ్ పూర్, డిసెంబర్ 12, మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. దండకారణ్యం తుపాకుల మోతతో దద్దరిల్లింది. లేటెస్ట్‌గా మావోయిస్టులకు-భద్రతా బలగాలకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ జరిగిన చుట్టుపక్కల ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టాయి బలగాలు.ఛతీస్‌గఢ్‌లో వరుసగా మావోయిస్టులకు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఎలాగ లేదన్నా వారానికి ఒక ఎన్‌కౌంటర్ జరుగుతోంది. తాజా ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మరణించారు. దక్షిణ అబుజ్మద్ ప్రాంతంలో గురువారం వేకువజామున మూడుగంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.నారాయణపూర్- దంతేవాడ- జగదల్‌పూర్- కొండగావ్ జిల్లాల అటవీ ప్రాంతంలో బలగాలు కూంబింగ్ చేపట్టాయి. డీఆర్జీ-ఎస్టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. బలగాలు కూంబింగ్ చేస్తుండగా వారిపై మావోయిస్టులు కాల్పులకు దిగారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపారు.ఇరువర్గాల మధ్య నాలుగైదు గంటల సేపు కాల్పులు చోటు చేసుకుంది. మావోల వైపు నుంచి తుపాకుల శబ్దం నెమ్మదించడంతో బలగాలు గాలింపు చేపట్టాయి. వేర్వేరు ప్రాంతంలో 12 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. అయితే ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మావోలు వెళ్లిన దారిలో రక్తపు మరకలు కనిపించడంతో ముమ్మరంగా గాలింపు చేపట్టారు.ఈ ఏడాదిలో ఇప్పటి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లలో దాదాపు 230 మంది మావోయిస్టులు మరణించినట్టు అధికారులు చెబుతున్నమాట. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో ఆయా ఎన్‌కౌంటర్లు జరిగాయి. అయితే గురువారం నాటి ఆపరేషన్‌లో దాదాపు 1000 మంది భద్రతా బలగాలు మోహరించాయి.

# అంగన్వాడీ వర్కర్లకు

# గుడ్ న్యూస్

హైదరాబాద్, డిసెంబర్ 12, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అధికారులు కూడా అదే రీతిలో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్ పనితీరుపై సమీక్షించిన మంత్రి సీతక్క, అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో అధికారులు తమ శాఖకు సంబంధించిన అన్ని విషయాలను వివరించిన క్రమంలో మంత్రి సీతక్క పలు అంశాలను లేవనెత్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. టెండర్లు లేకుండా నామినేషన్ పద్ధతిలో పనులు కేటాయించడం ఎంతవరకు సమంజసమని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నా కూడా, తీరు మార్చు కోకపోవడం పట్ల సీరియస్ అయ్యారు మంత్రి. అంతేకాదు కారుణ్య నియామకాలు, పదోన్నతుల్లో నిబంధనల ఉల్లంఘన జరగడంపై అధికారులను మంత్రి ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. నాణ్యత లేని, శుభ్రత లేని సరుకులు సప్లై చేసిన కాంట్రాక్టర్లకు నోటీసువ్వాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.అంగన్వాడి చిన్నారులకు సరఫరా చేసే బాల అమృతం ను తయారీ చేస్తున్న టీజీ ఫుడ్స్ పై ఎంతో బాధ్యత ఉందని, బాల అమృతం ముడి సరుకుల్లో నాణ్యత లోపాన్ని సహించేది లేదన్నారు. నాసి రకం సరుకులు సప్లై చేసే కాంట్రాక్టర్లు, సహకరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. చిన్నారులు తినే అంగన్వాడీ పదార్థాలపై ఏ ఒక్క ఫిర్యాదు వచ్చినా, సహించే ప్రసక్తే లేదని మంత్రి అన్నారు.మంత్రి సమీక్షలో పాల్గొన్న అధికారులు కొద్దిసేపు సైలెంట్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్వర్యంలో తాము పారదర్శక పాలన సాగిస్తుంటే, అధికారులు ఆ మేరకు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే సహించేది లేదని, ఫుడ్ సేఫ్టీ శాఖలో ఏ చిన్న పొరపాటు జరిగినా సంబంధిత అధికారి భాద్యత వహించాల్సి ఉంటుందని మంత్రి అన్నారు. ఏదిఏమైనా మంత్రి సీతక్క మాత్రం.. అధికారులకు వార్నింగ్ ఇచ్చారని చెప్పవచ్చు.తమ సమస్యలు పరిష్కరించాలని, బీఆర్ఎస్ హాయాంలో జరిగిన సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను సచివాలయంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు కలిసి వినతిపత్రాన్ని అందించారు. వారి వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి అంగన్వాడీ సిబ్బందికి ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా పదవీ విరమణ ప్రయోజనాలు, అప్ గ్రేడ్ అయిన మినీ అంగన్వాడి కేంద్రాల సిబ్బందికి జీతాల పెంపు, సకాలంలో జీతాలు వంటి అంశాలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్కకు అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు, యూనియన్ నేతలు ధన్యవాదాలు తెలిపారు.

# 60 ఏళ్లలో కానిది...

# 10 ఏళ్లలో సాధించాం

న్యూఢిల్లీ, డిసెంబర్ 12, (న్యూస్ పల్స్)భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గత దశాబ్ద కాలంలో 2014లో 4,780 మెగావాట్ల నుంచి 2024 నాటికి 8,081 మెగావాట్లకు చేరుకుందని కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2031-32 నాటికి అణుశక్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది అణు విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, అనేక ఇతర ప్రాజెక్టులు ప్రీ-ప్రాజెక్ట్ దశలో ఉన్నాయని, అణుశక్తి సామర్థ్యాన్ని విస్తరించడంలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. 10 అణు రియాక్టర్లకు పెద్దమొత్తంలో ఆమోదం, పెరిగిన నిధుల కేటాయింపులు, ప్రభుత్వ రంగ సంస్థలతో సహకారం, పరిమిత ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో సహా అనేక కార్యక్రమాల వల్ల అణు విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్ధాల్లో సాధించినట్లు ఆయన చెప్పుకొచ్చారు.వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ రంగం వంటి వివిధ రంగాలలో అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే ఆయన థోరియంపై కూడా మాట్లాడారు. భారత్ దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భారత్ యురేనియంపై ఆధారపపడం తగ్గించాలని చూస్తుందని.. అందుకే భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.గత 10 ఏళ్లలో భారతదేశం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు అయినట్లు, 2031-32 నాటికి మూడు రెట్లు పెంచాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. 2031-32, 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.2014 తర్వాత రాజకీయ నాయకత్వం అందించిన ఎనేబుల్ పరిసరాలు కీలకంగా మారినట్లు వెల్లడించారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగాలు

### మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ శాఖాధికారి

### డా. టి. రఘునాథ్ స్వామి



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ డిసెంబర్ 12: కుత్బుల్లాపూర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో హెూనోరారియం మరియు కాంట్రాక్ట్ పద్దతిలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న
ప్రొఫెసర్ – 03,
అసిస్టెంట్ ప్రొఫెసర్ – 18,
ట్యూటర్ – 04,
సీనియర్ రెసిడెంట్ 14 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.
ఆసక్తి ఉన్న అభ్యర్థులు,
వాకిన్ ఇంటర్వ్యూకి హాజరై, తమ విద్యాసంబంధమైన / కమ్యూనిటీ పత్రాలు–డాక్యుమెంట్లు మరియు రెండు సెట్లు జిరాక్స్ కాపీలను తీసుకుని రాబోవటు ఇంటర్వ్యూలో పాల్గొనాలి.
మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరగనుంది. మరిన్ని వివరాలకు జిల్లా అధికారిక వెబ్సైట్‌ను (%https://medchal-malkajgiri.telangana.gov.in%) సందర్శించవచ్చు.
తేదీ: 13–12–2024
సమయం: ఉదయం 11:00 గంటలకు
స్థలం: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, మొదటి అంతస్తు, ఎఫ్ 1, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, అంతాయిపల్లి, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా.

## కనిష్ఠ స్థాయి రికార్డు కు పడిపోయిన రూపాయి విలువ

ముంబై డిసెంబర్ 12 ఇండియన్ కరెన్సీ రూపాయి విలువ గురువారం రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయింది. మరోవైపు అమెరికా డాలరుకు డిమాండ్ పెరిగింది. డాలరుతో పోల్చినప్పుడు రూపాయి విలువ 84.88 కు చేరింది. యుఎస్ బాండ్స్ ఈల్డ్స్ కూడా గురువారం పుంజుకున్నాయి. భారతీయ రిజర్వు బ్యాంకు ఎప్పటిలానే గురువారం కూడా స్పాట్ మార్కెట్ లో డాలర్లను అమ్మేసింది. న్యూ ఆల్ టైమ్ లోస్ నుంచి రూపాయి విలువను కాపాడడానికి మద్దతు ఇచ్చింది. కాగా ఇండియా రిటైల్ ఇన్ ఫ్లేషన్ డేటా కోసం మదుపరులు ఎదురుచూస్తున్నారు.

## చిత్తూరులో భారీ వానలు

తిరుపతి, డిసెంబర్ 12, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాయలసీమలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి, తిరుమలలో గురువారం ఉదయం భారీ వర్షం కురిసింది. భారీ వర్షంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు అల్పపీడన ప్రభావంతో తిరుమలలో చలి తీవ్రత కూడా పెరిగింది.బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో తిరుమలలో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షంతో శ్రీవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అల్పపీడన ప్రభావంతో వాతావరణంలో ఏర్పడిన మార్పులతో తిరుమలకు వచ్చిన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఘాట్ రోడ్డులో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని టీటీడీ అధికారులు సూచించారు. కొండచరియలు విరిగేపడే ప్రమాదం ఉండడంతో భక్తులు అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది సూచించారు. పాపవినాశనం, శ్రీవారి పాదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. తిరుమల గోగర్భం, పాపవినాశనం జలశయాలు పూర్తిగా నిండటంతో నీరు ఔట్ ఫ్లో అవుతోంది.బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం శ్రీలంక తీరంలో నైరుతి బంగాళాఖాతం మీదుగా పయనిస్తోంది. ఉంది దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది.
రానున్న 24 గంటల్లో పశ్చిమ–వాయువ్య దిశగా శ్రీలంక–తమిళనాడు తీరాల వైపు కదులుతూ కొనసాగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడన ప్రభావంతో డిసెంబర్ 12, గురువారం ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల అనంతపురం, శ్రీ సత్య సాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.అల్పపీడన ప్రభావంతో ప్రభావంతో డిసెంబర్ 15 వ తేది వరకు కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా,గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం మరియు రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మీ ప్రాంతంలో వ్యవసాయ సంబంధిత ఇతర సందేహాలు నివృత్తి కోసం మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని సూచించారు.వర్షాల నేపధ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు క్రింది జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.
కోతకి సిద్దంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయరాదని సూచించారు. కోసిన పూర్తిగా ఆరని పనలను వర్షాల నేపధ్యంలో కుప్పలు వేసేటప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప్పవేసుకోవడం వల్ల నష్ట శాతాన్ని నివారించుకోవచ్చని అధికారులు సూచించారు.కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లైతే గింజ మొలకెత్తకుండా ఉండడానికి 5% ఉప్పు ద్రావణాన్ని పనలపై పడేవిధంగా పిచికారీ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. రైతులు పంట పొలాల్లో నిలిచే అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలలో ఉంచాలని, ఉద్యానవన పంట మొక్కలు/చెట్లు పడిపోకుండా నిలబడేందుకు కర్రలు/బాదులతో సపోర్ట్ అందించాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## అవంతి వైసీపీకి రాజీనామా

విశాఖపట్టణం, డిసెంబర్ 12, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి, భీమిలీ నియోజక వర్గం బాధ్యతలకు రాజీనామా చేశారు. గత కొంత కాలంగా పార్టీకి దూరంగా ఉంటున్న అవంతి జనసేనలో చేరాలని యోచిస్తున్నట్టు సన్నిహితులు చెబుతున్నారు. 2019–22 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వంలోఅవంతి శ్రీనివాస్ ఏపీ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎంపీగా టీడీపీ తరపున ప్రాతినిధ్యం వహించారు. ఏపీలో వైసీపీ వ్యవహారిస్తున్న తీరును అవంతి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఓడిన వెంటనే గెలిచిన ప్రభుత్వంపై పోరాటాలు చేయడాన్ని తప్పు పట్టారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ అమలు చేశారో లేదో ఐదేళ్ల తర్వాత నిర్ణయిస్తారన్నారు.గతంలో రాజశేఖర్ రెడ్డి కూడా ఎన్నికల హామీలపై ప్రజలకిచ్చిన హామీలను ఐదేళ్లలో నెరవేర్చామా లేదా అన్నది ప్రజలు నిర్ణయిస్తారన్నారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఐదేళ్లు సమయం ఇచ్చారని, ఐదు నెలలు కూడా సమయం ఇవ్వకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు చేయాలనడం సరికాదన్నారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణలో పదేళ్లు కేసీఆర్ సారథ్యంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్ల ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో దూసుకుపోతే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందలేకపోయిందన్నారు. కోసం ప్రతి విషయంలో ప్రయోజనాల కోసం పాకులాడటం నచ్చలేదన్నారు. తనకు వ్యక్తిగత సమస్యలు కూడా ఉన్నందున వ్యక్తిగత కారణాలతో రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. రాజీనామా లేఖను వైసీపీ అధ్యక్షుడు జగన్‌తో పాటు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు, ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇన్‌ఛార్జికి పంపారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి కనీసం ఏడాది సమయం ఇస్తే బాగుండేదని అవంతి అభిప్రాయపడ్డారు. ఎన్నికల తర్వాత కూడా పార్టీ నాయకత్వంలో మార్పు రాలేదని, ఏదో ఆశించి రాజకీయాల్లోకి రాలేదని, ఎక్కడ గౌరవం ఉంటే ఆ పార్టీలోకి వెళ్తానని చెప్పారు. పార్టీలో నాయకుడి వల్ల కార్యకర్తలు, నాయకులు ఉన్నారని అనుకుంటారని, నాయకులు, కార్యకర్తలు కూడా ముఖ్యమని, అధికారంలో ఉన్నా పార్టీ కార్యకర్తలు, నాయకులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. లోటు పాట్లు సవరించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించారని అవంతి ఆరోపించారు

### ఈనెల 14న జరగబోయేసాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం

ఆళ్లగడ్డళ్లగడ్డ మండలంలో సాగునీటి సంఘాలకు ఈనెల 14న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ జ్యోతిరత్నకుమార్ తెలిపారు. మండలంలోని మైనర్ ఇరిగేషన్ కేసీ కెనాల్ తెలుగు గంగా ఆయకట్టు కింద మొత్తం 14 నీటి సంఘాలు ఉన్నాయన్నారు. అలాగే 116 టీసీలు గుర్తించడం జరిగిందన్నారు. సాగునీటి సంఘాలు టిసి లకు ఈనెల 14న ఎన్నికలు నిర్వహించనున్నాము. కేసీ కెనాల్ 6, తెలుగు గంగ 5, మైనర్ ఇరిగేషన్ 3 సంఘాలకు ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్..

### ఆరు నెలల పాలనపై చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్!



విజయవాడ, డిసెంబర్ 12 ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 6 నెలలు అయ్యింది. ఈ 6 నెలల పాలనపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్ నినాదంతో పరిపాలన చేస్తున్నట్టు వ్యాఖ్యానించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌తో పనిచేస్తున్నట్టు స్పష్టం చేశారు.ఆరు నెలల ప్రభుత్వ పాలనపై సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో.. ఆరు నెలలు గడిచిందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు.. సుపరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్ అనే నినాదంతో.. ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నామని వివరించారు. స్వర్ణాంధ్ర–2047 విజన్‌తో ఏపీని నెం.1గా నిలబెడతామని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.'రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యింది. ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ.. రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు.. మా బొమ్మలు కనిపించవు.. పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. రాష్ట్రమే ఫస్ట్...ప్రజలే ఫైనల్ అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ.. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. అందరి సహకారంతో స్వర్ణాంధ్ర – 2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తాం' అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.అయితే.. కూటమి ప్రభుత్వ 6 నెలల పాలనపై వైసీపీ ఘాటైన విమర్శలు చేస్తోంది. చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. ప్రజలు మోసం చేశారని ఆరోపిస్తోంది. 'ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు చంద్రబాబు తూట్లు పొడిచారు. అన్ని వర్గాలను నమ్మించి అధికారంలోకి వచ్చాక నయవంచనకు పాల్పడ్డారు. మహిళలు, రైతులు, పిల్లలు, నిరుద్యోగులను నిలువునా ముంచారు. డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలక్షేపం చేస్తున్నారు' అని వైసీపీ ఆరోపిస్తోంది.'రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం హామీని నెరవేర్చలేదు. ప్రతి మహిళకి ఏడాదికి రూ.18,000 సాయం.. ఉచిత బస్సు ప్రయాణం లేదు. తల్లికి వందనం, యువతకు నిరుద్యోగ భృతిని అమలు చేయడం లేదు. చంద్రబాబు ఆరు నెలల పాలనలో అన్నీ మోసాలే కనిపిస్తున్నాయి. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలు.. కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఇస్తాం అని చెప్పారు. 46 లక్షల మంది తల్లులు ఎదురుచూస్తున్నారు' అని వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.'ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామన్నారు. వాటి కోసం 54 లక్షల మంది రైతన్నల ఎదురుచూస్తున్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. ఇప్పటికే రెండు సిలిండర్లు ఎగనామం పెట్టారు. నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి కోసం లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు' అని కూటమి ప్రభుత్వం పాలనపై వైసీపీ ఫైర్ అవుతోంది.

## అమరావతికి హడ్కో నుంచి మరో రూ.12వేల కోట్ల రుణం

విజయవాడ, డిసెంబర్ 12, అమరావతిలో వైసీపీ ప్రభుత్వ హయంలో సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన ఆర్5 జోన్ పై కలెక్టర్ల సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ స్పష్టత ఇచ్చారు. కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన జగనన్న ఇళ్ల స్థలాల లబ్దిదారులకు వారి సొంత జిల్లాల్లోనే ఇంటి స్థలాలు కేటాయించనున్నట్టు వెల్లడించారు. ఇందుకోసం ఎన్టీ?ర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు సహకరించాలని కోరారు. భూములను ఎంపిక చేస్తే సీఆర్డీఏ నిధులు సమకూరుస్తుందన్నారు.రాజధానికి సంబంధించిన 15 వేల కోట్ల రుణాన్ని ఆసియా అభివృద్ధి బ్యాంకు తమ బోర్డు మీటింగ్ లో క్లియర్ చేసిందని, డిసెంబరు 19 తేదీన ప్రపంచబ్యాంకు బోర్డు కూడా అమరావతి రుణంపై నిర్ణయం తీసుకుంటుందని వివరించారు. జనవరి నాటికి 31 వేల కోట్ల రుణం అమరావతి నిర్మాణానికి అందుబాటులోకి వస్తుందన్నారు.జూన్ లో సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత రాజధాని నిర్మాణంపై రోడ్ మ్యాప్ ఇచ్చారని, గడచిన మూడు నెలల్లో ధ్వంసమైన పరిస్థితుల్ని గాడిన పెట్టగలిగామన్నారు. గడచిన ఐదేళ్లలో పనులు ఆగిపోయాయి, చాలా మెటిరియల్ దొంగిలించారని వివరించారు. రహదారులను కూడా తవ్వేశారని, యంత్రాలు కూడా పాడైపోయాయని చెప్పారు.మొత్తంగా అంతా ధ్వంసమైన పరిస్థితి అక్కడి నుంచి మొదలు పెట్టి పునర్నిర్మాణం దిశగా అడుగులేస్తున్నట్టు వివరించారు. రాజధాని పునర్నిర్మాణంపై ఇంజనీర్లు, ఐఐటీ చెన్నై, హైదరాబాద్ నిపుణులతో అధ్యయనం చేయించి ఓ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామని, ఇప్పుడు కొత్త పనులు చేపట్టేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేయగలిగామన్నారు.రూ.20,500 కోట్ల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి పాలనా అనుమతులు కూడా తీసుకున్నట్టు తెలిపారు. హడ్కో కూడా మరో రూ. 11 వేల కోట్లు కూడా రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందని మొత్తంగా 31 వేల కోట్ల రూపాయల మేర రుణం రాజధాని నిర్మాణాలకు అందుబాటులోకి వస్తుందన్నారు.కీలకమైన నిర్మాణాలతో పాటు రైతులకు ఇచ్చే ల్యాండ్ పూలింగ్ స్కీమ్ లే అవుట్ లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు కూడా ఈ నిధులతోనే పూర్తి చేస్తామన్నారు. రాజధానిలో పనుల్లో మానవ వనరులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కూడా ప్రపంచబ్యాంకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు.ఆర్ 5 జోన్ కారణంగా మాస్టర్ ప్లాన్ లో ఇబ్బందులు వచ్చాయని, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని లబ్దిదారులకు ఆయా జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. లబ్దిదారులకు స్థలాలు ఇచ్చేందుకు ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు ముందుకు రావాల్? ఉందన్నారు. ఇళ్ల స్థలాల కోసం డీపీఆర్ లు సిద్దం చేస్తే అందుకు అనుగుణంగా నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు.వైసీపీ ప్రభుత్వ హయంలో అమరావతిలో పేదలకు ఇంటి స్థలాలను కేటాయించడంతో పాటు లే ఔట్ అభివృద్ధి చేయడంపై రైతులు కోర్టును ఆశ్రయించారు. 50వేల మందికి ఇంటి పట్టాలు కూడా జగన్ చేతులు మీదుగా జారీ చేశారు. విజయవాడ, గుంటూరు నగరాల్లో ఇళ్లు లేని వారికి అమరావతిలో ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నారు

## పిల్లలకు బైబిల్ ఇచ్చిన టీచర్... సస్పెండ్

కరీంనగర్, డిసెంబర్ 12, ప్రభుత్వ పాఠశాల మత ప్రచారం కేంద్రంగా మారింది. విద్యాబుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు మత బోధకుడిగా మారిపోయాడు. ఏకంగా విద్యార్థులకు బైబిల్ పంపిణి చేశాడు. ఈ విషయం పేరెంట్స్‌కి తెలియడంతో ఉపాధ్యాయుడిని నిలదీశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి ఆ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆంగ్ల ఉపాధ్యాయనిగా పనిచేస్తున్న లింగాల రాజు అనే ఉపాధ్యాయుడు క్రిస్మస్ గిఫ్ట్ పేరుతో సుమారు 100 మంది విద్యార్థులకు గిఫ్టులు పంపిణీ చేశాడు. గిఫ్ట్ ప్యాక్‌లో ఆట వస్తువులు, కత్తెర, బిస్కట్, చాక్లెట్లు, పెన్నులు, బైబిల్ పుస్తకాలున్నాయి. బైబిల్ బుక్‌ను గమనించిన ఉపాధ్యాయులు ఆ గిఫ్ట్ బాక్స్‌ల పంపిణీని ఆపివేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పాఠశాలకు చేరుకొని ఆ గిఫ్ట్ ప్యాక్‌లను విద్యార్థుల నుంచి స్వాధీనం చేసుకొని ఉపాధ్యాయుడితో ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న ఎంఈవో కృష్ణహరి, ఎస్సై రమాకాంత్ పాఠశాల చేరుకొని విచారణ చేపట్టారు.స్థానికులు మండల విద్యాధికారికి వీడియోలు, ఫోటోలతో సహా ఫిర్యాదు చేశారు. ఉపాధ్యయుడిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని స్థానికులకు తెలిపాడు. పాఠశాలకు చేరుకున్న పోలీసులు గిఫ్ట్ ప్యాక్ బాక్సులను స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించి పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు రాజుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.సదరు ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఎంఈవో కృష్ణహరి జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డికి సాయంత్రం ఫిర్యాదు చేశారు. లింగాల రాజు సస్పెండ్ చేస్తున్నట్లు డీఈవో ప్రకటించారు. ఇలా ఎవరైనా ప్రచారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

### 50 శాతం సంతృప్తి

హైదరాబాద్, డిసెంబర్ 12, మీడియాతో చిట్ చాట్ చేశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. తెలంగాణలో ప్రజా పాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని వెల్లడించారు. ఏ ప్రభుత్వ పాలన పట్ల 100 శాతం మంది సంతోషంగా ఉంటారని తాను కోవడం లేదన్నారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత సహజమన్నారు.గత పాలన కంటే మెరుగైన పాలన అందిస్తున్నామన్నారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదన్నారు. టీఆర్ఎస్ తరఫున తెలంగాణ తల్లి ఉండేదన్నారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని, టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో 64 వేల కోట్ల అసలు– వడ్డీలు కడుతున్నామన్నారు. రాష్టం ఏర్పడే నాటికి ఏడాదికి 6,400 కోట్లు ఉంటే.. ఇప్పుడు ఏడాదికి 64 వేల కోట్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మా ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టిందని, అందుకే ప్రచారంలో వెనుకబడినట్టు చెప్పుకొచ్చారు.పదేళ్ల తరువాత హాస్టల్స్‌కి ఇచ్చే డైట్ చార్జీలు పెంచామన్నారు డిప్యూటీ సీఎం. డిసెంబర్ 14 నుంచి తెలంగాణ వ్యాప్తంగా హాస్టళ్లలో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారన్నారు. హైడ్రాకి ధనిక–పేద అన్న తేడా లేదన్నారు. చెరువులు ఎవరు ఆక్రమించినా వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందన్నారు.అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామన్నారు. రైతు భరోసాని సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులకు ఇచ్చే బోనస్, రైతు భరోసా కంటే.. రుణమాఫీ ఎక్కువ లబ్ధి చేకూర్చిందన్నారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని తాను కలవలేదని, మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌దే తుది నిర్ణయమన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

## యువజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## అల్ ఇండియా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొప్పు సుమన్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 12 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని యువజనుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని అల్ ఇండియా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొప్పు సుమన్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొత్త కొమ్ముగూడెం గ్రామంలో అల్ ఇండియా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయిన సందర్భంగా ఆయనను జై భీమ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... మంచిర్యాల ఎమ్మెల్యే పీఎస్ఆర్ తో సహా తనను ఎన్నుకొన్నందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు.నన్ను నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందెల సురేష్,జై భీమ్ సైనిక్ దల్ మండల అద్యక్షులు అలుగునూరి నరేష్, జై భీమ్ యుత్ వెల్ఫేర్ సొసైటీ ఆద్యక్షులు కోడి సుధాకర్,ప్రదాన కార్యదర్శి కోడి అజయ్,బొల్లం వంశీ, గుమ్మడి దినకర్, కోడి అశోక్,సూర జానీ, తీగల రాకేశ్,కోడి విలాస్,కోడి శ్రవణ్, జంగిలి శ్రీకాంత్,భైరం ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

## బి సి ల రాజ్యాధికార దిశగా ముందుకు సాగుతాం

## బి.సి రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ ఓడ్డేపల్లి మనోహర్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ డిసెంబర్ 12 :** బి.సి రాజ్యాధికార సమితి మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఓడ్డేపల్లి మనోహర్ మంచిర్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా బి.సి రాజ్యాధికార సమితి యువజన జిల్లా కో-కన్వీనర్ గా పెద్దల్ల.శ్రీకాంత్ ని మరియు చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి గా ఆవిడపు.గణేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బి.సి రాజ్యాధికార సమితి మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి. మనోహర్ మాట్లాడుతూ...బి.సి లు రాజ్యాధికారం పొందే దిశగా ఐక్యమత్యము కావాలని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీ లు వేస్తూ రానున్న ఎన్నికల్లో రాజ్యాధికారం పొందడం జరుగుతుందని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన బి.సి రాజ్యాధికార జిల్లా యువజన కో-కన్వీనర్ పెద్దల్ల.చంద్రకాంత్ మరియు చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి ఆవిడపు.గణేష్ మాట్లాడుతూ మాపై నమ్మకం,విశ్వాసం ఉంచి మాకు ఈ పదవి భాద్యతలు అప్పగించిన జిల్లా,రాష్ట్ర,జాతీయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బి.సి లు రాజ్యాధికారం సాధించేందుకు మావంతు సహకారం అందిస్తూ బి.సి లందరిని ఐక్యపరచుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల అధ్యక్షుడు వేముల మల్లేష్, నాయకులు ఆవిడపు శ్రీనివాస్, బిరుదు పోశం,తో పాటుగా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు వ్యాయామం,క్రీడలు మానవ జీవితంలో కీలకపాత్ర పోషిస్తాయి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 :** ప్రతి రోజు వ్యాయామం,క్రీడలు మానవ జీవితంలో కీలకపాత్ర పోషిస్తాయని,క్రీడలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక క్రీడోత్సవాలకు కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ జె.ప్రసాద్లో కలిసి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలని,ప్రభుత్వం విద్య, ఉపాధి రంగాలలో క్రీడల కోటాలో రిజర్వేషన్ కల్పించడం జరిగిందని తెలిపారు.క్రీడల వల్ల శారీరకంగా ధృఢంగా ఉండటంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, కలిసి పని చేయడం, గెలుపు-ఓటములను సమానంగా తీసుకోవడం తెలుస్తుందని తెలిపారు.వ్యక్తిగతంగా ప్రతి రంగంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం అలవాటు అవుతుందని,ఆటలు ఆడటం వలన చదువులో ఏకాగ్రత,ఆత్మస్థైర్యం పెరుగుతుందని, ఉన్నత లక్ష్యాన్ని ఎన్నుకుని పట్టుదలతో సాధించవచ్చని తెలిపారు.మానవ జీవితంలో క్రీడలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని,ప్రతి రోజు కనీసం 30 నిమిషాలకు తగ్గకుండా వ్యాయామం చేయాలని,ఆటలు ఆడాలని, ఈ చర్యలతో దైనందిన జీవితంలో ఎన్నో ఆరోగ్యరమైన మార్పులు కలిగిస్తాయని తెలిపారు. పిల్లలు చదువుతో పాటు క్రీడలలో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని,పిల్లలపై ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యలో రాణించేలా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.కేంద్రీయ విద్యాలయంలో వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధన దిశగా కృషిచేయాలని,విద్యార్థులు క్రీడా రంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.విద్యాలయంలో ప్రేరణఉత్సవ్,పుస్తకోపహార్,పర్యావరణ దినోత్సవం,అంతర్జాతీయ యోగాదినోత్సవం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి,విద్యార్థుల ప్రగతితో పాటు సంబంధిత అంశాలపై చర్చించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆటల ద్వారానే మానసికొల్లాసం - మండల అభివృద్ధి అధికారి భీమేష్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 12** క్రీడల ద్వారానే శారీరక మానసిక ఆరోగ్యం కలుగుతుందని జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి భీమేశ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.స్థానిక జిల్లాపరిషత్ బాలుర పాఠశాలలో జరుగుతున్న సీఎం కప్పు క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తూ వారు మాట్లాడారు. పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడారంగంలో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని ఈ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను చూస్తే అర్థమవుతుందని వారు తెలియజేశారు.ఖో, ఖో పోటీలలో మండల ప్రథమ స్థానం పొందిన కొత్తపల్లి పాఠశాల విద్యార్థులను వారు అభినందించారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర ప్రధానోపాధ్యాయులు సదానందం సిఎం కప్ ఆటల పోటీల ఇంచార్జ్ శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమలత,రేణుక,అఫ్జా,శ్రీనివాస్, భగత్ వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## -రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎంపీ కృష్ణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ డిసెంబర్ 12 :** పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పలు రైల్వే స్టేషన్లో అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గురువారం డిల్లీలో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి వినతి పత్రాన్ని అందించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో భాగంగా మంచిర్యాల, రామగుండం, పెద్దపల్లి రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ హాల్టింగ్ అందుబాటులోకి తేవాలంటూ ప్రత్యేక అభ్యర్థన చేశారు.రైల్వే మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల కేటాయింపు మరియు హాల్టింగ్ సమస్యపై సానుకూల నిర్ణయం తీసుకునేందుకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ అభ్యర్థనలు అమలు కావడం ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రాంత ప్రయాణికుల కోసం మెరుగైన సేవలు అందుబాటులోకి రావడంతోపాటు, స్థానిక అభివృద్ధికి తోడ్పాటు అందుతుందని ఎంపీ తెలిపారు.

## గ్రూప్-2 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 12 :** జిల్లాలో ఈ నెల 15,16 తేదీలలో జరగనున్న గ్రూప్-2 పరీక్షలను అధికారులు సమన్వయంతో కృషి చేసి ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, పరీక్షల ప్రాంతీయ సమన్వయకర్త దేవేందర్,అదనపు డి.సి.పి.రాజులతో కలిసి పరీక్షల సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సన్నాహాక సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లాలో జరుగనున్న గ్రూప్-2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో కార్యకలాపాలను సి సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, ఉదయం పరీక్షకు 9.30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, అనంతరం ఎవరిని అనుమతించకూడదని తెలిపారు.పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్ ఫోన్లు,స్మార్ట్ వాచ్ లు, షూలు అనుమతించకూడదని,ఆర్.టి.సి. అధికారులు పరీక్ష సమయానికి అనుకూలంగా బస్సులు నడిపించాలని, పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని, అత్యవసర వైద్య చికిత్స కోసం ఆశా కార్యకర్తలను నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, వెలుతురు సరిపడా ఉండేలా చూడాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు జరగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో పరిసరాలలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ బందోబస్తు నిర్వహించాలని, స్ట్రాంగ్ రూమ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రశ్నా పత్రాలు తరలించే సమయంలో ప్రతి వాహనానికి ఇద్దరు ఆర్మ్డ్ పోలీస్ అధికారులను కేటాయించాలని,ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక ఎస్.ఐ.ఒక మహిళా పోలీస్ అధికారిని కేటాయించాలని తెలిపారు.అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com